www.ninadam.co.in

# నినాదం

ANDHRAPRADESH

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 10 - 2 - 2025 | సంపుటి : 21 | సంచిక : 145

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-


## కలిసి రీల్స్ చేద్దామని

బాలికను గుడికి తీసుకెళ్లి తాళి కట్టిన యువకుడు

2వ పేజిలో..



ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం ఆ బాలికకు పిచ్చి.. అదే ఆమెను ఇరకాటంలో పడేసింది. తాను చేసే రీల్స్‌కు ఎప్పటికప్పుడు లైక్ కొడుతున్నాడని మాట్లాడితే మాటలతో మభ్యపెట్టాడు. కలిసి రీల్స్ చేదామని గుడికి తీసుకెళ్లి ఏకంగా తాళి కట్టేశాడు. అలా ఒక్కసారి కాదు.. రెండు సార్లు ఆ బాలికను పెళ్లి చేసుకున్నాడు. ఏపీలోని విశాఖలో ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే..



అసెంబ్లీ రద్దు

## ఢిల్లీ సీఎం పదవికి అతిషి సింగ్ రాజీనామా..

న్యూఢిల్లీ, (నినాదం): ఢిల్లీ సీఎం పదవికి అతిషి మార్లెనా సింగ్ రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం ఢిల్లీ రాజ్ నివాస్‌కు వెళ్లిన ఆమె లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు తన రాజీనామా లేఖ అందజేశారు.

శనివారం వెల్లడైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఘోర పరాభవం ఎదురైంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను బీజేపీ 48 స్థానాల్లో గెలిచి అధికారం దక్కించుకోగా.. అధికార ఆమ్ ఆద్మీ కేవలం 22 స్థానాలతో సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో అతిషి సింగ్ పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ 7వ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తు మొదలు పెట్టింది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై గెలిచిన పర్వేష్ వర్మకే సీఎం పదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ ప్రస్తుతం విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆయన తిరిగిరాగానే ప్రభుత్వం కొలువుదీరే అవకాశం ఉంది.

## చనిపోయిందనుకుని లొంగిపోయాడు..

భార్యపై దాడి 2

# త్వరలో 2.30లక్షల ఇళ్లు..!



పేదలకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్ తెలిపారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటించిన ఆయన టిడ్కో ఇళ్లపై కీలక ప్రకటన చేశారు. 2 లక్షల 30 వేల ఇళ్లను త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. పేద కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఎన్నో దేశాలు తిరిగి టిడ్కో ఇళ్లను తీసుకొచ్చామని చెప్పారు. తమ హయాంలో కట్టిన ఇళ్లను కూడా గత ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేయలేకపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులును సైతం జగన్ ఇతర పథకాలకు మళ్లించారని నారాయణ మండిపడ్డారు. 2019లో ఆసియా అభివృద్ధి బ్యాంకు రూ. 5,350 కోట్లు ఇస్తే వాటికి జగన్ గ్రాంట్లు కూడా ఇవ్వలేదని నారాయణ విమర్శించారు. ప్రస్తుతం కేంద్రంతో మాట్లాడి ఆ నిధులను తీసుకొస్తామన్నారు. అమృత్ పథకం కింద తాగునీటికి నిధులు కేటాయిస్తామని చెప్పారు. త్వరలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 63 కాలనీల్లో ఆలయాలు నిర్మిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

- నెల్లూరు, (నినాదం)

# నిధులు మళ్లించారు..

## గత వైసీపీ ప్రభుత్వంపై పవన్ ఆగ్రహం ఆదర్శంగా నిలిచిన విస్సా కోడేరు

పశ్చిమగోదావరి, (నినాదం): గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యమైందన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు కేటాయించకుండా దారి మళ్లించారని వైసీపీ ప్రభుత్వంపై పవన్ కళ్యాణ్ ఫైరయ్యారు. దీని వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.





గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పవన్ కళ్యాణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ.. పశ్చిమ గోదావరి జిల్లా విస్సా కోడేరు గ్రామం ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. రూ.10 లక్షలతో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీనే పరిష్కారం చూపిందన్నారు. ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతో రెండు ఫిల్టర్ బెడ్లు, నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామస్థులే మరమ్మతు చేసుకు న్నారని తెలిపారు. నూతన పైప్ లైన్ వేసి.. తాగునీటి సమస్య లేకుండా చేసుకున్నారని ప్రశంసించారు. ఈ విధంగా గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన విస్సా కోడేరు పంచాయతీని, గ్రామ ప్రజలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అలాగే ఈ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ రాజ్ , నీటి సరఫరా శాఖ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మెడికల్ కాలేజీలో ర్యాగింగ్



8 మంది విద్యార్థులు సస్పెండ్, పది వేల జరిమానా

లక్నో, (నినాదం): మెడికల్ కాలేజీకి చెందిన సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాలేజీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. 8మంది విద్యార్థులను ఆరు నెలలపాటు సస్పెండ్ చేసింది. అలాగే రూ.10,000 చొప్పున జరిమానా విధించింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది.

మెడికల్ కాలేజీకి చెందిన సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాలేజీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. 8మంది విద్యార్థులను ఆరు నెలలపాటు సస్పెండ్ చేసింది. అలాగే రూ.10,000 చొప్పున జరి మానా విధించింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గణేష్ శంకర్ విద్యార్థి మెమోరియల్ మెడికల్ కాలేజ్‌కు చెందిన జూనియర్లపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. నకిలీ ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా పోస్టులు, కాల్స్ ద్వారా జూనియర్ విద్యార్థులను వేధించారు. కాగా, సీనియర్ల ర్యాగింగ్‌పై ఫిర్యాదు అందుకున్న కాలేజీ యాజమాన్యం దర్యాప్తు చేపట్టింది. ప్రభు త్వానికి, ర్యాగింగ్ సెల్‌కు సమాచారం ఇచ్చారు. సీసీటీవీ ఫుటేజ్‌తోపాటు సాక్ష్యాల పరిశీలన ద్వారా ర్యాగింగ్ జరి గినట్లు నిర్ధారించారు. ఎనిమిది మంది సీనియర్ విద్యార్థులను గుర్తించారు. మరోవైపు ర్యాగింగ్‌కు పాల్పడినట్లు ఆ స్టూడెంట్స్ అంగీకరించడంతోపాటు క్షమాపణలు చెప్పినట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కళా తెలిపారు. వారిని ఆరు నెలలపాటు కాలేజీ నుంచి సస్పెండ్ చేసినట్లు చెప్పారు. అలాగే ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా కూడా విధించినట్లు వెల్లడించారు.

# తిరుపతి జనసేన ఇంచార్జిపై ఆరోపణలు..

## పవన్ కళ్యాణ్ సంచలన ఆదేశాలు




తిరుపతి జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్‌పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పార్టీ చర్యలు ప్రారంభించింది. కిరణ్ రాయల్ పై పార్టీ తరుపున విచారణకు ఆదేశించింది. అంతేగాక అంతవరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. గత కొద్దిరోజులుగా జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్‌గా ఉన్న కిరణ్ రాయల్ పై ఓ మహిళ ఆరోపణలు చేస్తోంది. కిరణ్ రాయల్ శారీరకంగా వాడుకొని తనను మోసం చేశాడని, కోటి రూపాయలకు పైగా డబ్బులు కాజేసి మోసగించాడని లక్ష్మి అనే మహిళ ఆరోపిస్తోంది. అంతేగాక కిరణ్ రాయల్ తనని ఫోన్‌లో బెదిరించిన ఆడియోలు విడుదల చేసి, ఆత్మహత్య చేసుకుంటానని ఆ మహిళ వీడియో సందేశం విడుదల చేసింది.

2వ పేజిలో..

- తిరుపతి, (నినాదం)

## కరెంట్ బిల్ చూస్తే గుండె గుబేల్





రావికమతం, (నినాదం): రూ.1000 కరెంట్ బిల్లు వస్తేనే వామ్మో అనే రోజులివి. అటువంటిది ఓ ఇంటికి ఏకంగా రూ. లక్షా 60 వేలు విద్యుత్ బిల్లు వచ్చింది. దీంతో ఆ కుటుంబం లబోదిబో అంటోంది. ఇంత బిల్లు ఎలా కట్టాలి దేవుడా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది. మధ్య తరగతి కుటుంబానికి విద్యుత్ అధికారులు భారీ షాక్ ఇచ్చిన ఘటన అనకాపల్లి జిల్లా లో జరిగింది. రావికమతం మండలం డోలావానిపాలెంలో ప్రతి నెల మాదిరి విద్యుత్ సిబ్బంది ఇంటికి తిరిగి ఈ నెల కూడా కరెంట్ బిల్లులు ఇచ్చారు. అయితే గుండెలు గుబెల్ అనేలా ఓ ఇంటికి కరెంట్ బిల్లు వేశారు. అక్షరాల లక్షా 60 వేల రూపాయల బిల్లును ఆ ఇంటి యజమానికి అందజేశారు. మరో ఇంటికి రూ. 23,913 విద్యుత్ బిల్లు ఇచ్చారు. రెండో చోట్ల ఇంటి యజమానులు మహిళలే కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత కరెంట్ ఎలా చెల్లించాలంటూ గుండెలు బాదుకుంటున్నారు. కరెంట్ బిల్లును విద్యుత్ అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పల్నాడులో ఘోర ప్రమాదం..

## సీఎం, రవాణాశాఖ మంత్రి దిగ్భ్రాంతి ..

### నలుగురు మహిళా కూలీలు మృతి మరో ముగ్గురికి గాయాలు.. సీఎం దిగ్భ్రాంతి



2వ పేజిలో..

అమరావతి, (నినాదం): పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముప్పాళ్ల మండలంలోని బొల్లవరం పరిధిలోని మాదల మేజర్ కాలవ కట్టపై ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ముప్పాళ్ల మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు మిరపకోతలకు వెళ్లి తిరిగి గ్రామానికి వెలుతుండగా ఈ ఘటన జరిగింది.

2వ పేజిలో..

## కొడుకు సహా తల్లి ఆత్మహత్య..

## బీచ్‌లో కొడుకు మృతదేహం..


అల్లాడిపోయిన తల్లిదండ్రులు

## 10 మద్యం దుకాణాలకు లాటరీ

## న్యూ జర్నీ స్టార్ట్'..

ఫొటో షేర్ చేసిన కుంభమేళా బ్యూటీ





## మాయమాటలతో నమ్మించి..

ఆపై ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్

ఎన్టీఆర్. (నినాదం):

మాయ మాటలతో నమ్మించి ఇంజి నీరింగ్ విద్యార్థినిని అత్యాచారం చేసిన దుర్మార్గుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల లో జరిగింది.

పరిటాల గ్రామానికి చెందిన హుస్సేన్ కు.. అదే గ్రామం హాస్టల్‌లో ఉంటున్న బీటెక్ విద్యార్థిని పరిచయం అయ్యింది. కంచికచర్లలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థినికి వద్దకు హుస్సేన్ ప్రతి రోజూ వెళ్తూ మరింత పరిచయాన్ని పెంచుకు న్నారు. అలాగే పరిటాల గ్రామంలోనే హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినితో హుస్సేన్ క్లోజ్‌గా మూవ్ అయ్యాడు. అయితే స్నేహాన్ని ఆసరాగా చేసుకుని విద్యార్థినికి మాయ మాటలు చెప్పడం ప్రారంభించాడు. సైదా చెప్పేవి మాయ మాటలని తెలియక ఓ రోజు విద్యార్థిని అతని వెంట వెళ్లింది. దీంతో ఆమెపై అత్యాచారం చేశాడు. విద్యార్థిని అసభ్యకరంగా ఫొటోలను తీశాడు. అనంతరం బెదిరింపులకు పాల్పడ్డారు. అంతేకాదు ఆ ఫొటోలను తన స్నేహితులకు షేర్ చేశారు. దీంతో వాళ్లు కూడా బెదిరింపులకు దిగారు. ఇలా ప్రతి నిత్యం విద్యార్థినిని వేధింపులకు గురి చేశారు. ఈ మధ్య కాలంలో వీరి బెదిరింపు ఎక్కువ కావడంతో భరిం చలేకపోయింది. వెంటనే పోలీసులను ఆశ్రయించింది. హుస్సేన్, అతని స్నేహితులపై ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. బృందాలుగా గాలించి నిందితులు షేక్ హుస్సేన్, సిద్ధు, చింతల ప్రభు దాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# చనిపోయిందనుకుని లొంగిపోయాడు.. భార్యపై దాడి

- వారిద్దరూ భార్యభర్తలు.. తరచూ గొడవ
- క్షణికావేశంతో విచక్షణ కోల్పోయిన భర్త
- చనిపోయిందనుకుని లొంగిపోయాడు.. భార్యపై దాడి
- ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**పొందూరు, (నినాదం):** వారిద్దరూ భార్యభర్తలు.. తరచూ గొడవపడుతున్నారు.. ఈ క్రమంలో క్షణికాశంతో విచక్షణ కోల్పోయిన భర్త భార్యపై దాడి చేశాడు. ఈ నేపథ్యంలో ఆమె చనిపోయిందనుకుని అక్కడే వదిలేసి అతడు పోలీసుల వద్ద లొంగిపోయాడు. తీరా స్పృహలోకి వచ్చిన ఆమె తల్లిదండ్రులతో కలిసి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన మండల పరిధిలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరా లను పోలీసులు ఆదివారం తెలిపారు. లైదాం గ్రామానికి చెందిన గొర్లె సాయిప్రసాద్‌కు సంతకవిటి మండలం బలరాంపేటకి చెందిన పావనితో వివాహమైంది. సాయి ఓ ఆన్‌లైన్ కంపెనీలో ఫుడ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తూ.. శ్రీకాకుళం పట్టణంలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. వీరికి ఏడు నెలల కుమారుడు సాత్విక్ ఉన్నాడు. కొద్ది నెలలుగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తి తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శని వారం భార్యా భర్తలిద్దరూ ద్విచక్రవాహనంపై శ్రీముఖలింగం దైవ దర్శనానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా కొత్తపేట కూడలిలో గొడవపడ్డారు. దీంతో పావ నిని కన్నవారి ఇంట్లో దింపేందుకు బలరాంపేట ద్విచక్రవాహనంపై బయలు దేరాడు. ఈ క్రమంలో తాడివలస పీహెచ్‌సీ సమీపంలో ఉన్న తోట వద్దకు వచ్చేసరికి



మరోసారి మాటామాటా పెరిగింది. దీంతో సాయి క్షణికా వేశానికి లోనై పావనిపై దాడిచేయడమే కాకుండా చున్నీతో ఆమె మెడకు బిగించడం తో ఆమె స్పృహ కోల్పోయింది. దీంతో పావని చనిపోయిందని భావించిన సాయి.. శ్రీకాకుళం వచ్చేసి ఎస్పీ కార్యాలయంలో పోలీసులకు లొంగిపో యాడు. ఇదిలా ఉంటే స్పృహ కోల్పోయిన పావనికి కాసేపటికి తెలివి రావడంతో బలరాంపేట వెళ్లి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పింది. తల్లిదండ్రులతో కలిసి ఆదివారం సాయంత్రం పొందూరు పోలీసు స్టేషన్‌కు వచ్చి ఆమె ఫిర్యాదు చేసింది. ఎస్ఐ సత్యనారాయణ కేసు చేసి ఆమెను పొందూరు సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. అనంతరం ఆదివారం బాధితురాలితో వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా సాయిప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న నాగ చైతన్య



**విజయవాడ, (నినాదం):** టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్య , నేచురల్ బ్యూటీ సాయి పల్లవి నటించిన మ్యూజికల్ బ్లాక్ బస్టర్ 'తండేల్' మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సంగతి తెలిసిందే. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ మూవీ అన్ని చోట్ల మంచి టాక్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంటోంది.ఇక చైతు అభిమానులు థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఇక సినిమా పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'తండేల్' సినిమా విజయం అందుకోవడంతో హీరో నాగచైతన్య, దర్శకుడు చందూ మొండేటి ఇవాళ(ఆదివారం) విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ క్రమంలో వీరికి అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనాలిచ్చారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రస్తుతం థియేటర్లలో నాగచైతన్య, చందూ మొండేటి కాంబోలో తెరకెక్కిన మూవీ 'తండేల్' హిట్ టాక్‌తో దూసుకుపోతోంది.

## న్యూ జర్నీ స్టార్ట్'..

### ఫొటో షేర్ చేసిన కుంభమేళా బ్యూటీ



**ఉత్తరప్రదేశ్, (నినాదం):** ఉత్తరప్రదేశ్ లోని ప్రయోగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో ఆకర్షించే కళ్లతో ఫేమస్ అయిన తేనేకళ్ల బ్యూటీ మోనాలిసా గురించి తెలిసిందే. ప్రయోగరాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళాకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కి చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి పూసల దండలు, రుద్రాక్షలు అమ్ముకోవడానికి వచ్చి.. కుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది.అందమైన చిరునవ్వు, తేనె కళ్లతో ఆకట్టుకున్న మోనాలిసా అందానికి నెటిజన్లు ఫిదా అయ్యారు. ఆమె ఫొటోలు తీసి సోషల్ మీడియా లో పోస్ట్ చేయగా నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్‌గా మారింది.ఈక్రమంలో పెద్ద ఎత్తున జనాలు ఆమె వెంటపడ్డారు. ఇదిలా ఉంటే.. మోనాలిసాకు సంబంధించి రోజుకో వార్త నెట్టింట వైరల్‌గా మారుతోంది.ఈ తరుణంలో మహాకుంభమేళాలో పూసలు అమ్ముతూ తన ఎట్రాక్టింగ్ కళ్లతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన మోనాలిసా సినిమాల్లో ఎంట్రీకి సిద్ధమైంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫొటో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మెరిసే కళ్లు, పూస దండలు, ముక్కు పుడక, లైట్ గ్రీన్ చుడీదార్‌లో ఆమె చాలా బ్యూటీఫుల్‌గా కనిపిస్తోంది. "తన కొత్త జర్నీ ప్రారంభమైందని, తనను ఇక్కడి వరకు తీసుకొచ్చిన అందరికీ ధన్యవాదాలు"అంటూ ఆమెఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రజెంట్ నెట్టింట మోనాలిసా న్యూ లుక్ ఫొటో వైరల్‌గా మారింది.

## తిరుపతి జనసేన ఇంచార్జిపై ఆరోపణలు..

దీనిపై కిరణ్ రాయల్ స్పందిస్తూ.. తనపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేయిస్తున్నారని, క్రిమినల్ లేడీతో నిరాధార ఆరోపణలు చేయిస్తున్నారని అన్నారు. అలాగే ఆ లేడీ తనకు కోటి రూపాయలు ఇచ్చినట్లు ఎక్కడా ఆధారాలు లేవని, ఇదంతా వైసీపీ నేత భూమన అభినయ్ రెడ్డి చేస్తున్న చిల్లర రాజకీయం అని మండిపడ్డారు. అనంతరం బాధిత మహిళతో కిరణ్ రాయల్ సన్నిహితంగా ఉన్న వీడియో బయటకి వచ్చింది. దీనికి సంబంధించిన ఆడియో, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతు న్నారు. దీంతో జనసేన అధిష్ఠానం చర్యలకు ఉపక్రమించింది.కిరణ్ రాయల్ పై వస్తున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన జరపవలసిందిగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారని పార్టీ ప్రకటన విడుదల చేసింది. తదుపరి పార్టీ ఆదేశాలు వెలువడే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండవలసిందిగా నిర్ణయించింది. అంతేగాక ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించి, సమాజానికి ప్రయోజనం లేని వ్యక్తిగత విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలకు, నాయకులకు.. పార్టీ అధ్యక్షులు స్పష్టం చేశారని, చట్టానికి ఎవరు అతీతులు కారని, చట్టం తన పని తాను చేస్తుందని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం లేఖ విడుదల చేసింది.

## సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ భారీ మోసం..

### బాధితుల సంచలన నిర్ణయం



**పల్నాడు, (నినాదం):** పల్నాడు జిల్లా నర్సరావుపేటలో సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీ ఘరానా మోసానికి పాల్ప డింది. స్థానికుల నుంచి చిట్టీలు కట్టించుకుని బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు ఆందోళనకు దిగారు. పాలడుగు పల్లారావు అనే వ్యక్తికి తాము చిట్టీలు కట్టామని తెలిపారు. దాదాపు రూ.100 కోట్లకు పైగా చిట్టీలు కట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయించాలని ఎమ్మెల్యే అరవింద్ బాబుకు మొర పెట్టుకున్నారు. లేనిపక్షంలో అందరూ కలిసి పోరాడాలని బాధితులు నిర్ణయించుకున్నారు. అయితే పుల్లారావును ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేసి గుంటూరు జిల్లా జైలుకు రిమాండ్‌కు తరలించారు. బాధితులు కోర్టును ఆశ్రయించడంతో చిట్ ఫండ్ కంపెనీ లావాదేవీలను నిలిపివేయాలని నరసరావుపేట బ్యాంకులను ధర్మాసనం ఆదేశించింది. సాయి సాధన చిట్ ఫండ్ కంపెనీలో సోదాలు చేసి కార్యాలయాన్ని పోలీసులు, స్థానిక రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.

## సీఐ కారు డ్రైవర్ పై హీరో నాగచైతన్య ఆగ్రహం



**ఏలూరు:** 'తండేల్' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా ఏలూరు అంబికా థియేటర్‌కు హీరో నాగచైతన్య , చిత్ర యూనిట్ నేడు(ఆదివారం) వెళ్లింది. టాలీవుడ్ హీరో నాగ చైతన్య పర్యటన సందర్భంగా.. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. థియేటర్ హాల్‌లోకి నాగచైతన్య వెళ్లి బయటకు వస్తుండగా వన్‌టౌన్ సీఐ కారు డ్రైవర్ అత్యుత్సాహం ప్రదర్శించడంతో నాగచైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇదే డ్రైవర్ ప్రవర్తనపై పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని భావించినట్లు సమాచారం. ఆ తర్వాత నాగ చైతన్య హాల్ వద్ద నుంచి కారులో వెళ్ళిపోయారు.

## 10 మద్యం దుకాణాలకు లాటరీ

**చిత్తూరు, (నినాదం):** : ప్రభుత్వం జిల్లాలో కల్లుగీత కార్మికులకు కేటాయించిన 10 మద్యం దుకాణాలను సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ మీటింగ్ హాల్‌లో కలెక్టర్ సమక్షంలో ఎక్సైజ్ అధికారులు లాటరీ ద్వారా పారదర్శకంగా దుకాణాల కేటాయిస్తారు. ఓ వ్యక్తికి ఒక దుకాణం మాత్రమే కేటాయిస్తారు. 10 మద్యం దుకాణాలకు 79 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో.. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు 13, చిత్తూరు రూరల్ మండలానికి 14, నగరి మున్సిపాలిటీకి 11, పలమనేరుకు 5, పుంగనూరుకు 8, గుడిపల్లెకి 16, పాలసముద్రానికి 6, వి.కోటకు 2, పెద్దపంజాణికి 1, వెదురుకుప్పానికి 3 ఉన్నాయి.

## సీఎం చంద్రబాబుకు గతం గుర్తు రాదా?

### మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం):** రాజకీయాల్లో అధికార మార్పిడి సహజమని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. ఈక్రమంలో గతం సీఎం చంద్రబాబు గుర్తుకు రాదా? అని ప్రశ్నించారు. రాజకీయ అవసరాల కోసం రంగులు మార్చడంలో సీఎం చంద్రబాబు ఊసరవెల్లినే మించిపోయారని వైసీపీ నేత కన్నబాబు ఎద్దేవా చేశారు. గతంలో మోడీ డిక్టేటర్ అంటూ విమర్శించిన సీఎం చంద్రబాబు ఇప్పుడు రైట్ లీడర్ అంటూ పొగడడం దారుణమన్నారు. క్రేజీవాల్ ఓడిపోగానే బాబు కొత్త రాగం అందుకున్నారని ఎద్దేవా చేశారు. 'గతంలో మోడీ హఠావో.. దేశ్ బచావో అంటూ విమర్శించారు. ప్రధాన మంత్రి మోడీ పై చేసిన వ్యాఖ్యలు అన్నీ రికార్డు అయ్యాయి. ప్రజలు అంత సులువుగా మర్చిపోరు' అని కన్నబాబు మండిపడ్డారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. సంక్షేమం ఇస్తున్నామని బటన్ నొక్కితే ప్రజలు విశ్వసించడం లేదని సీఎం చంద్రబాబు చెప్పారు. సంపద సృష్టితో సంక్షేమం ఇవ్వాలని అన్నారని గుర్తు చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్, ఢిల్లీలో ఉచితాలు విఫలం అయ్యాయని వైసీపీ నేత కన్నబాబు పేర్కొన్నారు. ఉచితాలు విఫలం అయితే.. సూపర్ సిక్స్ ఇస్తానని హామీలు చంద్రబాబు ఇచ్చారు. కానీ సీఎం చంద్రబాబు తీరు 'ఏరు దాటే దాకా ఓడ మల్లన్న.. ఏరు దాటక బోడి మల్లన్న' అన్నట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని అన్నారు. గంజాయి అమ్మకాలు పెరిగిపోయాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైసీపీ నేత కన్నబాబు కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## మిమ్మల్ని కలవాలనుకుంటున్నాం..

**న్యూఢిల్లీ, (నినాదం):** అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన బీజేపీ.. కొత్తగా ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ను కలిసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, సిటీకి చెందిన లోక్‌సభ ఎంపీలు సాధ్యమైనంత తర్వగా మిమ్మల్ని కలుసుకోవాలని అనుకుంటున్నారని, మీ వీలు చూసుకుని అప్పాయింట్‌మెంట్ ఇవ్వాలని ఆ లేఖలో సచ్‌దేవ కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఓడించి 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీ అధికార పగ్గాలు చేపట్టబోతోంది. 70 అసెంబ్లీ స్థానాలకుగాను మెజారిటీకి అవసరమైన 36 స్థానాలు సాధించడంలో ఆప్ విఫలమైంది. కేవలం 22 సీట్లకే పరిమితమైంది. బీజేపీ 48 సీట్లతో అధికారం దక్కించుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది. ఎల్జీని అప్పాయింట్‌మెంట్ ఇవ్వగానే ఆయనను కలిసి తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు.అయితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన నుంచి తిరిగి రాగానే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉందని బీజేపీ నేతలు చెబుతున్నారు. కొత్త సీఎంగా ఎవరిని అధిష్ఠానం ఎంపిక చేస్తుందనే అంశంపై ప్రస్తుతం ఊహాగానాలు నడుస్తున్నాయి. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ తనయుడు పర్వేష్ వర్మ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ గెలుపొందారు.

## పల్నాడులో ఘోర ప్రమాదం..

**అమరావతి, (నినాదం):** పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముప్పాళ్ల మండలంలోని బొల్లవరం పరిధిలోని మాదల మేజర్ కాలవ కట్టపై ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ముప్పాళ్ల మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు మిరపకోతలకు వెళ్లి తిరిగి గ్రామానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ట్రాక్టర్ బోల్తా పడటంతో మధిర సామ్రాజ్యం (50 ) మధిర గంగమ్మ (55 ), చక్కెర మాధవి( 30) తేనెపల్లి పద్మావతి (45 )అక్కడికక్కడే మృతి చెందారు. క్షతగాత్రులను సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.కాగా.. ఈ ఘటనపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ముప్పాళ్లలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.

## శ్రీశైలంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం



**శ్రీశైలం, (నినాదం):** శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానంలో ఇవాళ స్వామి వారి స్వర్ణరథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బంగారు రథంపై ఆలయ మాడవీధుల్లో స్వామి అమ్మవార్లు విహరించారు. రథోత్సవానికి ముందు ఏర్పాటు చేసిన కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులు అధిక సంఖ్యలో స్వామి,అమ్మవార్లను దర్శించుకుని పరవశించారు.

## వైసీపీ నేతలకు బీజేపీ ఎమ్మెల్యే బంపర్ ఆఫర్



**విశాఖపట్నం, (నినాదం):** ఏపీ వైసీపీ నేతలకు బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బంపర్ ఆఫర్ ఇచ్చారు. విశాఖ బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందన్నారు. వైసీపీ నుంచి ఆ పార్టీ నేతలు బయటకు వస్తే వాళ్లకు తాము అండగా ఉంటామని విష్ణు కుమార్ రాజు హామీ ఇచ్చారు మాజీ సీఎం వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని, అందుకే 2.0 అంటూ ఉహల్లో బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ 00, రాష్ట్రంలో వైసీపీకి జగన్ అధ్యక్షుడిగా ఉన్నంతకాలం బీజేపీ కూటమిని ఎలాంటి ఢోకా లేదన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే విజయమన్నారు. జగన్ 2.0 మాటలు సినిమాల్లో సరిపోతాయని, నిజ జీవితంలో జరగవని ఎద్దేవా చేశారు. అసభ్యంగా మాట్లాడే, వ్యవహరించే మంత్రులను కూటమి పార్టీల్లోకి ఎప్పుడూ తీసుకోమని విష్ణుకుమార్ రాజు స్పష్టం చేశారు.

# పంటలకు గిట్టుబాటు కరువాయే..!

**కారంపూడి, (నినాదం):** రైతు సంక్షేమమే తమ ధ్యేయమని ప్రభుత్వం ఎప్పటిలాగానే రైతులను దగా చేస్తోంది. అధికారంలో లేనప్పుడు రైతులపై లేనిపోని ప్రేమలు చూపి, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత అన్నదాతలకు ఒక్క రూపాయి కూడా సాయం చేసిన దాఖలాలు లేవు అని రైతులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు భరోసా వంటి పథకాలకు కూడా ఎగనామం పెట్టింది. ఈ ఏడాది మండలంలోని అన్ని గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 2000 ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా, 7276 ఎకరాల్లో మిర్చి పంట, 3200 ఎకరాల్లో కంది పంట, 500 ఎకరాల్లో వరి పంట సాగవ్వగా మిగిలిన 300 ఎకరాల్లో కూరగాయల పంటలను పండించారు. ఈ ఏడాది మిర్చి పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టాల బారిన పడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మిర్చికి కనీస మద్దతు ధర కూడా లేదని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరంలో తేజ రకం పండించిన



రైతులు లాభాలు రావడంతో ఈ ఏడాది కూడా అదే రకాన్ని సాగు చేసినా గిట్టుబాటు ధర లేక నష్టాలకు అమ్ముతున్నారు. మిర్చి మొక్క కొనుగోలు మొదలుకొని యార్డులో అమ్ముకునేంత వరకు రైతులు రూ.1,50,000 వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. వ్యవసాయం ఖర్చులతోపాటు, వ్యవసాయ కూలీలు,కాంప్లెక్స్ ఎరువులు ఖర్చుతో పాటు మిర్చి పైరుపై వచ్చేవివిధ రకాల పురుగులు, తెల్లదోమ, నల్లి, చిలక, మొదలగు కీటకాలను నివారించేందుకు పురుగు మందుల వాడకంబాగా పెరిగిపోయింది. మందులు ఖర్చు కూడా ఆ స్థాయిలోనే పెరిగి మొత్తంగా మిర్చి పంట పండించేందుకు ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు వాపోతున్నారు.ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునే సమయంలో గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు విక్రయించి నష్టాలకు అమ్ముతున్నారు. మిర్చి మొక్క కొనుగోలు మొదలుకొని యార్డులో అమ్ముకునేంత వరకు రైతులు బాగా ఖర్చు చేయాల్సి వస్తోంది. వ్యవసాయం ఖర్చులతోపాటు, వ్యవసాయ కూలీలు, కాంప్లెక్స్ ఎరువులు ఖర్చుతో పాటు మిర్చి పైరుపై మందులు ఖర్చు కూడా ఆ స్థాయిలోనే పెరిగి మొత్తంగా మిర్చి పంట పండించేందుకు ఎకరాకు రూ. లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు పెట్టుబడి అవుతోందని రైతులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

## కుళాయి వివాదం..

### కత్తులతో దాడి చేసుకున్న రెండు వర్గాలు

**నెల్లూరు, (నినాదం):** నెల్లురూ జిల్లాలో రెండు వర్గాల మధ్య గొడవ లు జరగడం కలకలం సృష్టించాయి. వివరాల్లోకి వెళితే.. కుళాయి వద్ద జరిగిన వివాదం రెండు వర్గాల గొడవ గా మారిపోయింది. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం బద్దెవోలులో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే నీటిని పట్టుకునే క్రమంలో గొడవ జరిగినట్లు తెలుస్తోంది. నీళ్లు పట్టుకునే క్రమంలో గొడవ రాజుకోవడంతో జనాలు రెండు వర్గాలుగా విడిపోయి కొట్టుకున్నారు. అంతటితో ఆగకుండా ఒకరిపై ఒకరు కత్తులు, కర్రలతో దాడులు చేసుకు న్నారు. దీంతో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన గురించి సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకు న్నారు. దీంతో వెంటనే గాయపడిన వారిని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆ రోడ్‌లో బైక్‌లు
# తిరిగే పరిస్థితి లేదు..
### మంత్రి సంచలన వ్యాఖ్యలు




**ఆత్మకూరు, (నినాదం):** ఏపీలో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆదివారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. ఈ క్రమంలో ఆయన ఆత్మకూరులో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 27 వేల కిమీల రోడ్లపై బైకులు తిరిగే పరిస్థితి లేదని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. వాటన్నింటినీ పునర్నిమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. గత వైసీపీ హయాంలో జరిగిన పనులకు సంబంధించిన రూ.2500 కోట్ల నిధులు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నిర్ణయాలతో పెద్ద సంఖ్యలో జాతీయ రహదారులు వచ్చాయ న్నారు. BPP మోడల్‌లో 13వేల కిమీ రోడ్ల వెడల్పు పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే నెల్లూరు జిల్లా లో రోడ్ల కోసం రూ.37 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.ఈక్రమంలో ఆర్‌అండ్‌బీ శాఖ తలెత్తుకునేలా పని చేస్తున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. పేర్కొన్నారు.

# కలిసి రీల్స్ చేద్దామని..

**విశాఖపట్నం, (నినాదం):** విశాఖపట్నం శివారు ప్రాంతమైన తాటిచెట్లపాలెం రెడ్డివీధికి చెందిన ఓ15 ఏళ్ల బాలికకు రీల్స్ అంటే పిచ్చి. రోజూ ఏదో ఓ రీల్స్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేస్తూ ఉంటుంది. ఆ బాలిక ఇంటికి సమీపంలోనే ఉండే భార్గవ్ అనే యువకుడుఆమెరీల్స్ చూసి ఇష్టం పెంచుకున్నాడు.ఈక్రమంలోనే ఆ బాలిక రీల్స్ చూసి లైక్ కొట్టేవాడు. అలా బాలికతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకున్నాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. కాస్త మాటల వరకు వెళ్లేసరికి బాలిక ఫోన్ నంబర్‌ను భార్గవ్ అడిగి తీసుకున్నాడు. ఆ తర్వాత తనకు కూడా రీల్స్ చేయాలని ఉందని.. దానికి సహకరించాలని బాలికను అడిగాడు. అందుకు ఆమె నో చెప్పడంతో చనిపోతానని కూడా బెదిరించాడు.దీంతో సదరు బాలిక అతనితో రీల్స్ చేయడానికి ఒప్పుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల కైలాసపురం కొండ మీద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కలుసుకు న్నారు. ఆ తర్వాత జనవరి 9వ తేదీన కూడా మళ్లీ అదే ప్రాంతంలో కలుసుకు న్నారు. ఆ సమయంలో బలవంతంగా బాలికకు భార్గవ్ తాళి కట్టాడు. కొద్ది రోజులు గడిచిన తర్వాత మళ్లీ సదరు బాలికను భార్గవ్ సింహాచలం తీసుకెళ్లా డు. అక్కడ మరోసారి తాళి కట్టి వివాహం చేసుకు న్నాడు.ఈవిషయం బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న విశాఖ ఫోర్ట్ టౌన్ పోలీసులు బాల్య వివాహ నిరోధక చట్టం, ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. శనివారం నాడు భార్గవ్‌ను అరెస్టు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.


## కొడుకు సహా తల్లి ఆత్మహత్య..



**అనకాపల్లి, (నినాదం):** కుమారుడి సహా కాలువలో దూకి ఓ మహిళా హోంగార్డ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. అనకాపల్లి మండలం తుమ్మపాల వద్ద గల ఏలేరు కెనాల్ లో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి.. కసింకోట మండలం అట్టా వీధికి చెందిన అట్టా ఝాన్సీ (27) అనకాపల్లి డీఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తోంది. కుటుంబ కలహాల కారణంగా గత శుక్రవారం తన కొడుకు దినేష్ కార్తీక్(4)ను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది. కొడుకుతో పాటు ఏలేరు కెనాల్ లో దూకేసి ఆత్మహత్యకు పాల్పడింది. అనకాపల్లి మండలం తుమ్మపాల వద్ద ఏలేరు కెనాల్‌లో వీరి మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు. ఝాన్సీ భర్త అచ్యుతరావును పోలీసులు తీసుకొని విచారిస్తున్నారు.

## బీచ్‌లో కొడుకు మృతదేహం..

### అల్లాడిపోయిన తల్లిదండ్రులు



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖ జిల్లా రాంబిల్లి లో విషాదం చోటు చేసుకుంది. ఆదివారం కావడంతో ఇద్దరు యువకులు సరదాగా గడిపేందుకు బీచ్ వద్దకు వెళ్లారు. కొంతసేపటికి స్నానం చేసేందుకు సముద్రంలోకి దిగారు. అలల మధ్య కేరింతలు కొడుతున్న సమయంలో అనూహ్య ప్రమాదం జరిగింది. సముద్ర కెరటం దెబ్బకు ఇద్దరు యువకులు ఒక్కసారిగా గల్లంతయ్యారు. అందరూ చూస్తుండగా యువకులను అల లాక్కెళ్లింది. దీంతో ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. మెరైన్ పోలీసులు వెంటనే సముద్రంలోకి వెళ్లి యువకులను కాపాడే ప్రయత్నం చేశారు. కానీ ఇద్దరు యువకులు కొట్టుకుపోయారు. సముద్రంలో గాలించి సూర్యతేజ మృతదేహాన్ని బయటకు తీశారు. మరో యువకుడు పవన్ తేజ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఇద్దరు యువకులు ఒకే కుటుంబానికి చెందిన వారుగా తెలుస్తోంది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సూర్యతేజ మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కళలు చరిత్రకు సాక్ష్యాలు
### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

**ఆముదాలవలస, (నినాదం):** కళలు భవిష్య త్తు తరాలకు అందించే చరిత్ర కు సాక్ష్యాలుగా నిలుస్తాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నా యుడు అన్నారు. పట్టణంలోని పాలపోలమ్మ గుడి ఆవరణలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీల్లో భాగంగా మూడో రోజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతరించిపోతున్న నాట క రంగానికి ఆమదాలవలస రంగస్థల కళాకారుల సంఘం జీవం పోసిందని, ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మినేని విద్యాసాగర్, పేడాడ ప్రతాప్‌కుమార్‌తోపాటు ప్రతి నిధులను అభినందించారు. ఆమదావలసలో ఆడిటోరియం నిర్మించి ప్రజలకు అందిస్తానన్నా రు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ.. కళలను ప్రోత్సహించడం అంటే మన సంప్ర దాయాన్ని పరిరక్షించుకోవడమేనన్నారు. కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులు మూడు నాటికలు ప్రదర్శించారు.




## శ్రీ ఎస్వీ సర్వ శ్రేయస్ ట్రస్ట్‌కు భారీ విరాళం



తిరుమల: తిరుమలలో శ్రీ ఎస్వీ సర్వ శ్రేయస్ ట్రస్ట్‌కు భారీ విరాళం అందించారు. విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ కంపెనీలో పనిచేస్తున్న పీఎస్ రవికుమార్ ఆదివారం టీటీడీకి ఎస్.వి సర్వ శ్రేయస్ ట్రస్ట్‌కు రూ.10,00,116 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు అదనపు ఈవో కార్యాలయంలో దాత డీడీని అడిషనల్ ఈవో సిహెచ్.వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు జి.భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# పార్టీ నిర్ణయం మేరకు కమిటీలు పని చేయాలి

- కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎన్నికల్లో ప్రాధాన్యత
- స్థానిక సంస్థల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, ఫిబ్రవరి09( నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ నిర్ణయం మేరకు కమిటీలు పని చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మంలోని వివిఓఎస్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త ఛాలెంజ్ గా తీసుకుని పని చేసిన వాళ్లకు గుర్తింపు ఉంటుందని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గౌరవం కల్పించుకునే అవకాశం వచ్చిందన్నారు.ప్రజా ఆమోదం ఉన్న నేతలను ఎన్నికల్లో ఎన్నుకోవాలని మంత్రి సూచించారు.తల్లిలాంటి పార్టీ కోసం ఎలాంటి ద్రోహం చేయకుండా నాయకులు పని చేయాలని తెలిపారు. సొంత పార్టీలో ఉండి, క్రమ శిక్షణ తప్పిన వారిని ఉపేక్షించబోమన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడాలేని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోయినా,రేవంత్ రెడ్డి గుండె ధైర్యంతో పాలన సాగిస్తున్నారని మంత్రి తుమ్మల అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించాలని తెలిపారు. అరాచకం లేని ఖమ్మం ప్రగతిశీల కాంగ్రెస్ పాలనలో మున్నేరు వరద గండం లేకుండా శాశ్వత పరిష్కారం కోసం పని చేస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు.లాఠీ దెబ్బలకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు కూడా అధికారాన్ని అనుభవించాలని అన్నారు. ప్రతిపక్షానికి తావు లేకుండా కృషి చేసి,ఆ కుర్చీలో మనం కూర్చోవాలని తెలిపారు. పదవులు పిలిచి పిలిచి ఇచ్చే రోజులు వచ్చాయని మంత్రి అన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ రాని వారు,ఎంపీలు అయ్యారని మంత్రి గుర్తు చేశారు.తల్లిని కూడా మోసం చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పార్టీకి ద్రోహం చేస్తే,కన్న తల్లికి ద్రోహం చేసినట్లేనని గుర్తుంచుకోవాలని అన్నారు.తనను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుందని,నిబద్ధతతో పని చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.అవకాశవాదులను నమ్మకుండా, అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్నారు. ఖమ్మం ప్రజలు అడిగిన ప్రతి పని బాకీ లేకుండా పూర్తి చేస్తున్నాన్నారు. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి కి 14 వందల కోట్లు సీఎం ఇచ్చారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విత్తన గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మేయర్ నీరజ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ,కమర్తపు మురళి,సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆధ్వర్యంలో అంతర్జాతీయ పల్మనాలజీ సదస్సు







**హైదరాబాద్, జనవరి 9 (నినాదం న్యూస్):** "బ్రాంకస్ 2025"అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు యశోద హాస్పిటల్స్లో ఆదివారం నిర్వహించారు. లైవ్ వర్క్ షాప్లో 60మంది కంటే ఎక్కువ అంతర్జాతీయ అధ్యాపకులు, 150మంది కంటే ఎక్కువ జాతీయ అధ్యాపకులు 3000 మంది పల్మోనాలజీ వైద్యులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా యశోద హాస్పిటల్స్ (గ్రూప్ హాస్పిటల్స్) మేనేజింగ్ డైరెక్టర్, డా.జీ.ఎస్.రావు పాల్గొని ప్రారంభించారు. డా జీ.ఎస్. రావు, మాట్లాడుతూ.. ఊపిరితిత్తుల వైద్య విభాగం, వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించేందుకు వివిధ దేశాల వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని పంచుకోవడానికి వేదికగా నిలిచిందన్నారు. యశోద హాస్పిటల్స్ "బ్రాంకస్ 2025" దేశంలోనే వరుసగా 4వసారి అంతర్జాతీయ స్థాయిలో 8,9 తేదీలలో నిర్వహించిన అత్యాధునిక ప్రపంచ స్థాయి 'అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు, లైవ్ వర్క్ షాప్' ఇదే మొట్టమొదటిదని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 1.8 మిలియన్ల మరణాలకు కారణమౌతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇతర క్యాన్సర్ మరణాలకంటే ఇది చాలా ఎక్కువ అని పేర్కొన్నారు. దీనికి కారణం ఊపిరితిత్తుల క్యాన్సర్ చాలా ఆలస్యంగా 3 లేదా 4వ దశలో నిర్ధారణ కావడమే. దేశంలో అన్ని క్యాన్సర్ కేసులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ దాదాపు 8.5% క్యాన్సర్ కేసులున్నాయి. బ్రాంకియాల్ థర్మో ప్లాస్టీ, ఇంటర్వెన్షనల్ బ్రాంకోస్కోపిక థర్మల్ వేపోర్ అబ్లేషన్ – లాంటి అత్యాధునిక వైద్య విధానాలను దక్షిణాదిలో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత యశోద హాస్పిటల్స్ వైద్యులకు దక్కిందన్నారు. డైరెక్టర్ డా.పవన్ గోరుకంటి మాట్లాడుతూ యశోద ఆసుపత్రుల్లో అమలవుతున్న నూతన శిక్షణ పద్ధతులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. అంతర్జాతీయ వేదికలపై ఉత్తమ బహుమతులను గెలుచుకోవడం ద్వారా యశోద హాస్పిటల్స్ పల్మనాలజీ విభాగం దేశంలోనే అత్యుత్తమ మైనదిగా నిరూపించబడిందని తెలిపారు. యశోద హాస్పిటల్స్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీలో అగ్రగామిగా, లంగ్ విజన్ వంటి కొత్త సాంకేతికతను మరోసారి విజయవంతంగా ప్రారంభించింది. కృత్రిమ మేధస్సు ఆధారిత ముందస్తు ఊపిరితిత్తుల క్యాన్సర్లను గుర్తించే పరికరం అనేక ఇతర కొత్త సాంకేతిక వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు డాక్టర్. పవన్ గోరుకంటి తెలిపారు.సదస్సులో క్లిష్టమైన ఆధునిక వైద్య విధానాలగురించి చర్చించడంతోపాటు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించామని సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి, యశోద పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్. హరికిషన్ వెల్లడించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఫెలిక్స్ హెర్త్ – థొరాక్స్ క్లినిక్ (జర్మనీ), ప్రొఫెసర్ కైల్ హొగార్త్ – యూనివర్సిటీ ఆఫ్ చికాగో (యుఎస్ఎ), డాక్టర్. మైఖేల్ ప్రిట్చెట్ (యుఎస్ఎ), డాక్టర్. పల్లవ్ షా (లండన్), డాక్టర్. మునవ్వర్ (లండన్), డాక్టర్. లోరెంజో (ఇటలీ), డాక్టర్. జమాలుల్ (మలేషియా) ఈ కార్యక్రమంలో పాల్గొన్న విదేశీ వైద్యులలో కొందరు ఉన్నారు.

# మరణిస్తూ మరో ఐదుగురికి ప్రాణం పోసిన యువ డాక్టర్..



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 9 ( నినాదం న్యూస్):**రోడ్డు ప్రమాదంలో చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్ళినా.. అందరి గుండెల్లో కలకాలం నిలిచిపోయింది ఓ డాక్టర్. తను మరణిస్తూ మరో ఐదుగురి భవిష్యత్కు కొత్త బాటలు వేసింది యువ డాక్టర్ నంగి భూమిక రెడ్డి. వివరాల్లోకి వెళితే.. సత్యసాయి అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం నంగివాండ్ల పల్లి గ్రామానికి చెందిన నంగి నందకుమార్ రెడ్డి, లోహిత దంపతుల ఒక్కగానొక్క కూతురు డాక్టర్ భూమిక రెడ్డి (24) ఇటీవల వైద్యవిద్య పూర్తి చేసి హైద్రాబాద్లోని ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్లో హౌస్ సర్జన్గా వైద్యసేవలు అందిస్తుంది. అయితే భూమికారెడ్డి ఫిబ్రవరి ఒకటో తేదీన తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు తను ప్రయాణిస్తున్న కారు, అనుకోకుండా రోడ్డు డివైడర్కు ఢీకొని తీవ్ర ప్రమాదానికి గురయ్యింది. అపస్మారక స్థితిలో ఉన్న భూమిక రెడ్డిని దగ్గర్లో ఉన్న నానక్రామ్గూడలోని కాంటినెంటల్ హాస్పిటల్స్లో చేర్పించారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ న్యూరోసర్జన్ డాక్టర్ శివానందరెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు క్రానియాటరీ సర్జరీ చేసినా ఫలితం లేకుండా పోయింది. వారం రోజులపాటు మృత్యువుతో పోరాడుతూ చివరకు తుదిశ్వాస విడిచింది. భూమిక రెడ్డి తల్లిదండ్రులు అవయవదానం చేసి మరో ఐదుగురికి ప్రాణం పోశారు. ఒక్కగానొక్క కూతురు లేదన్న బాధను గుండెల్లో దిగమింగుకుని.. మరో ఐదుగురికి అవయవదానం (హార్ట్, లంగ్, లివర్, కిడ్నీలు) చేసి ఆదర్శంగా నిలిచారు. భూమిక రెడ్డి మన మధ్య లేకపోయినా.. ఆమె తల్లిదండ్రులు చేసిన ఈ గొప్పపని కలకాలం గుర్తుండిపోతుందని కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి అన్నారు . భూమిక రెడ్డి తల్లిదండ్రులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఒక మంచి వైద్యురాలిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కూతురు బాధను దిగమింగుకుని.. అవయవదానానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- ఎండి బాబా షరీఫ్



**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎన్నికల ఇన్చార్జి యండి బాబషరీఫ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు ఎండీ బాబషరీఫ్, కానుగు శేఖర్, ఊడుగు వెంకటేశం గౌడ్, ఎండీ ఏజాష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించామన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. గత ఎన్నికల్లో కార్యకర్తల ఏ విధంగా కష్టపడి పనిచేశారో, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా శక్తి వంచన లేకుండా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు వరకాంతం జంగారెడ్డి సురుగు శ్రీనివాస్ గౌడ్, వర్కాల మహేందర్, రాసాల జంగయ్య, బొమ్మ మైసయ్య, సురుగు మల్లేష్ గౌడ్, షేక్ అజరత్, బొమ్మ లింగస్వామి, బొమ్మ తిరుమల్, షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో..
# భవనం పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య



**హైదరాబాద్, జనవరి 9 (నినాదం న్యూస్):** ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ ట్రావెల్ నిర్వహాకుడు ఐదంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. చిక్కడపల్లి ఏసీపి రమేష్ కుమార్, సిఐ రాజు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లిలో నివాసముండే ఎం శ్రీనివాస్ (50) అనే వ్యక్తి కార్లు కిరాయికి ఇస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇటీవలే కుమార్తె పెళ్లి చేశాడు. ఓ కుమారుడు కెనడాలో ఉన్నత చదువు అభ్యసించడానికి వెళ్లాడు. అయితే కూతురు అత్తారింటి నుంచి తిరిగి తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. ఈ విషయంలో గత కొద్ది రోజుల నుంచి కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. కుటుంబ సమస్యలు,ఆర్థిక సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది తన ఇంటికి దగ్గరలో ఉన్న పాపయ్య ఎస్టేట్లోనే భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వేంసూరు బ్రాంచి-06191
మెయిన్ రోడ్డు, వేంసూరు, ఖమ్మం జిల్లా.

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఋణగ్రహీత: 1) శ్రీ కందికొండ మోహన్కృష్ణ, తండ్రి: నాగేశ్వరరావు, ఇంటి నెం. 4-8, గ్రామపంచాయతీ రోడ్డు, వేంసూరు, ఖమ్మం, పిన్-507164. హామీదారు: 2) శ్రీ కొండేటి రామకృష్ణ, తండ్రి: రామారావు, ఇంటి నెం. 2-45, మెయిన్రోడ్డు, వేంసూరు గ్రామము, ఖమ్మం-507164 మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేంసూరు శాఖ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై 28-02-2025 తేదీన మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేంసూరు శాఖ కు బకాయిపడిన మొత్తం రూ.10,36,018.42/- + వడ్డీ + ఇతర ఛార్జీలు వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా 1) శ్రీ కందికొండ మోహన్కృష్ణ (ఋణగ్రహీత), తండ్రి: నాగేశ్వరరావు, 2) శ్రీ కొండేటి రామకృష్ణ (హామీదారు), తండ్రి: రామారావు, లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. బయానాను ముందుగాగానీ, అదేరోజుగాని చెల్లించవలెను.

సమానమైన తనఖావుంచిన ఆస్తి
ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం, వేంసూరు గ్రామము మరియు గ్రామపంచాయతీ లిమిట్స్, రామాలయం గుడి దగ్గర, చుట్టూ నివాసగృహాలు & అన్ని పౌర సౌకర్యాలు మొదలైనవి ఉన్నాయి, సర్వే నెం. Peradi /14/A, నందు 195.96 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులోని ఆర్సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్, రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: జీపి రోడ్డు; పడమర: షేక్ మైబు బీ & రావిలాల నాగయ్య యొక్క స్థలము; ఉత్తరం: మరికంటి అప్పమ్మ యొక్క ఇల్లు; దక్షిణం: పాతంగి ఆదినారాయణ యొక్క ఇల్లు;

రిజర్వుధర : రూ.15,82,934/- మరియు డిపాజిట్ చేయవలసిన బయానాసొమ్ము : రిజర్వుధరలో 10%, బిడ్ పెంపుదల : రూ.16,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్కు తెలిసి ముందస్తు ఋణభారాలు: ఏమీ లేదు. అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే ప్రొవైడ్ చేయబడిన లింక్ అనగా https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్సైట్ అనగా https://baanknet.com, సందేహాల కోసం సంప్రదించవలసిన నెంబర్: 8291220220 & ఈమెయిల్ ఐడి: support.BAANKNET@psballiance.com. UBI బ్రాంచ్ కాంటాక్ట్: శ్రీ డి.రామమోహనరావు, 9703775124, Email: ubin0806196@unionbankofindia.bank.

తేది: 07.02.2025, ప్రదేశము: వేంసూరు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తల్లాడ బ్రాంచ్-10981
సత్తుపల్లి రోడ్డు, ఖమ్మం జిల్లా. ఫోన్: 08749-258632
Email : ubin0810983@unionbankofindia.bank

స్థిరాస్తులు అమ్మకానికి అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన
అప్లికెంట్: శ్రీమతి దుబ్బనబోయిన మంగ, భర్త: ఏడుకొండలు, ఇంటి నెం.1-89/బి, మిట్టపల్లి గ్రామము & పోస్ట్, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా-507167. కో-అప్లికెంట్: శ్రీ దుబ్బనబోయిన ఏడుకొండలు, తండ్రి: అనంత రాములు, ఇంటి నెం.1-89/బి, మిట్టపల్లి గ్రామము & పోస్ట్, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా-507167. హామీదారు: శ్రీమతి బుడుగు లక్ష్మి, భర్త: శ్రీనివాసరావు, ఇంటి నెం.1-90, మిట్టపల్లి గ్రామము & పోస్ట్, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా-507167 మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తల్లాడ బ్రాంచి అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను ఋణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై 28-02-2025 తేదీన మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) విక్రయించబడునని, ఋణగ్రహీత, హామీదారు మరియు సహహామీదారు నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తల్లాడ బ్రాంచి కు బకాయిపడిన మొత్తం రూ.3,11,203.80 + వడ్డీ + ఇతర ఛార్జీలు వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించ బడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా అప్లికెంట్: శ్రీమతి దుబ్బనబోయిన మంగ, భర్త: ఏడుకొండలు, కో-అప్లికెంట్: శ్రీ దుబ్బనబోయిన ఏడుకొండలు, తండ్రి: అనంత రాములు, హామీదారు: శ్రీమతి బుడుగు లక్ష్మి, భర్త: శ్రీనివాసరావు లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. బయానాను ముందుగాగానీ, అదేరోజుగాని చెల్లించవలెను.

సమానమైన తనఖావుంచిన ఆస్తి
తల్లాడ, మిట్టపల్లి గ్రామపంచాయతీ లిమిట్స్, శ్రీకృష్ణ టెంపుల్ రోడ్డు, హెచ్.నెం.1-89/బి నందు శ్రీమతి దుబ్బనబోయిన మంగ పేరునగల 192 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులో 459.26 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు; పడమర: దుబ్బనబోయిన అనంతరాములు యొక్క స్థలము; ఉత్తరం : దుబ్బనబోయిన వెంకటేశ్వరరావు యొక్క స్థలము; దక్షిణం: దుబ్బనబోయిన అనంతరాములు యొక్క స్థలము.

రిజర్వుధర : రూ.6,40,767/- మరియు డిపాజిట్ చేయవలసిన బయానాసొమ్ము : రిజర్వుధరలో 10%, బిడ్ పెంపుదల : రూ.7,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్కు తెలిసి ముందస్తు ఋణభారాలు: ఏమీ లేదు. అమ్మకం యొక్క పూర్తి నియమాలు మరియు నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే ప్రొవైడ్ చేయబడిన లింక్ అనగా https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్సైట్ అనగా https://baanknet.com, సందేహాల కోసం సంప్రదించవలసిన నెంబర్: 8291220220 & ఈమెయిల్ ఐడి: support.BAANKNET@psballiance.com. UBI బ్రాంచ్ కాంటాక్ట్: శ్రీ వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, 9704686660, Email: ubin0810983@unionbankofindia.bank

తేది : 07-02-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశము : తల్లాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

बैंक ऑफ इंडिया BOI Bank of India
రికవరీ -శాఖ
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004.
ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in
SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద
ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారుల చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి లాంఛనముగా స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి వారి ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు క్రింద తెలిపిన ఆస్తులను "అక్కడ ఏమున్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏదైతే ఉన్నదో అది మొత్తం" ప్రాతిపదికన విక్రయించనున్నారు. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

అమ్మకం తేది & సమయం: 25.02.2025 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్మెంట్ లేదా విడివిడిగా ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీలతో వ్యవహరించుట పూర్తిగా వారి యొక్క రిస్కు మరియు సొంత బాధ్యతలపై ఉంటుంది మరియు ఏదేని ఈ విషయంలో థర్డ్ పార్టీతో వారి నిర్వహించే చెల్లింపులకు, లావాదేవీలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే విచారించుకొని సంతృప్తి చెందవలెను.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు, రుణగ్రహీత/హామీదారులు/రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద) |
|---|---|
| 1. | అమీర్పేట్ బ్రాంచ్: 1. శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు (రుణగ్రహీత), 2. శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల (సహ-రుణగ్రహీత), 3. శ్రీ ముత్తంశెట్టి సుమేధ్ యాగ్ని (సహ-రుణగ్రహీత), 4. కుమారి ముత్తంశెట్టి అఖిల (సహ-రుణగ్రహీత), ఇం.నెం. 1-9-375/జిడబ్ల్యుడబ్ల్యు/7, (పిటిఐఎన్ నెం. 1060103435). గ్రీన్ వాక్ వేస్, బుద్వేల్ గ్రామం, రాజేంద్రనగర్ మండలం మరియు మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 030. బకాయి మొత్తం: రూ. 14,74,25,201.95 + 15.04.2024 నుండి సాలుకు @ 10.55% చొప్పున నెలసరి వాయిదాలపై వడ్డీ మరియు ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. డిమాండ్ నోటీసు తేది: 30.04.2024, స్వాధీనతా తేది: 03.07.2024. విక్రయించబడనున్న బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు: షెడ్యూల్-ఎ: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మం॥, బుద్వేల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 268, 277 (భాగము) & 278 (భాగము) & 279 (భాగము) ల యొక్క ఫైల్ నెం. 9883/02/03/2015/హెచ్ఓ, తేది: 27.10.2015 గల పర్మిట్ నెం. 45943/హెచ్ఓ/ఎస్జెడ్/సర్కిల్-6/2015తో కవర్చేయబడి "గ్రీన్ వాక్ వేస్" అను లేఅవుట్ నందు మొత్తం 3000 చ॥గ॥ల ప్లాట్ నెం. 6 & 7 లలో 30,470 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన మున్సిపల్ నెం. 1-9-375/జిడబ్ల్యుడబ్ల్యు7 (పిటిఐఎన్ నెం. 1060103435) కలిగి ఉన్న గ్రౌండ్ + మూడు పై అంతస్తులతో నిర్మించబడిన నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ప్లాట్ నెం. 8, తూర్పు: ఖాళీ ప్రదేశం మరియు ప్లాట్ నెం. 15, పడమర: 40' వెడల్పు రోడ్డు. PROPERTY ID: BKID000862900003. GOOGLE CO-ORDINATES: 17.306444, 78.389775. |
| | స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 26,61,00,000/-, బయానా: రూ. 2,66,10,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,00,000/- |

నియమ నిబంధనలు:
1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.com ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్సైట్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తేది: 25.02.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం నిర్వహించబడును.
3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్పై ఆన్లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి baanknet e-wallet కు డిపాజిట్ చేయవలెను.
4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్లో సరిపడేంత నగదు కలిగియుండవలెను.
5) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనెందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్సైట్ https://www.bankofindia.co.in ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్సైట్ https://www.bankofindia.co.in/ లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైన వాటితో సహా వేలం కొనుగోలుదారులు టిడిఎస్ని భరించవలెను.
గమనిక: గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 07.02.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ప్రభుత్వ ఉద్యోగులపై సర్కార్ కుట్ర చేస్తోంది

14 నెలల రేవంత్ రెడ్డి పాలనలో హామీలేమీ అమలు కాలేదని మండిపడ్డారు. సిద్దిపేట బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలువాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ ఇంతవరకూ ప్రకటించలేదు. అన్ని తామేనని చెప్పుకునే ఆరడుగుల పొడుగున్న హరీశ్ రావు.. పక్కనే పదేండ్లు పాలించిన వ్యక్తి ఉన్నా మీ అభ్యర్థి ఎవరంటే చెప్పడం లేదు. మేము లెగిస్తే ఆగమంటారు.. కానీ లేవడం లేదు. బీఆర్ఎస్ వాళ్లవి ఉత్తరకుమార ప్రగల్భాలు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమై తలకాయలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియని స్థితి వారిది. వాళ్లు మళ్లీ పోటీకి దిగితే వారెంటో.. మనమేంటో తెలుస్తుంది. బీఆర్ఎస్ది ఇక ముగిసిన అధ్యాయం. ఇప్పుడు తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే మిగిలాయి. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ ముక్త భారత్కు కేవలం మూడడుగుల దూరంలో ఉన్నాం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. రిటైర్ అయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు రూ.8 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకే రిటైర్మెంట్ వయసును మరో నాలుగేళ్లు పెంచే దురాలోచన కాంగ్రెస్ సర్కార్ చేస్తోంది. రేవంత్ సీఎం సీటు నుంచి లెగిస్తే కుర్చీ ఎవరు ఎత్తుకెళ్తారనే పరిస్థితి ఆయనిది. పదకొండేళ్ల మోదీ పాలనలో రూ.2 లక్షలు ఉన్న ఇన్కమ్ ట్యాక్స్ రిలీఫ్ను నేడు రూ.12.75 లక్షలకు పెంచుకున్నాం. ఇదీ పేద, మధ్య తరగతి ప్రజల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి" అని చెప్పారు.

# కరాటేలో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేత



**హైదరాబాద్, ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):**భారత దు-కన్నిస్జుకు సంస్థ ఆధ్వర్యంలో జపాన్ షోటోకాన్ కరాటేలో శిక్షణ పూర్తి చేసుకున్న 16 మంది చిన్నారులు ఆదివారం అమీర్పేట్లోని గురు గోవింద్ సింగ్ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందుకున్నారు. వివిధ స్థాయిల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న చిన్నారులు కరాటే కోచ్ మురలీధర్ ముదిరాజ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లతో పాటు బెల్టులను అందుకున్నారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ మురలీధర్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నారుల్లో శారీరిక మానసిక సమతుల్యతకు, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ దోహదం చేస్తాయన్నారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ప్రత్యేక ఆసక్తితో శిక్షణ పొందుతున్న మాస్టర్ గౌరీ శంకర్ ముదిరాజ్, లాస్య లకు (పర్పుల్), స్నేహ అర్జున్లకు (గ్రీన్), శశాంక్, కరిష్మాలకు బ్రౌన్ బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారుల తల్లిదండ్రులతో పాటు క్రీడ ఔత్సాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆరంభంలోనే అక్రమాన్ని నిర్మూలించాలి

సంపాదకీయం

ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘానిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదు. ఇక్కడ ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. 2019లో సంభవించిన సంఘటన ఇది. కొత్తగా పెళ్ళయిన ఒక జంటను, వధువు మేనత్త స్వయంగా తన ఖర్చుపై హనీమూన్ నిమిత్తం ఖతర్‌కు పంపింది. ఆ వధూవరుల బ్యాగులో వారికి తెలియకుండా మాదక ద్రవ్యాలను పంపించగా ఖతర్ విమానాశ్రయంలో బ్యాగేజి పరిశీలన అనంతరం ఆ జంటను అరెస్ట్ చేశారు. ఖతర్ న్యాయస్థానం ఆ అమాయక జంటకు సమారు కోటిన్నర రూపాయల జరిమానా, పది సంవత్సరాల జైలు శిక్ష విధించింది. హనీమూన్ నుంచి వారు ఎన్నాళ్ళకూ తిరిగిరాకపోవడంతో స్వదేశంలో తల్లిదండ్రులు, అత్తమామలు తీవ్రంగా కలవరపడసాగారు. ఒక రోజు ఖతర్ నుంచి ఒక మహిళ ముంబైలోని వధువు తండ్రికి ఫోన్ చేసి మీ కూతురు, అల్లుడు డ్రగ్స్ కేసులో పట్టుబడి జైళ్ళో ఉన్నారని చెప్పింది. హతాశుడైన ఆ తండ్రి ఖతర్‌కు వచ్చి ఏడాదిన్నర పాటు ఒక హోటల్‌లో బస చేసి జరిగిన ఘోరం వివరాలు తెలుసుకున్నాడు. ముంబైలో తన కుమార్తె, అల్లుడి చేతికి బ్యాగేజి ఇచ్చిన వ్యక్తులపై కేసు నమోదయి, సరైన దిశగా విచారణ జరిగినట్లుగా ఖతర్ న్యాయస్థానం భావిస్తే మాత్రమే జంట విడుదలకు అవకాశం ఉన్నట్లుగా ఆ దేశ అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఆ తండ్రి భారత్‌కు తిరిగి వచ్చి పోలీస్ స్టేషన్ మొదలు ప్రపధానమంత్రి కార్యాలయం దాకా 17 ప్రభుత్వ శాఖల చుట్టూ తిరిగాడు. మరాఠీ నుంచి ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి అరబ్బీ భాషలోకి మహారాష్ట్ర పోలీసుల ఎఫ్.ఐ.ఆర్., పంచనామాలను అనువాదం చేయించేందుకు లక్షలాది రూపాయలను ఆ కుటుంబం ఖర్చు చేసింది. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్.సి.బి. విచారణ చేసి బ్యాగేజి ఇచ్చిన మేనత్తతో సహా ఆరుగురిని సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసినట్లుగా ఇచ్చిన నివేదికను దౌత్యవర్గాల ద్వారా ఖతర్‌కు సమర్పించిన అనంతరం అతి అరుదైన కేసుగా ఖతర్ సుప్రీంకోర్టు కేసును పునఃసమీక్షించి జంటను నిర్దోషులుగా ప్రకటించింది. ఈ రకమైన ప్రయత్నం అందరికి సాధ్యం కాదు కదా. విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పలు నగరాలలో యువతీయువకులు మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేంద్రప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ (యన్.సి.బి) అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాలకు, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది.

## కాలికి నల్లదారం ఎందుకు కట్టుకుంటారో తెల్సా..?



చాలామంది కాళ్లకు నల్లదారం కట్టుకోవడం చూసే ఉంటారు. ఇవి ఒకప్పటి ఆచారాలు కాగా.. ఇప్పుడు వీటిని కొందరు స్టైల్ కోసం ధరిస్తుంటారు. కొందరు మాత్రం జ్యోతిష్య కారణాల వల్ల కాలికి నల్లదారం కట్టుకుంటారు. అయితే మన ఆచారం ప్రకారం చాలామంది నల్లదుస్తులను ధరించడానికి ఇష్టపడరు. అలా నల్లదుస్తులు ధరించడం వల్ల చెడు జరుగుతుందని భావిస్తారు. ఇక కాళ్లకి నల్లదారం కట్టుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని జ్యోతిష్యులు చెబుతున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం నల్లదారం అందరికీ సెట్ కాదట. దాన్ని అందరూ వాడకూడదట. నల్లదారం వాడేందుకు కొన్ని రూల్స్ ఉన్నాయి. ఆ నిబంధనలను పట్టించుకోకపోతే జీవితంలో అభివృద్ధి సంగతి అటుంచితే.. అన్నింటా నెగటివ్ ఎనర్జీ తప్పదట.

### ఇంతకీ అసలు నల్లదారం ఎందుకు కట్టుకుంటారు?

సాధారణంగా నలుపు రంగు శనిశ్వరునికి ప్రతీక. నలుపు దారాన్ని ధరించే ముందుగా శనిదేవునికి నమస్కరించి ఏదైనా ప్రత్యేక రోజుల్లో వాటిని కట్టుకుంటారు. ఈ దారాన్ని ధరించడం ద్వారా ఆ శనిశ్వరుని అనుగ్రహం కలిగి శని నుంచి విముక్తి లభిస్తుందని నమ్ముతారు. ఈ నల్లదారాన్ని ధరించిన తర్వాత గాయత్రి మంత్రాన్ని పఠించాలని పెద్దలు అంటారు. ఈ నల్లటి దారాలను స్త్రీలు ఎడమకాళ్లకి, పురుషులు కుడికాళ్లకి ధరిస్తుంటారు. ఇలా ధరించడం వల్ల కొన్ని దుష్టశక్తుల నుంచి మనల్ని దూరంగా ఉంచడానికి ఉపయోగపడుతుందట. ఎవరైతే చేతి మణికట్టుకు పసుపు, ఎరుపు, నారింజ రంగులతో కలిసి ఉన్న దారాలను కట్టుకొని ఉంటారో.. వారు తమ మణికట్టుకు నల్లదారాన్ని ధరించకూడదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు.

## వైవిధ్యభరిత వ్యవసాయ

# ఉత్పత్తులను సాధించలేమా !

**పప్పుధాన్యాల ప్రాధాన్యం:**

పప్పు ధాన్యాల పలు ముఖ్యమైన ప్రయోజనాలను బట్టి వాటి ఉత్పత్తులను వంటల్లో వాడడం, ప్రోటీన్లకు మూల పోషకాలుగా భుజించడం, కొవ్వులు తక్కువగా ఉండడం, కరిగే స్వభావం కలిగిన పీచు పదార్థాలు ఉండడంకొలెస్ట్రరాల్‌తో పాటు బ్లడ్ షుగర్స్‌ను తగ్గించగల ఉత్తమ పోషకాహారంగా గుర్తిస్తూ, అన్ని వర్గాల కుటుంబాలు వాటి వాడకాన్ని పెంచడానికి ప్రయత్నాలు చేస్తే ఆరోగ్యకరమైన పౌర సమాజం నిర్మితం అవుతుంది. హృదయనాళ సంబంధ, మధుమేహం, స్థూలకాయ అనారోగ్యాలు రాకుండా పప్పులను మన భోజనంలో ఇమడ్చుకోవాలి. పప్పు ధాన్యాల వాడకంతో అందులోని ఆంటీ-ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్, లాంటి ముఖ్యమైన పోషకాలు శరీరానికి అందించబడతాయి. పప్పులు ఉత్తమ ఆహార పదార్థాలు కాకుండా ఆహార పదార్థాల నష్టాలను, ఆహార వ్యర్థాలను తగ్గిస్తాయి.

**వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థలో పప్పుధాన్యాల వైవిధ్యత:**

పప్పుధాన్యాల పలు ప్రయోజనాలను గుర్తించిన ఐరాస వాటి వాడకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 10 ఫిబ్రవరి రోజున "ప్రపంచ పప్పుధాన్యాల దినం (వరల్డ్ పల్సెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ పప్పుల దినం-2025 నినాదంగా "పప్పుధాన్యాలు : వ్యవసాయ ఉత్పత్తుల వ్యవస్థలో వైవిధ్యత" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పప్పు ధాన్యాలు నేల లోపల, మానవ కుటుంబాల్లో ఎనలేని సేవలు అందించడంతో బడుగు బలహీన వర్గఆల ప్రజలకు సహితం తినడానికి పోషక విలువలు కలిగిన పప్పులను ఆశ్రయించడం జరుగుతున్నది. సుస్థిర సాగు, నేల నాణ్యతను పెంచడం, ఉత్పత్తులు పెరగడం, నేల జీవవైవిధ్యత కాపాడబడటం, వాతావరణ మార్పులను తట్టుకోగలగడం, పంట మార్పిడికి ఉపయోగపడడం, గ్రామీణ మహిళలు/యువతకు పని కల్పించబడడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన పప్పులు భవిష్యత్తులో కూడా ఆహార పదార్థాల జాబితాలో ముందు వరుసలో ఉంటాయి.

**ఆహార భద్రత - నేల నాణ్యత పెంపు:**

పప్పులను పండించే రైతులు వాచిని తమ ఆహార పదార్థాలుగా తినడమే కాకుండా ఆర్థిక రాబడికి మార్కెటింగ్ కూడా చేస్తూ కుటుంబాల ఆహార భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వానికి కూడా దోహదపడుతున్నాయి. నేలలో నత్రజని నిల్వలు పెంచగల పప్పులు నేల నాణ్యతను సహితం పెంచుతాయి. పంట మార్పిడి, సాగు పద్ధతుల్లో వైవిధ్యత సాధించడంతో పాటు తెగుళ్ల నివారణ, పురుగులను దూరంగా ఉంచడం కూడా సుసాధ్యం అవుతున్నది. ఇతర ఆహార ధాన్యాలతో పోల్చితే పప్పులను పండించుటకు తక్కువ నీరు అవసరం అవుతున్నది. ఒక కిలోగ్రామ్ పప్పును పండించడానికి దాదాపు 1250 లీటర్ల నీరు అవసరం కాగా ఒక కేజీ పంది మాంసానికి 13,000 లీటర్ల నీరు వినియేగించబడుతున్నది. ఉత్తమ ఉత్పత్తులు, ఉత్తమ పోషక విలువలు, ఉత్తమ వినియోగం, ఉత్తమ పర్యావరణం, ఉత్తమ ఆరోగ్య జీవనం, ఉత్తమ జీవన విధానాలకు పప్పుధాన్యాలు అనాదిగా దోహదపడుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు కావలసిన పప్పుధాన్యాలతో సమ్మిళిత, సుస్థిర, వినియోగాలతో పేదవాడి కండల్లో శక్తి ఊరుతుంది, ఆరోగ్యం పటిష్టమవుతుంది. ఇలాంటి పప్పుధాన్యాల పట్ల సామాన్య జనాల్లో అవగాహన కలిపించడం మనందరి సకనీస కర్తవ్యం అని నమ్మాలి.

> అనాదిగా మన సుస్థిర వ్యవసాయ రంగం పప్పుధాన్యాలతో (పల్సెస్) అవినాభావ సంబంధాలను కలిగి ఉంది. చూడడానికి చిన్న సైజులో కనిపించినప్పటికీ పప్పుల్లో విలువైన పోషకాలు, పేదల పల్లెంల్లో చోటు, రుచిరమైన ఆహార పదార్థాలుగా ప్రాధాన్యతతో పాటు నేల సత్తువ పెంచడానికి ఇవి దోహదపడుతున్నాయి. కొంత మేరకు ఖరీదు తక్కువగా ఉంటూ సంపన్నుల నుంచి కడు పేదవాడి వరకు అందరూ పప్పును దాదాపు నిత్యం వాడడం జరుగుతున్నది. లెగ్యూమ్స్‌గా పిలువబడే పప్పుల్లో ముఖ్యమైనవిగా పెసర, కంది, శనగ, మినుములు, బొబ్బర్లు, సోయా బీన్స్, మినుములు లాంటి పలు రకాలు ఉంటాయి.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి. 9949700037



## ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

9 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్దారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 - 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్ట్రాస్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అధ్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హోహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్ట్రాస్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అధ్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం - శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్టవశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటెక్కి మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494...

# నులిపురుగుల నిర్మూలనే మన లక్ష్యం కావాలి

**దేశంలోని ప్రతి బిడ్డను నులిపురుగుల నుండి విముక్తి చేయడానికి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10 నాడు భారతదేశంలోని 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం జరుపుకుంటారు. భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ చేపట్టిన చొరవ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం. ఈ కార్యక్రమాన్ని 2015లో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో రెండు రౌండ్లలో నిర్వహిస్తారు. మొదటి రౌండ్ ఫిబ్రవరి 10న, రెండవ రౌండ్ ప్రతి సంవత్సరం ఆగస్టు 10న నిర్వహిస్తారు.**

**ప్రపంచంలోనే అతిపెద్ద డీవార్మింగ్ ప్రోగ్రామ్గా గుర్తించబడే ఈ ఉద్యమం ప్రతి సంవత్సరం 24 కోట్ల పిల్లలను లక్ష్యంగా చేసుకుంటుంది. తక్కువ వ్యవధిలో ఎక్కువ మంది పిల్లలను చేరుకునే అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమాలలో ఇది ఒకటి. 2025 సంవత్సర థీమ్ "సురక్షిత సుస్థిర భవిష్యత్తు**

**నులి పురుగులు అంటే ?..** మట్టి ద్వారా సంక్రమించే హెల్మిన్త్స్ భారతదేశానికి ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య. మల పదార్థంతో కలుషితమైన నేల ద్వారా వ్యాపించే హెల్మిన్త్‌లను (పురుగులు) మట్టి వ్యాప్తి చెందుతున్న హెల్మిన్త్‌లు (పేగు పరాన్నజీవి పురుగులు) అంటారు.

**కార్యక్రమం లక్ష్యాలు:** 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీస్కూల్, పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వేదిక ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషక స్థితి, విద్యకు ప్రాప్యత, జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా నులి పురుగులను తొలగించడం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ లక్ష్యం. ఇంకా పరిసర పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం గురించి తల్లిదండ్రులు, సమాజాన్ని అవగాహన పరచడం ఈ రోజు ప్రధాన లక్ష్యం.



**శరీరంలోనికి ఎలా వెళ్తాయి ?** రౌండ్ వార్మ్, టేప్ వార్మ్, హుక్ వార్మ్, విప్ వార్మ్ లాంటివి సాధారణ రకాలు. ఇవి కలుషిత మట్టి, నీరు, ఆహారం లేదా అపరిశుభ్రమైన చేతులు ద్వారా శరీరంలోనికి ప్రవేశిస్తాయి. పండ్లు సరిగ్గా కడగకుండా తినడం వల్ల రౌండ్ వార్మ్, టేప్ వార్మ్ గుడ్లు శరీరంలోకి చేరతాయి. క్రిమి సంక్రమిత నీటిని తాగడం లేదా ఆ నీటితో వంట చేయడం ద్వారానూ, ఆహారంలోని క్రిమి కంటేకాలు ఈగలు లేదా ఇతర కీటకాలు ఆహారంపై కూర్చొని దానిని కలుషితం చేయడం వలన మన శరీరంలోనికి వెళ్తాయి. మాంసం సరిగ్గా ఉడికించకుండా తినడం వల్ల టేప్ వార్మ్ శరీరంలో అభివృద్ధి చెందుతాయి. సంక్రమిత వ్యక్తుల నుండి

సంక్రమిత వ్యక్తి యొక్క మలం ద్వారా క్రిమి గుడ్లు వెలుపలికి వస్తాయి. ఈ గుడ్లు మట్టి, నీరు, లేదా ఆహారాన్ని కలుషితం చేసి, ఇతరులకు వ్యాపిస్తాయి.

**ప్రత్యేక కార్యక్రమాలు:** ఈ సంవత్సరం ఫిబ్రవరి 10న జిల్లా స్థాయిలో శిక్షణా శిబిరాలు, పోస్టర్ విడుదలలు, మ్యాపింగ్ డ్రైవ్లు నిర్వహిస్తున్నారు.

**ఆరోగ్య ప్రభావాలు:** పిల్లలలోని నులిపురుగులు పోషకాలను తీసుకోవడంలో ఆటంకం కలిగిస్తాయి. రక్తహీనత, శారీరక మానసిక అభివృద్ధి మందగింపుకు కారణమవుతాయి. ఇది పాఠశాల హాజరు, విద్యా ఫలితాలను ప్రభావితం చేస్తుంది.

**సామాజిక ఆర్థిక ప్రయోజనాలు:** ఆరోగ్యంగా ఉన్న పిల్లలు విద్యలో మెరుగైన ప్రదర్శన చూపుతారు. ఇది దీర్ఘకాలికంగా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది .

**ఔషధ పంపిణీ:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఆల్బెండజోల్ మాత్రలను పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సముదాయాల్లో ఉచితంగా పంపిణీ చేస్తారు. ఫిబ్రవరి 10 తర్వాత ఆగస్టులో రెండవ రౌండ్ నిర్వహిస్తారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేస్తారు .

**నివారణ:** చేతులు తరచుగా కడుక్కోవాలి. బయటకు వెళ్ళేటప్పుడు చెప్పులు ధరించాలి. పరిశుభ్రమైన నీటిని మాత్రమే త్రాగాలి. కూరగాయలు, పండ్లను బాగా కడిగి తినాలి. నివారణ చర్యగా వెల్లుల్లి, లవంగాలు వంటి సహజ ఔషధాలను ఉపయోగించవచ్చు.

**తల్లిదండ్రులకు సూచనలు:** పిల్లలు మాత్రలను సకాలంలో తీసుకోవడానికి పాఠశాలలు, అంగన్వాడీలతో సంప్రదించాలి. మాత్రలు తీసుకున్న తర్వాత కడుపు నొప్పి లేదా వాంతులు వంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. ఈ కార్యక్రమం ద్వారా, పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రగతికి భారత ప్రభుత్వం సమాజం ఒకే వరుసలో నిలుస్తున్నాయి.

జనక మోహన రావు దుంగ, ఫోన్: 8247045230

# ఘోర ప్రమాదం..

- ఇలాంటి పరిస్థితి ఎవ్వరికీ రావొద్దు..

**పల్నాడు, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బొల్లవరం గ్రామానికి పని నిమిత్తం వెళ్లిన మహిళా కూలీలకు అనుకోని ఘటన ఎదురైంది. మండలం బొల్లవరం వద్ద ట్రాక్టర్ బోల్తాపడి నలుగురు కూలీలు మృతిచెందారు. చాగంటివారిపాలెంకు చెందిన 25 మంది మహిళా కూలీలు వ్యవసాయ పనుల నిమిత్తం బొల్లవరం గ్రామానికి ఇవాళ (ఆదివారం) ఉదయం వెళ్లారు. ఎప్పటిలాగానే రోజంతా హుషారుగా పని చేసిన కూలీలు సాయంత్రం సమయానికి ఇంటికి బయలుదేరారు. బొల్లవరంలో ట్రాక్టర్ ఎక్కి కొద్ది దూరం ప్రయాణించే సరికే ప్రమాదవశాత్తూ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో గంగమ్మ, సామ్రాజ్యం, మాదవి, పద్మ అనే నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, కుటుంబసభ్యుల మరణవార్త విని బాధిత కుటుంబసభ్యులు ఆస్పత్రికి వద్దకు చేరుకుని బోరున విలపించారు. గ్రామానికి చెందిన నలుగురు ఒకేసారి మృతిచెందడంతో చాగంటివారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రైవేట్ ఆసుపత్రులకు హెల్త్ మినిస్టర్ కీలక సూచన

**విజయవాడ, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ముందుకు రావాలని ప్రైవేట్ ఆసుపత్రులకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు రూ. 25 లక్షల మేర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. వైద్యానికి 6.5 శాతం బడ్జెట్‌లో నిధుల పెంచి రూ.18,500 కోట్లు కేటాయించారన్నారు. అలాగే వైద్యానికి 12 శాతం నిధులను బడ్జెట్‌లో కేంద్రం పెంచిందని వివరించారు. ఆదివారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ మాట్లడుతూ.. క్యాన్సర్ నివారణకు 4 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. ప్రభుత్వాసుపత్రులలో అందుతున్నాయన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించాలన్నారు. క్యాన్సర్ పరీక్షలు.. తొలి దశలోనే చేసుకోవాలని మహిళలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. క్యాన్సర్‌ను 63 శాతం నివారణ చేయవచ్చని చెప్పారు.

# విద్యార్థినిపై అమానుషం..

**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** కంచికచర్లలో దారుణం జరిగింది. పరిటాలలో ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ చదువుతున్న విద్యార్థినిని యువకుడు మాయమాటలతో లోబరుచుకుని అత్యాచారం చేశాడు. ఆమె న్యూడ్ ఫోటోలు తీసి ఇద్దరు స్నేహితులకు చూపించాడు. అలాగే మరో ఇద్దరికి చూపించాడు. ఈ క్రమంలో యవతికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడు. వారి వేధింపులు తాళలేక విద్యార్థిని కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఈ ఘటనపై స్పందించిన ఏసీపీ..** కంచికచర్లలోని పరిటాల ఇంజనీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం చేసి , న్యూడ్ ఫోటోలు తీసిన దానిపై నందిగామ ఏసీపీ తిలక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిటాల ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారం జరిగింది వాస్తవమేనన్నారు. పరిటాలకు చెందిన పెయింటింగ్ పనిచేస్తున్న షేక్ హుస్సేన్ ప్రేమ పేరిట బీటెక్ విద్యార్థిని లోపర్చుకున్నాడని, తన స్నేహితుడు సిద్దు ఉంటున్న రూంలో ఆమెను ఉంచి హుస్సేన్ బయటకు వెళ్లి పోయాడు. అతను బయటికి వెళ్లిపోయిన తర్వాత రూమ్‌లో సిద్దు విద్యార్థినిపై అత్యాచారం చేశాడన్నారు.

**ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని గుర్తించాం..**

ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని గుర్తించామని.. ఈ ఘటనలో ప్రథమ ముద్దాయి సిద్దు కాగా, రెండో ముద్దాయి విద్యార్థిని లవర్ హుస్సేన్.. అతనికి సహకరించిన ప్రభుదాస్‌ను మూడో ముద్దాయి కింద కేసు నమోదు చేశామని ఏసీపీ తిలక్ తెలిపారు. సిద్దును అదుపులో తీసుకుని విచారిస్తున్నామని, న్యూడ్ ఫోటోలు తీశారా.. లేదా అన్నదానిపై విచారణలో తేలాల్సి ఉందని తిలక్ అన్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఊరినే తాకట్టుపెట్టిన వైసీపీ నేత..!

- ఊరిని తాకట్టుపెట్టిన వైసీపీ నేతపై చర్యలు
- అక్రమ ఆన్లైన్.. ఆపై బ్యాంకులో లోన్
- అరెస్టు చేసిన పోలీసులు
- రిమాండ్ విధించిన మెజిస్ట్రేట్

**పుల్లలచెరువు, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** గ్రామానికి చెందిన భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకొని ఆపై ఊరిని తాకట్టు పెట్టిన వైసీపీ నాయకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన్ను కోర్టులో హాజరుపర్చగా న్యాయాధికారి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పుల్లల చెరువు మండలం ఇసుక త్రిపురవరం గ్రామ రెవెన్యూలోని సర్వే నెం. 296లో 836 ఎకరాల భూమి ఉంది. అదే సర్వే నంబరులో సిద్దెనపాలెం గ్రామం కూడా ఉంది. ఆ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గడ్డం సుబ్బయ్య ఈ భూమిలో 4.32 ఎకరాలు, అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కొల్లి వీరబ్రహ్మయ్య 4.00 ఎకరాల భూమిని అక్రమంగా 2020లో ఆన్లైన్ చేయించుకున్నారు. గడ్డం సుబ్బయ్య వెంటనే ముటుకుల సొసైటీకి ఆ భూమిని తాకట్టు పెట్టారు. 2020లో రూ. 3లక్షల రుణం పొందాడు. దీనిపై శుక్రవారం గ్రామానికి చెందిన మాగులూరి లక్ష్మమ్మతోపాటు మరికొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ నాయకుడు గడ్డం సుబ్బయ్య.. మాగులూరి లక్ష్మమ్మను బెదిరించి, దుర్భాషలాడారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎల్. సంపత్‌కుమార్ కేసు నమోదు చేశారు. వైసీపీ నాయకుడు సుబ్బయ్యను అరెస్టు చేసి మార్కాపురం కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అయితే 2020లో 'ఆంధ్రజ్యోతిలో 'ఊరినే ఆన్లైన్.. ఆపై తాకట్టు' శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి విదితమే. అయితే అప్పటి మంత్రి రాజకీయ ఒత్తిడితో ఆ భూమిపై విచారణ చేయకుండా వదిలేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సదరు కబ్జా నాయకుడిపై చర్యలు చేపట్టారు.

# సంచలనం సృష్టిస్తున్న వైసీపీ కొత్త స్కాం

**నెల్లూరు, ఫిబ్రవరి9 (నినాదం న్యూస్) :** వైసీపీ హయాంలో భారీ కుంభకోణం బయటపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఫోకస్ పెట్టింది. బాధితులు కూడా పెద్దఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భారీ భూదందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కాకాణి అక్రమ భాగోతాలు బయటకు వస్తున్నాయి. రూ.230కోట్ల విలువ చేసే పేదల భూములను తన అల్లుడు కంపెనీకి అప్పనంగ దోచిపెట్టినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. రామదాసుకండ్రిగ ప్రాంతంలో పోర్టు రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములను కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. రైతులను బెదిరించి, భయపెట్టి ఎకరా భూమి రూ.15,62,142లు చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక్కరోజు ముందు కాకణి అల్లుడి డొల్లకంపెనీకి భూములను గత జగన్ ప్రభుత్వం అప్పగించింది. 2024 మార్చి నెల 16న ఎన్నికల నోటిఫికేషన్‌ను సీఈసీ ఇచ్చిన విషయం తెలిసిందే. మార్చి నెల 15న భూములు అప్పగిస్తూ ప్రొవిజనల్ అలాట్మెంట్‌ను ఏపీఐఐసీ ఆర్డర్ మంజూరు చేసింది. భూముల అప్పగింతకు కాకాణి, వైసీపీ పెద్దలు, ఏపీఐఐసీ ఉన్నతాధికారులు చక్రం తిప్పారు. భూముల కోసం జీకేఎస్ ఇండస్ట్రీయల్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్ పేరిట డొల్ల కంపెనీ ఏర్పాటు చేసింది. ఆ డొల్ల కంపెనీలో రాత్రికి రాత్రే కాకాణి అల్లుడు మన్నెం గోపాలకృష్ణారెడ్డికి సీఈఓ పదవి అప్పగించారు. కాకాణి భూ కుంభకోణాలపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ విషయంపై విచారణ జరిపించి, న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# జిల్లాలో పర్యటిస్తున్న ఐదుగురు మంత్రులు

**- ఏపీ కార్యక్రమాలు ప్రారంభించారంటే..**

**నెల్లూరు జిల్లా, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ఆత్మకూరు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు మంత్రుల పర్యటన కొనసాగుతోంది. మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, సవిత, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీలో శ్రీ సీతారామస్వామివారి ఆలయ నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అతిథి గృహ నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. అలాగే రహదారులు, భవనాల శాఖ నిర్మించిన నూతన అతిథి గృహాన్ని సైతం ప్రారంభించారు. బీసీ సంక్షేమ శాఖ మంజూరు చేసిన బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో ఐదుగురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రసంగించారు.

**యువగళం హామీ మేరకు..**

ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.."ఆత్మకూరు అభివృద్ధిలో మంత్రులు, ఎంపీ, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది. ఆత్మకూరు నియోజకవర్గం పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైంది. ఉమ్మడి ఏపీలో జరిగిన అభివృద్ధిని ఒక్కశాతం కూడా వైసీపీ ఎమ్మెల్యేలు ముందుకు తీసుకెళ్లలేకపోయారు. యువగళం పాదయాత్రలో ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కిస్తామని హామీ ఇచ్చాం. ఉమ్మడి ఏపీలో మొదలుపెట్టి నిలిచిన పనులను ముందుగా పూర్తి చేస్తాం. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ పరిస్థితి అయోమయంగా మారినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం ఒక్కతట్ట మట్టీ వేయలేదు. సోమశిలను ఆకస్మిక పర్యటన చేసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభించమని ఆదేశాలిచ్చారు. అభివృద్ధి అంటే మనం తెల్లచొక్కాలు వేసుకోవడం కాదు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్, ఐటీఐ కాలేజీలని మొదలెట్టాం. అమృత్ పథకం కింద రూ.10 కోట్ల నిధులు ఇస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. హౌసింగ్ స్కీమ్ నిధులు గురించి ఎంపీ వేమిరెడ్డి మాట్లాడారు. ఏఎస్ పేట దర్గాకి వక్ఫ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ నిధులు ఇస్తామని చెప్పారని" తెలిపారు.

**అన్నీ సరిచేస్తున్నాం..**

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.."ఎన్డీయే ప్రభుత్వం బీసీల ప్రభుత్వం. కేంద్ర బడ్జెట్‌లో రూ.36 వేల కోట్లు బీసీలకు కేటాయించారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఉత్పత్తిదారుడు రావాలనేది మా ఆకాంక్ష. హైస్కూళ్లలో డైట్ బిల్లుల బకాయిలు పేరుకుపోయాయి. అవన్నీ సరి చేస్తున్నాం. పులివెందులలో సైతం బీసీ హాస్టల్ నిర్వీర్యంగా ఉంది. దాంతోపాటు అన్ని హాస్టళ్లని ముందుకు తీసుకువెళ్తున్నాం. రాబోయే ఏడాది నుంచి అన్ని హాస్టళ్లలో విద్యార్థులకి సన్నబియ్యం అన్నం పెట్టాలని మంత్రి నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇవ్వని హామీలనీ సైతం పూర్తి చేస్తున్నాం. వైసీపీ నేతలు ఏదేదో మాట్లాడుతున్నారు. దగ్గర్లోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయబోతున్నామని" చెప్పారు.

**పునర్ నిర్మాణం చేపట్టాం..**

ఏపీలో 27 వేల కి.మీ. రోడ్లలో వాహనాలు తిరిగే పరిస్థితి లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. అవన్నీ పునర్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. వైసీపీ హయాంలో జరిగిన పనులకు సంబంధించిన రూ.2500 కోట్ల నిధులు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నిర్ణయాల వల్లే పెద్ద సంఖ్యలో జాతీయ రహదారులు వచ్చాయని చెప్పారు. బీపీపీ మోడల్ ద్వారా 13 వేల కి.మీ. రోడ్ల వెడల్పు పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. అలాగే నెల్లూరు జిల్లాలో రోడ్ల కోసం రూ.37 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

**వైఎస్ జగన్ వల్లే..**

మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. "మంత్రి ఆనం అందరితోనూ చర్చించి ఆత్మకూరుకి నిధులు తెస్తున్నారు. టిడ్కో ఇళ్ల వద్ద ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ప్రతి ఒక్క కుటుంబం హాయిగా ఉండాలనే లక్ష్యంతో టిడ్కో ఇళ్లని డిజైన్ చేశాం. ఏపీలో టిడ్కో ఇళ్ల నిర్మాణం తిరిగి మొదలైంది. గత టీడీపీ ప్రభుత్వంలో 4,90,000 టిడ్కో ఇళ్లు టీడీపీ ప్రకటిస్తే జగన్ సర్కార్ వాటిని 2,61,000 కు కుదించింది. వాటిలో మేమే ఎక్కువ భాగం పూర్తి చేశాం. జగన్ ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 15వ పంచవార్షిక నిధులన్నీ మళ్లించేశారు. 2019లో రూ.5,300 కోట్లు ఏషియన్ బ్యాంకులో లోన్ మంజూరు చేయిస్తే, జగన్ నిర్లక్ష్యం వల్ల అవి ఆగిపోయాయి. స్వచ్ఛభారత్, అమృత్ పథకాల నిధులు సైతం వెనక్కిపోయాయి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిచేస్తోంది. ఏపీలో రూ.1,300 కోట్ల నిధులు స్థానిక సంస్థలకి రిలీజ్ చేస్తామని" చెప్పారు.


# జగన్ మానసిక స్థితి బాగోలేదు..

**- ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విసుర్లు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2.0 అంటూ ఊహల్లో విహరిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సెటైర్లు గుప్పించారు. జగన్ మానసిక సమస్యతో బాధపడుతున్నారని విమర్శించారు. విశాఖపట్నంలోని బీజేపీ కార్యాలయంలో విష్ణుకుమార్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మీడియాతో మాట్లాడుతూ...వైఎస్ జగన్ వైసీపీకి , అధ్యక్షులుగా ఉన్నంతకాలం కూటమికి భయం లేదని విష్ణుకుమార్ రాజు అన్నారు. కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఏపీలో జగన్, ఉన్నంతవరకు.. ఇక్కడ కూటమికి, అక్కడ బీజేపీకి ఎలాంటి ఢోకా లేదని చెప్పారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మాటలు సినిమాల్లో సరిపోతాయని.. నిజ జీవితంలో ఇలాంటి మాటలు సూట్ కావని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే మంత్రులను కూటమి పార్టీల్లోకి ఎప్పుడూ తీసుకోమని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం.. రిషికొండ ప్యాలెస్‌లో ఒక హైకోర్టు బెంచ్ పెడితే మంచిదని సలహా ఇచ్చారు. భవిష్యత్తులో కూటమికి విజయాలే వస్తాయని.. వైసీపీ ఇంకా అపజేయాలను మూటగట్టుకుంటుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విమర్శించారు.

# శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్



**తిరుమల, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున స్వామివారి సుప్రభాత సేవలో ఆమె పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కాగా శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చే టీటీడీ జలాశయాల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. గత పాలకుల నిర్లక్ష్య ధోరణి కారణంగా లీకేజీలు, పగుళ్లు, తుప్పుపట్టిన గేట్లతో డ్యాముల పరిస్థితి ఆందోళన రేపుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వచ్చిన అధికారులు డ్యాముల భద్రతపై ప్రత్యేక దృష్టిసారించారు. డ్యాముల నిర్వహణలో పూర్తి పరిజ్ఞానం ఉన్న అధికారులు టీటీడీలో లేకపోవడంతో వాటి మరమ్మతుల కోసం కేంద్ర జల సంఘాన్ని టీటీడీ సంప్రదించింది. భక్తులకు నీటి అవసరాలను తీర్చేందుకు తిరుమలలో మొత్తం ఐదు డ్యాములున్నాయి. 1960 వరకు చిన్నపాటి చెరువులు, గుంతలపై ఆధారపడే టీటీడీ తొలిసారిగా 1963లో గోగర్భం డ్యామును, 1983లో పాపవినాశనం డ్యామును నిర్మించింది. ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ.. నీటి కొరత ఏర్పడుతున్న క్రమంలో 2002లో ఆకాశగంగ, 2011లో జంట ప్రాజెక్టులుగా పిలిచే కుమారధార, పసుపుధార డ్యాములను నిర్మించారు. వీటి మొత్తం నిల్వ సామర్థ్యం 0.05407 టీఎంసీ (14,303 లక్షల గ్యాలన్లు)లు అయితే గోగర్భం డ్యాము నిర్మించి 62 ఏళ్లు, పాపవినాశనం నిర్మించి 42 ఏళ్లు, ఆకాశగంగ డ్యాం నిర్మించి దాదాపు 23 ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో చాలా వరకు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వాటిని సమర్థంగా నిర్వహించేందుకు అనుభవం కలిగిన నీటి పారుదల శాఖ సహకారం తీసుకోవాలని టీటీడీ నిర్ణయించింది. టీటీడీ కోరిన మేరకు కేంద్ర జలసంఘం డ్యాం భద్రత విభాగం డైరెక్టర్‌తో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తిరుమలలోని జలాశయాలను కొద్ది నెలల క్రితం గోగర్భం, ఆకాశగంగ, పాపవినాశనం డ్యాముల్లో లీకేజీలతో పాటు పాడైన గేట్లను పరిశీలించారు. వాటి స్థానంలో నూతన గేట్లు, పటిష్టమైన ఆనకట్ట ఏర్పాటు చేయాలని ఈ బృందం టీటీడీకి ఇప్పటికే నివేదిక సమర్పించింది. ఇక.. కుమారధార, పసుపుధార డ్యాముల్లోనూ టెక్నాలజీకి సంబంధించి పలు యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించింది.

# ఏపీలో మరో దారుణం..

**- ఏడో తరగతి విద్యార్థినిపై.. బాబోయ్..**



**నెల్లూరు, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం ఘటన వెలుగు చూసిన గంటల వ్యవధిలోనే మరో దారుణం వెలుగు చూసింది. నెల్లూరులోని ఓ శిశుమందిర్‌లో ఏడో తరగతి చిన్నారిపై వ్యాన్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. రోజూ చిన్నారిని బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడికి ఒడికట్టాడు కామాంధుడు. ఎవరికైనా చెప్తే చంపేస్తానంటూ బెదిరించేవాడు. విద్యార్థిని కడుపునొప్పితో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు ప్రశ్నించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వ్యాన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలంటూ బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఇదే పాఠశాలలో గతంలోనూ పలువురు విద్యార్థినిలు లైంగిక వేధింపులకు గురయ్యారని ఆరోపణలు వస్తున్నాయి. వరస సంఘటనలతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇంజినీరింగ్ విద్యార్థినిపై..**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో ఇంజనీరింగ్ విద్యార్థిపై అత్యాచారం జరిగిన సంగతి తెలిసిందే. పరిటాలలో పెయింటింగ్ పనిచేస్తున్న షేక్ హుస్సేన్ ప్రేమ పేరిట బీటెక్ విద్యార్థినిని లోబర్చుకున్నాడు. తన స్నేహితుడు సిద్దు ఉంటున్న రూమ్‌లో ఆమెను ఉంచి హుస్సేన్ బయటకు వెళ్లిపోయాడు. అతను బయటికి వెళ్లిపోయిన తర్వాత సిద్దు సదరు యువతిపై అత్యాచారం చేశాడు. అలాగే న్యూ ఫొటోలు తీసి అతని స్నేహితులకు చూపించాడు. ఆమెపై పలుమార్లు బెదిరింపులకు దిగాడు. సిద్దు వేధింపులు తాళలేక విద్యార్థిని కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనపై సీరియస్ అయిన పోలీసులు ఏ-1గా సిద్దు, ఏ-2గా హుస్సేన్, ఏ-3గా ప్రభుదాస్ పేర్కొంటూ కేసు నమోదు చేశారు. నిందితుడు సిద్దుని అదుపులోకి తీసుకున్నారు.

# స్వయం పరిపాలనకు ఆ గ్రామమే నిదర్శనం

**: డిప్యూటీ సీఎం ప్రశంసలు..**



**పశ్చిమ గోదావరి జిల్లా, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** వైసీపీ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు కేటాయించకుండా అప్పటి జగన్ మోహన్ రెడ్డి సర్కార్ దారి మళ్లించిందని ఆయన మండిపడ్డారు. గ్రామస్థాయి సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించుకోవడం స్థానిక స్వయం పరిపాలనకు నిదర్శమని పవన్ చెప్పుకొచ్చారు. కానీ గత ఐదేళ్ల కాలంలో పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని పవన్ ఆగ్రహించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ, నిర్ణయాధికారం కల్పించిందని చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు నిధులు విడుదల చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పశ్చిమ గోదావరి జిల్లా విస్సా కోడేరు గ్రామం ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన రూ.10 లక్షలతో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీనే పరిష్కారం చూపిందని పవన్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులతో రెండు ఫిల్టర్ బెడ్లు, నిరుపయోగంగా ఉన్న నీటిశుద్ధి కేంద్రాన్ని గ్రామస్థులే మరమ్మతు చేసుకున్నారని, అలాగే నూతన పైప్ లైన్లు వేయడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కారం చూపుకున్నారని ప్రశంసించారు. గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన విస్సా కోడేరు పంచాయతీని, గ్రామ ప్రజలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పవన్ చెప్పారు. అలాగే ఈ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖ అధికారులకు ప్రత్యేక అభినందనలు చెబుతున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలియజేశారు.

# వైఎస్సార్‌సీపీకి షాకులు మీద షాకులు

**గుంటూరు, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల్లో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్థానిక సంస్థలు నడిపే పరిస్థితి లేకపోవడంతో ఆయా చోట్ల వైఎస్సార్‌సీపీకి షాకులు తప్పడం లేదు. తాజాగా గుంటూరు మేయర్ పీఠంపై కూటమి ప్రభుత్వం కన్నేసింది. కూటమి మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్రను ఖరారు చేశారు. కార్పొరేటర్ల సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ మేరకు ఖరారు చేశారు. దీనికి కూటమి కార్పొరేటర్‌లు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గల్లా మాదవి, నసీర్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా తదితరులు హాజరయ్యారు. ప్రస్తుతం కార్పొరేషన్ టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా కోవెలమూడి ఉన్నారు. మార్చి 17తో మేయర్ పదవి కాలం నాలుగేళ్లు పూర్తి అవుతుంది. మార్చి 18 న ప్రస్తుత మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు కూటమి సిద్ధమవుతోంది. గతంలో అధికారంలో ఉండగా ఏకపక్షంగా స్థానిక సంస్థల్ని గెల్చుకున్న వైఎస్సార్‌సీపీకి ఇప్పుడు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు వరుస షాకులిస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా గుంటూరు నగర పాలక సంస్థలోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. గుంటూరు నగరపాలక సంస్థలో వైఎస్సార్‌సీపీ ఆధిపత్యానికి తాజాగా గండి పడింది. మొత్తం 56 మంది కార్పొరేటర్లు ఉన్న కౌన్సిల్లో 34 మంది టీడీపీ నేతృత్వంలోని కూటమికి మద్దతు పలికారు. దీంతో మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆధ్వర్యంలోని వైసీపీ కౌన్సిల్ కు కౌంట్ డౌన్ మొదలైంది. తాజాగా జరిగిన స్టాండింగ్ కౌన్సిళ్ల ఎన్నికల్లో ఆరుగురు సభ్యుల్ని గెలిపించుకోవడంలో సక్సెస్ అయిన కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు అవిశ్వాసానికి సిద్ధమవుతున్నాయి.

# దస్తగిరి ఫిర్యాదు కేసుపై విమర్శలకు తలెత్తిన విచారణ

**కడప, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** వైఎస్ వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి ఫిర్యాదు కేసుపై విచారణ విమర్శలకు దారితీసింది. దస్తగిరి ఫిర్యాదు మేరకు వివేకా హత్యకేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డిని పోలీస్ అధికారులు అరగంట పాటు విచారించి బయటికి పంపడంపై విమర్శలు వస్తున్నాయి. మేము చెప్పినట్లు విని అప్రూవర్‌గా లేకుండా డ్రాఫ్ అయితే రూ. 20 కోట్లు ఇస్తామని, వినకపోతే చంపుతామని జైల్లో చైతన్య రెడ్డి బెదిరించినట్లు దస్తగిరి ఫిర్యాదు చేశాడు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ మారిన డ్రైవర్ దస్తగిరిని జైలులో బెదిరించిన ఘటనపై వివేకా హత్యకేసు 5వ నిందితుడు దేవిరెడ్డి శివశంకరరెడ్డి కుమారుడు డాక్టర్ చైత న్యరెడ్డి విచారణ 30 నిమిషాల్లో ముగియడం చర్చనీయాంశమైంది. 'వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారి మా రాజకీయ జీవితాన్ని నాశనం చేశావు. నీ వల్ల మా నాన్న శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి జైలుకెళ్లారు. ఎంపీ అవినాశ్‌రెడ్డి ఇబ్బందిపడుతున్నారు. మర్యాదగా మా మాటలు వింటే బాగుపడతావు. మేం చెప్పినట్లు చేస్తే రూ.20 కోట్లు అడ్వాన్సు ఇస్తాం. మీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం. ఇప్పటికే వివేకా మాజీ పీఏ కృష్ణారెడ్డి సహకరిస్తున్నారు. నీవు అలాగే సహకరించు. లేదంటే నిన్ను నరికేస్తాం' అంటూ కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తనను బెదిరించారని దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ వ్యవహారంపై రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారి రాహుల్ శ్రీరామ కడప సెంట్రల్ జైలులో విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం దస్తగిరిని మూడు గంటల పాటు విచారించిన ఆయన శనివారం డాక్టర్ చైతన్యరెడ్డిని విచారణకు పిలిచారు. అయితే, ఉదయం 11.30 గంటలకు వచ్చిన చైతన్యరెడ్డి కేవలం 30 నిమిషాల్లోనే బయటకు వెళ్లిపోయారు. ఇది తీవ్ర విమర్శలకు దారి తీసింది. 20 కోట్ల డీల్‌ను విచారణాధికారులు 30 నిమిషాల్లోనే ముగించారంటూ చర్చ నడుస్తోంది. మరోసారి విచారణకు రమ్మన్నారా? లేక విచారణ పూర్తి చేసి పంపించారా? అన్నది తెలియాల్సి ఉంది. మధ్యాహ్న భోజనం అనంతరం జైలర్ ప్రకాశ్‌ను రాహుల్ శ్రీరామ విచారించారు. దాదాపు మూడేళ్ల పాటు కడప జైలు సూపరింటెండెంట్‌గా ప్రకాశ్ పనిచేశారు. గత ఏడాది ఆగస్టు వరకు ఆయన ఇక్కడే కొనసాగారు. దస్తగిరి ఫిర్యాదు మేరకు ఈ కేసులో ప్రకాశ్‌ను ఏ2గా పేర్కొన్నారు. విచారణాధికారి రాహుల్‌ను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో సంప్రదించగా 'విచారణ ఇంకా పూర్తి కాలేదు. ఎన్నిరోజులు జరుగుతుందో తెలియదు. పూర్తయిన తర్వాత మీడియాకు చెబుతాం' అన్నారు.

## స్నేహితులతో ఆడుతూ.. పాడుతూ..

**కర్నూలు జిల్లా , ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** కోసిగిలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నివసిస్తున్న వీరేష్ అనే యువకుడు కర్నూలు జిల్లా, ఆదోని మండలం, కుప్పగల్లులో తన బంధువుల పెళ్లికి కుటుంబసభ్యులతో వెళ్లాడు. రాత్రి పెళ్లి ఊరేగింపు సమయంలో వీరేష్ డీజే పాటలకు స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేసాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో అందరూ ఆందోళన చెందారు. వీరేష్ మాట్లాడలేకపోవడంతో వెంటనే ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటి వరకు స్నేహితుల తో ఆడుతూ.. పాడుతూ.. ఉత్సాహంగా గడిపిన యువకుడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఏం జరిగిందో అర్థమయ్యేలోపే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన కర్నూలు జిల్లా, ఆదోని మండలం, కుప్పగల్లులో జరిగింది. వీరేష్ అనే యువకుడు బంధువుల పెళ్లి వేడుకలో డ్యాన్స్ చేస్తూ కిందపడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లారు. డ్యాన్స్ చేస్తున్నప్పుడు గుండెపోటు రావడంతోనే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) : మోస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. నగరంలోని నిఖిల్ సాయి హోటల్ లో పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకున్నారు. ఆనాటి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకుని వేడుక నిర్వహించుకుని, చదువు చెప్పిన విద్యార్థులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వల్లనే తాము ఉన్నత స్థాయిలో ఉన్నామని, తమ ఎదుగుదలకు కారణమని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, గణేష్, లక్ష్మణ్. మొగులయ్య, శంకర్ గౌడ్, వెంకటరెడ్డి, రవీందర్, స్వప్న, సుధాకర్ రెడ్డి, కవిత, సంగీత పాల్గొన్నారు.

ఆలయానికి

## పూర్వ వైభవం తీసుకొస్తా..

- ఎమ్మెల్యే జారే





దమ్మపేట, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్): మండల పరిధిలోని గురవాయిగూడెం గ్రామ సమీపంలో ఉన్న పురాతన కాకతీయుల కాలంనాటి శ్రీ శంకరగిరి దుర్గేశ్వర స్వామి (దుర్గమ్మ గట్టు) ఆలయాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం సందర్శించారు. గ్రామ పెద్దల సహకారంతో ఆలయ సంస్కృతులను విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోని ఆలయ చరిత్రను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## చెక్ డ్యామ్ ధ్వంసం, ఆక్రమణ

- అవస్థలు పడుతున్న రైతులు



భీమదేవరపల్లి ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్): వర్షాకాలంలో నీటి నిల్వ కోసం నిర్మించిన చెక్ డ్యామ్ ను ఓ వ్యక్తి ధ్వంసం చేసి ఆక్రమించాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి తండా శివారులో భూగర్భ జలాలను మెరుగుపరిచేందుకు చెక్ డ్యామ్ నిర్మించారు. చెక్ డ్యామ్ మీదుగా రైతులు, వ్యవసాయ కూలీలు పొలాలకు వెళ్లేవారు. దానిని తొలగించి కొత్తపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి అక్రమించుకున్నాడు. చెక్ డ్యామ్ లో నీళ్లు లేకుండా చేసి, దానిని కబ్జా చేశాడు. చెక్ డ్యామ్ తొలగించడంతో అటుగా వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో గుట్టలనుండి ప్రవహించే నీరు నిల్వ ఉండేందుకు అవకాశం లేకుండా పోయింది. చెక్ డ్యామ్ ద్వారా నీటి స్టోరేజ్ తో పాటు, వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు పెరగడంతో పాటు, వ్యవసాయ పొలాలకు నీరు అందేది. దీనిని తొలగించడంతో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని రైతులకు కోరుతున్నారు.

# పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి





- అదనపు డీసీపీ బస్వారెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్): పిల్లలకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాల్లో ప్రోత్సహించాలని అదనపు డీసీసీ బస్వారెడ్డి అన్నారు. శివాని నాట్యాలయం 20 వార్షికోత్సవ వేడుకలు డ్యాన్స్ ఫెస్టివల్ పురస్కరించుకుని ఆదివారం జరిగిన కార్యక్రమానికి డీసీసీ బస్వారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెస్టివల్ కార్యక్రమాన్ని చూస్తే కన్నుల పండుగుగా ఉందన్నారు. ప్రస్తుతం కళలు అంతరించిపోతున్నసమయంలో చిన్నారులకు నాట్యం, భరతనాట్యం, కూచిపూడి లాంటివి శిక్షణ ఇస్తున్న శివాని నాట్యాలయం నిర్వాహకులు నవనీతకు, చిన్నారులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారిని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టాలన్నారు. చిన్నపిల్లలు మొక్క లాంటివారని ఎలా పెంచితే అలా పెరుగుతారని అన్నారు. పిల్లలను చిన్నప్పుడు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలకు ప్రోత్సహిస్తే వారు మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. మరో అతిథి విజయానంద్ మాట్లాడుతూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన శివాని నాట్యమండలి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు నాట్యం నేర్పడంతో వారి తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లిబర్టి పాఠశాల చైర్మన్ గోవర్ధన్, తదితరులున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- తీవ్ర ఆందోళనలో ప్రజలు
- బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డి



చేవెళ్ల, ఫిబ్రవరి09(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలమవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని భారతీయ జనతా పార్టీ యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క మండలములో నే గత 18 నెలలలో 1,044 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ల కోసం దరఖాస్తులు అందగా, కేవలం 307 మాత్రమే మంజూరయ్యాయి. 737 దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒక్క మండలములో నే ఈ పరిస్థితి ఉంటే, మొత్తం అన్నీ మండలలో, జిల్లాలో, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటాయో ఊహించడం కష్టమే.తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పునాది అయిన వ్యవసాయం ఇలాంటి నిర్లక్ష్యంతో ఎలా నిలబడగలదు? వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమవడం రైతుల జీవితాల్లో తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఇది ఒకటే విభాగంలో విఫలం కాదు. వ్యవసాయం కాకుండా ఇతర రంగాల్లో కూడా పెండింగ్ పనులు మరియు పనితీరులో లోపాలు ఎక్కువగా ఉన్నాయి. ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమ రంగాలలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుండా నిలిచిపోయింది అని డాక్టర్ వైభవ్ రెడ్డి గారు అన్నారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, మరియు ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.దీనికి తోడు, దరాణి పోర్టల్ విఫలం కావడం వల్ల రైతులు మరియు భూ యజమానులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ పోర్టల్ భూ రిజిస్ట్రేషన్ మరియు రెవెన్యూ నిర్వహణను సరళతరం చేస్తామని ప్రభుత్వం చెప్పినా, అది చిత్తుగా విఫలమైంది. సాంకేతిక లోపాలు, పరిష్కారం కాని వివాదాలు, మరియు ఆలస్యాల కారణంగా రైతులు తమ భూములపై హక్కులను పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతులకు ఈ వ్యవస్థ అదనపు భారాన్ని కలిగిస్తోంది. రెండు సంవత్సరాలు కావస్తున్నా, దీనికి తగిన పరిష్కారం లేకపోవడం ఏ రకమైన పరిపాలన,తెలంగాణ ప్రజలు ఇప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు: ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది? ఈ సమస్యలను పరిష్కరించడంలో నైపుణ్యం లేదా బాధ్యత ఎందుకు చూపడం లేదు? ప్రభుత్వం వెంటనే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లను మాత్రమే కాకుండా అన్ని రంగాలలో పెండింగ్ పనులను ప్రాధాన్యతగా తీసుకోవాలి. దరాణి పోర్టల్ కారణంగా వచ్చిన సంక్షోభానికి తక్షణ పరిష్కారం చూపాలి. ఎంత కాలం సరిపోతుంది. తెలంగాణ ప్రజలు ఉత్తమ పాలనను నిజమైన చర్యలను అర్హులుగా ఎదురుచూస్తున్నారన్నారు.

# వైభవంగా అక్షరాలతో వార్షికోత్సవం

- కథల, కవితల విజేతలకు పురస్కారాల ప్రదానం
- విజేతల రచనల సంపుటి ఆవిష్కరణ




ఖమ్మం, ఫిబ్రవరి09( నినాదం న్యూస్): ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాలతోవ సాహితీ సంస్థ ఏడవ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్‌హాల్‌లో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కథల, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని రిటైర్డ్ హెచ్ఎం, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, స్పర్శ సామాజిక అధ్యయన కేంద్రం ఛైర్మన్ స్పర్శ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సభలో పరిశ పుల్లయ్య, భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో మార్పులను గమనిస్తూ పీడితుల పక్షాన నిలిచే కవిత్వాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ పరిశీలనను పెంపొందించే రచనలు రావాలన్నారు. సామాన్యుల పక్షాన కవిత్వ నిలవాలన్నారు. సమాజహితాన్ని కోరుతూ సాహిత్య సేవ చేస్తున్న అక్షరాల తోవ సాహిత్య సంస్థను అభినందించారు. జెవివి రాష్ట్ర నాయకులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్‌ను బలపరుస్తూ కవిత్వం రావాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని బలపరచాలన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సైదులు ఐనాల మాట్లాడుతూ నేర్చుకోవడం, నేర్పడం కవులు చేయాలన్నారు. కవులను ప్రోత్సహిస్తూ ఏడేళ్లుగా అక్షరాల తోవ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాళ్లూరి లక్ష్మీ, ప్రముఖ రచయిత, గాయకుడు యోచన మాట్లాడుతూ అక్షరాలతోవ సాహిత్య సేవను విశ్లేషిస్తూ అభినందించారు. ప్రముఖ సినీ దర్శకులు కొత్తపల్లి శేషు తన ప్రసంగంతో సభను అలరించారు. తెలుగు భాషా గొప్పతనం, అక్షరాల తోవ సాహిత్య సేవను కొనియాడుతూ వినిపించిన కవిత అందరినీ ఆకట్టుకుంది. విజేతల కథల, కవితలతో రూపొందిన పుస్తకాన్ని రాచమళ్ల ఉపేందర్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అక్షరాల తోవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావును సన్మానించారు.రెండు తెలుగు రాష్ట్రాల లోనుండి వచ్చిన కథ కవిత విజేతలు స్పందన సభికులను ఆకట్టుకుంది.. అనంతరం కథల, కవితల విజేతలకు పురస్కారం అందచేశారు. ప్రముఖ గాయకులు పాగి వెంకన్న, సత్యానందం, రేళ్ల శ్రీనివాస్, పొట్టేటి వెంకట్రామయ్య, సీత్లానాయక్ గీతాలు అందిరనీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, ప్రముఖ కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, ఇబ్రహీం నిర్గుణ్, పెద్దోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన కాదు.. కుట్రల గణన



ఖమ్మం, ఫిబ్రవరి09(నినాదం న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎలాగైతే ప్రజలకు మోసం చేసిందో, సమగ్ర కుటుంబ బీసీ కుల గణన విషయంలోనూ అలానే మోసం చేసిందనీ ప్రజలను నమ్మించి గొంతు కోసిందని అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉన్నదని ఈ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుడు మాట దేవుడెరుగు పూర్తిగా అన్యాయం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని తెలిపారు, గతంలో 51శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ముస్లిం బీసీలుగా రిపోర్టులో చేర్చడం బీసీల జనాభా పెరిగిందని చెప్పే ప్రయత్నమే తప్ప మరోటి కాదు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అంటే బీసీలకు హక్కుగా రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలను అందకుండా చేయడమే అవుతుందని రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంలో మరో వైఫల్యం కూడా స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలని తెరపైకి తీసుకొచ్చింది. కాబట్టి భవిష్యత్తులో వారికి ఏ క్యాటగిరీలో రిజర్వేషన్లు ఇస్తుందో రేవంత్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ప్రవేశపెట్టిన కుల నివేదికతో బండారం బయటపడిందనీ టిడిపి శ్రేణులు మండిపడ్డాయి,ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ ఆమోదించి సంతకం చేయకుండా వర్గీకరణ చేసామని చెప్పుకోవటం ఎస్సీ లను మోసగించటం కాదా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని, ఏపీలో మా ప్రభుత్వం మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెనుకబడిన కులాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసారని వారిని చూసి నేర్చుకోవాలని మేము ఈ వేధికగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రిజర్వేషన్ ల విషయంలో గందరగోళం సృష్టించద్దని ప్రజలను మోసం చేయొద్దని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు, లేని పక్షంలో వెనుకబడిన వర్గాలను కలుపుకోని తెలుగుదేశం పార్టీ వారికి రావలసిన రిజర్వేషన్ కోటా వచ్చేవరకు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వేంకటేశ్వర రావు, సూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు



ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్): మండల పరిధిలోని సుద్ధరేవు గ్రామంలోని మణుగూరు ఏఈఓ కొమరం లక్ష్మణ్ రావు మాతృమూర్తి కొమరం ముత్యంబాయి అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదినకర్మలకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం రాఘవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొగ్గెల శ్రీను గారి తండ్రి రామయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య,కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, సీనియర్ నాయకులు హతహర్, శ్రీనాథ్, ఎస్కే ఖదీర్, పాయం సత్యనారాయణ, సుతారి కృష్ణ, నాగేష్, చంద్రం, భరత్,రవి, రాము, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఇనుముల ఇందు కుమార్, అశోక్, మహిళ నాయకురాలు మాజీ ఉపసర్పంచ్ కుర్రకమల, సునీత, పర్వీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెక్కల రామక్క దేవుడి జాతర పాటల సీడీ ఆవిష్కరణ



ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్): మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని పెద్దారు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క దేవుడి జాతర పాటల సీడీని మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంత్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకన్న,కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ చేసి కొబ్బరికాయలు కొట్టి ఊరు ఊరు గ్రామ గ్రామానికి రెక్కల రామక్క జాతర ప్రచార రథం ఆటోని పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు కొమరం సత్యనారాయణ, నడిమిగూడెం మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, రామ్మూర్తి, స్వామి, ముత్తయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్న లయన్ విజయానంద్



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) : లయన్స్ క్లబ్స్ ఎంపవర్ రీజియన్ 7 మీట్ లో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో లయన్ విజయానంద్ కు ఉత్తమ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అవార్డు అందుకున్నరు. నగర శివారులోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపోవర్ రీజియన్ 7 చైర్మన్ లయన్ అనిల్ పటేల్, ప్రత్యేక అతిథి లయన్ ప్రకాష్ రావులు అందచేశారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ అవార్డు రావడానికి మంచి కార్యక్రమాలు చేసి తనకు సహకరించిన వారి జోన్ లోని లయన్స్ క్లబ్బు ఇందూర్, కామారెడ్డి, కామారెడ్డి వివేకానంద, సదాశివనగర్ అధ్యక్షులు, సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

## ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ ప్రయోగ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. ఆదివారం ప్రయోగ పరీక్షలు జరుగుతున్న నవిపేట మోడల్ జూనియర్ కళాశాల, నవోదయ జూనియర్ కళాశాల, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెంజల్ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించారు. కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి పరిశీలించి సమీక్షించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్): మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఆదివారం మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు యువతలో స్నేహభావాలు పెంపొందడానికి ఉపయోగపడతాయని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఈ క్రీడలు సహకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ 3వ వార్డ్ మెంబర్ వగలబోయిన సతీష్, కమిటీ సభ్యులు తాళ్లపల్లి శేఖర్, నాగేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గజిబిజి గందరగోళం...

- రేషన్ కార్డుల కోసం దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్
- మరునాడే మీ సేవలో అప్లికేషన్లకు బ్రేక్...
- డీసీఎస్ఓలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ
- తీవ్ర నిరుత్సాహంలో దరఖాస్తుదారులు




**కోదాడ, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కొత్త రేషన్‌కార్డుల కోసం మీసేవలో దరఖాస్తులు స్వీకరించాలని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం అంతలోనే షాక్ ఇచ్చింది. ఆన్లైన్ ద్వారా నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పి ఎంతో ఆశతో మీ సేవ కేంద్రాలకు వెళ్లిన ప్రజ లకు ఊహించని ఝలక్ ఇచ్చింది. కానీ పౌరసర ఫరాల శాఖ వెబ్సైట్లో మాత్రం దరఖాస్తు అందుబా టులో లేదు అంటూ చూపిస్తుంది. నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు ఎట్టకేలకు ఆన్లైన్ ఎఫ్ ఎస్ సి లాగిన్ పునరుద్ధరణకు పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకో వాలని మీ సేవ కేంద్రాలకు పరిగెత్తిన ప్రజలకు నిరాశ ఎదురయింది. సివిల్ సప్లయ్ అధికారుల ఆదేశాలు శనివారం నుండి మీసేవ ద్వారా దరఖా స్తులు స్వీకరిస్తామని ప్రభుత్వం ఐటి 2/2196/2025 ద్వారా ప్రకటించింది.దీంతో కొత్త రేషన్ కార్డులు కావలసినవారు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధపడుతున్న తరుణంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు కొత్త రేషన్ కార్డులు మీసేవ కేంద్రాల ద్వారా తీసుకోవడం లేదని కిందిస్థాయి సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో మీ సేవ కేంద్రాల ద్వారా అప్లికేషన్ల స్వీకరణ ప్రక్రియ నిలిచిపోయింది.

**కార్డులు లేనివారిని గుర్తించిన అధికారులు..**
ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 మండలాలలో 10,07,011 కార్డులు ఉండగా 29,82,694 యూనిట్లకు గాను 19 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల కేటాయిస్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4,66,008 కార్డులు, సూర్యాపేటలో 3,24,172 కార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,831 కార్డులు ఉన్నాయి. గత నవంబర్లో చేపట్టిన ఇంటింటి సర్వేలో 27,753 కార్డులు లేని వారిగా గుర్తించారు. కాగా మండలానికి ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గత నెల జనవరి26న 7986 మందిని రేషన్ కార్డులకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4976 సూర్యాపేట జిల్లాలో 2100 భువనగిరి జిల్లాలో 910 కుటుంబాలను రేషన్ కార్డుల కోసం ఎంపిక చేశారు.

**వేలాదిమంది మీ సేవ కేంద్రాల వద్ద క్యూ...**
అరులైన పేదలందరికీ రేషన్ కార్డు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో పేదలో ఆశలు చిగురించాయి. రేషన్ కార్డుల జారీ విషయంపై సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు ప్రకటనలు చేశారు.చాలావర కు లబ్దిదారులు గతంలోనే ఆన్లైన్లో కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలనలో కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఇంటింటి కులగణన చేసిన సమయంలో కూడా రేషన్ కార్డు కావాలని నమోదు చేయించుకున్నారు. జనవరి 26న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన చేయడంతో పేదలు ఎంతో సంతోషపడ్డారు. చివరికి గ్రామంలో వార్డులో పది నుంచి 15 మందికి మాత్రమే రేషన్ కార్డు లబ్దిదారులుగా గుర్తించారు. దీనితో గ్రామ సభలలో తమ పేర్లు లేని వారు తిరిగి రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. చివరికి ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని మున్సిపాలిటీలో ఒక వార్డును యూనిట్ గా తీసుకొని నాలుగు సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటన చేశారు. ఆ సంక్షేమ పథకాలు అందించే లోపే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో అది కూడా నిలిచిపోయింది. దీంతో లబ్దిదారులు తీవ్ర నిరాశ నెలకొంది. తిరిగి మళ్లీ ప్రభుత్వం శుక్రవారం రేషన్ కార్డులు కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన జారీ చేసిన మరునాడే దరఖాస్తుల స్వీకరణకు బ్రేక్ వేయడంతో పేద ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ తీరుపై అసహనం...**
పనులు మానుకొని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు శనివారం పెద్ద ఎత్తున పేదలు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. తీరా సైట్ ఓపెన్ కాకపోవడంతో ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తు వెనుదిరిగారు. ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ నిలుపుదలకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణమా..? లేక ఆన్లైన్లో సాంకేతిక సమస్యా..? అనేది తెలియడం లేదు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ తీరు పట్ల పేద ప్రజల్లో గందరగోళం నెలకొంది.రేషన్ కార్డులో దరఖాస్తుల స్వీకరణ వెంటనే నిలుపుదల విషయం ఎందుకో తెలియడం లేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్నం. ప్రస్తుతం ఆన్లైన్ దరఖాస్తుల సైట్ నిలిచిపోయి ఉంది. ఈ మధ్యలో సైట్ ఓపెన్ అవుతుందో లేదో తెలియదు. ఈలోపు గ్రామపంచాయతీ నోటిఫికేషన్ వస్తే సైట్ ఓపెన్ అయ్యే అవకాశం ఉండదంటూ ఓ జిల్లా అధికారి నినాదంతో పేర్కొన్నారు .ప్రకటనలు చేసి ఎందుకు మా సమయం వృధా చేస్తారు, ఇచ్చే ఉద్దేశం లేనప్పుడు మాకు ఆశ కలిగించడం ఎందుకు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. గ్రామ సభలో తీసుకున్నారు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నరని ప్రభుత్వంపై మండిపడుతున్నారు

## వికసిత్ భారత్ లక్ష్యంతో వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిక



**నర్సంపేట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అనే లక్ష్యంతో పనిచేస్తున్న మోదీ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీజేపీ లో పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో చేరారు. భారతీయ జనతా పార్టీలో చేరిన వారిలో దేశాయిపల్లి గ్రామానికి చెందిన తుత్తురు విష్ణు, బుట్టి రాజు, పాశం రాజేందర్, తుత్తురు శ్రీకాంత్, తుత్తురు రాజు, తుత్తురు ప్రవీణ్,బుసారి నరేష్, పాశం శ్రీకాంత్ అను వీరిని భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం రాణా మాట్లాడుతూ దేశ ప్రధాని యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువభారత్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. యువతను రాజకీయాలలో ప్రోత్సహిస్తూ రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పని చేస్తున్న నరేంద్ర మోడీ వెంట యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం 21వ, 22 వ బూత్ ల అధ్యక్షులు పొగాకు విగ్నేష్ , పొగాకు దేవేందర్ , మహ్మదాపురం ముదిరాజ్ సంఘ డైరెక్టర్ తాడబోయిన రాజయ్య , కోటగిరి రాజ్ కుమార్ గారు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి



**నర్సంపేట, ఫిబ్రవరి 9 (నినాదం):** నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో ఆది వాసీల ఆరాధ్య దైవం కొము రం భీమ్ విగ్రహాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు మాట్లడుతూ పూర్వం ఆదివాసులు గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతం లో గూడాలలో నివాసం ఉంటూ అడవిలో దొరికే పండ్లు ఫలాలు తింటూ జీవనం గడిపేవాళ్ళన్నారు. అమరుడు కొముురం భీమ్ నాటి సమాజంతో పోరాడి జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో ఆదివాసీ గొండుల్లో చైతన్యం తీసుకొచ్చి తమ హక్కులకై పోరాడాడని కొనియాడారు. నియోజకవర్గంలోని అర్హులైన ఆదివాసీ గోండు లందరికీ ఇదిరమ్మ ఇండ్లతో పాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తామని మాదవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, నర్సంపేట, చెన్నా రావు పేట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్,భూక్యా గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఆదివాసీ గోండు నాయకులు తదిపరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**నర్సంపేట, ఫిబ్రవరి9(నినాదం ):** రైతులకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని 50% మందికి కూడా పూర్తి చేయలేదన్నారు.రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వేలకు తగ్గించారు..వాయిదాలతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారు.నేటికి రైతుభరోసా రైతుల ఖాతాల్లో జమ కాలేదని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 86,40,000 క్వింటాళ్ళ దాన్యానికి సంబందించిన 432 కోట్ల రూపాయల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు.ప్రైవేట్ మార్కెట్ లో 3000 రూపాయల వరకు దర ఉన్నా బోనస్ కోసం రైతులు ప్రభుత్వాన్ని నమ్మి దాన్యాన్ని విక్రయించారు.ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ జమచేయకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం దండగలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయారతో రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఈ హామీలను పూర్తి చేసి గ్రామాల్లోకి రావాలి..లేదంటే ప్రజాతిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు.బూటకపు 420 హామీలు,బోగస్ గా మారిన బోనస్ లను ప్రజలు గమనిస్తున్నారన్నారు.తక్షణమే పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను విడుదల చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ రక్షణ, మానసిక ఉల్లాసం



**నర్సంపేట, ఫిబ్రవరి 9(నినాదం ):** మార్షల్ ఆర్ట్ కరాటే విద్య నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణం లోని మార్షల్ ఆర్ట్ షొటకాన్ కరాటే పోటీ లకు ఎమ్మెల్యే మాదవరెడ్డి ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ స్థైర్యాన్ని పెంపందుతుందన్నారు. మార్షల్ ఆర్ట్ ఒక క్రీడా వంటిదని, తమ నుండి మరొకరు నేర్చుకొనే విదంగా కృషి చేయాలని సూచించారు. విజేతలు ఉన్నత స్థాయి పోటీ లలో పాల్గొనాలని, రన్నరపుగా ఉన్న వాళ్ళు మెరుగైన శిక్షణ పొందాలని సూచనలు చేశారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే దొంతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ మాస్టర్ రచ్చ శ్రీనివాస్ ఎమ్మెల్యే మాదవరెడ్డిని శాలువ, బొకే తో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్, గండి గిరి గౌడ్,కొల్లూరి మధుకర్,భూక్యా గోపాల్ నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, దాసరి తిరుపతి రెడ్డి, దాసరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామి పూజకు హాజరైన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఫిబ్రవరి 9(నినాదం ):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామం లో గౌడ కులస్తుల ఆరాధ్య దేవుడయినా శ్రీ కంఠమేశ్వర స్వామి సూరమాంబ ఆలయం పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శ్రీ కంఠ మహేశ్వరుని ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఆ కంఠ మహేశ్వరుని ఆశీస్సులు గౌడ కులస్తులకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో వీరి వెంట మండ యాకయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కోటగుళ్లకు పర్యాటక శోభ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లకు పర్యాటక శోభ సంతరించుకుంది. కాకతీయుల కళాక్షేత్రమైన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో పాఠశాలల విద్యార్థుల సందడి నెలకొంది. పాఠశాలలకు ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వాహనాల్లో కోటగుళ్లకు తరలి వచ్చారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆలయ చరిత్ర, శిల్పసంపద విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మంగపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఎంఈఓ పి.మేనక ఉపాధ్యాయ బృందం వారి విద్యార్థులతో కలిసి కోట గుళ్ళను సందర్శించారు. ఆలయ ప్రత్యేకత, ప్రాచుర్యాన్ని విద్యార్థులకు వివరించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు రావడంతో కోటగుళ్ల ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.

## మరిపెడలో ఘనంగా కాటమయ్య పండుగ వేడుకలు

**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 09(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లోని కంఠ మహేశ్వరుని పండుగ వేడుకలను గౌడ కులస్తులందరూ ఘనంగా నిర్వహించుకున్నారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి కాటమయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంఠ మహేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ గౌడ కులస్తులపై ఉండాలని,కాటమయ్యను భక్తి శ్రద్ధలతో కొలుచుకోవడం వలన మరిపెడ మున్సిపాలిటీ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉంటుందన్నారు.గౌడ కులస్తులందరూ ప్రశాంత వాతావరణంలో పండగను నిర్వహించుకోవడం సంతోషదాయకమన్నారు.వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు గంధసిరి అంబరీష, కాలం రవీందర్ రెడ్డి,గంధసిరి బిక్షపతి,శ్రీపాల్ రెడ్డి,అలవల ప్రజాపతి,పొన్నం వినయ్,గుండాగాని వెంకన్న,గంధసిరి రామన్న,బోడ రమేష్ నాయక్,కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు ఇంకా తదితరులు పాల్గొన్నారు...



**కంఠ మహేశ్వరుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై సతీష్**
మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కాటమయ్య పండుగ వేడుకలకు మరిపెడ ఎస్సై సతీష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కాటమయ్యను దర్శించుకున్నారు.

## కుమ్మర్లను ఎస్టి జాబితాలోకి మార్చాలి



**కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** ఆర్థికంగా, విద్యారంగపరంగా వెనకబడ్డ కుమ్మరి కులాన్ని బిసి బి నుండి ఎస్టీ జాబితాలో కి మార్చాలని సూర్యాపేట జిల్లా కుమ్మరి (శాలివాహన) నాయకులు కొలిచలం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అయినా మాట్లాడుతూ.. 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కుమ్మరి కులాన్ని కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ పట్టించుకోకపోవడంతో సంచారం జాతలు గా నివసిస్తున్న కుమ్మరులు ఆర్థికపరంగా విద్యారంగపరంగా రాజకీయంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మట్టి నమ్ముకుని పనిచేస్తున్న కుమ్మరి కులాన్ని అవహేళన ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.కుమ్మరి వృత్తిని అవమానిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న కుమ్మర్లును కులం పేరుతో దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ కులాన్ని అవహేళన చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మట్టిని కుండగా మార్చే నైపుణ్యం కొన్ని వందల వేల క్రితమే నాగరికత నేర్పిన కులం కుమ్మరులదని, కొన్ని వందల వేల క్రితం మట్టికుండ లేనిదే మనుగడ లేదు అని గుర్తు చేశారు. అలాంటి గొప్ప సంస్కృతి కుమ్మరి సంస్కృతి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్థికంగా రాజకీయంగా విద్యారంగపరంగా వృత్తిపరంగా నష్టపోయిన కుమ్మరి కులం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సంచార జాతులుగా ఉన్న కుమ్మరలను ఎస్టీ జాబితాలోనికి మార్చాలని కోరారు.

## కాకతీయ హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





- విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన సన్మానం
- 1999 -2000 బ్యాచ్ విద్యార్థులతో పాఠశాలకు గుర్తింపు
- కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిర్నేని సుధాకర్ రావు

**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో 1999 -2000 ల సంవత్సరం లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఒకే వేదికపై 25 సంవత్సరాల తర్వాత కలుసుకొని సిల్వర్ జూబ్లీ సమావేశాన్ని ఏర్పరచుకున్నారు. ఈ అపూర్వ సమ్మేళనానికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా శాలువాలతో మెమొంటోలు బహుకరించి సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ ఆత్మీయ పలకరింపులతో కార్యక్రమాన్ని ప్రారంభించి అలనాటి చిలిపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందని వృత్తిరీత్యా ఎక్కడెక్కడో నివసిస్తూ తమ విలువైన సమయాన్ని కేటాయించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ, కాకతీయ విద్యా సంస్థలు స్థాపించినప్పటి నుండి ఎంతోమంది విద్యార్థులు ఇక్కడే చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కానీ 1999 - 2000 సంవత్సరానికి చెందిన ఈ బ్యాచ్ తో కాకతీయ విద్యాసంస్థల పేరు జిల్లాలు దాటి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని తెలియజేశారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రమేష్ రాజేందర్ దయాకర్ లక్ష్మణ్ కొండల్ రెడ్డి శ్రీనివాస్ సతీష్ తోపాటు విద్యార్థులు వంశీధర్ రావు పిన్ రెడ్డి భాస్కర్ రెడ్డి మధుకర్ సంధ్యా జ్యోతి లతా రజిత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఆదివారం రాత్రి మంత్రి సీతక్క సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జంపన్న వాగు స్నాన ఘట్టాలు పరిశీలించిన మంత్రి మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులతో సమావేశమ య్యారు. 12 నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం కోసం అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అమ్మవార్ల గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని అన్నారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## కంఠ మహేశ్వరుని చల్లని చూపులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కాటమయ్య పండుగ వేడుకలకు మరిపెడ ఎస్సై సతీష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కాటమయ్యను దర్శించుకున్నారు. కంఠమహే శ్వరుని చల్లని చూపులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, కాటమయ్య పండుగ వేడుకలను గౌడ కులస్తులందరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**మహాదేవ్‌పూర్, ఫిబ్రవరి 09, (నినాదం న్యూస్):** మహాదేవ్‌పూర్ గ్రామంలోని ఎర్ర చెరువులో హన్మకొండ జిల్లా హసన్‌పర్తికి చెందిన మేడం నాగేందర్ (46) అనే వ్యక్తి ప్రమాదవశాత్తునీటిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. తాగిన మైకంలో బహిర్భూమికి చెరువు సమీపంలోని వెళ్లిన నాగేందర్ ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడని ఆయన తెలిపారు. మృతుడి బార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 9( నినాదం న్యూస్ )** మండలంలోని పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద కొండూరు స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జులు సతీష్ గౌడ్ ఆవుల యేసు , , పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆకుల ఇంద్రసేన రెడ్డి ఈ కార్యక్రమానికి ఎన్నికల సమన్వయకర్త ఇన్చార్జిగా సందగాల్ల సతీష్ గౌడ్, అవులా యేసు పెద్ద కొండూరు మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి, పెద్ద కొండూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గూడూరు ధామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ బద్దం పండు రెడ్డి, పిన్నిటి సత్తి రెడ్డి, కె. వెంకట్ రెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, పోలాబోయేనా ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ/ నడిగూడెం ఫిబ్రవరి 9 ( నినాదం న్యూస్):** నడిగూడెం మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు నేలమర్రి వెంకటమ్మ భర్త నేలమర్రి ప్రసాద్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామాపురంలో నేలమర్రి ప్రసాద్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,గోసుల రాజేష్ మొక్కా బిక్షపతి,దేవభత్తిని రమేష్ ప్రసాద్,దున్నా శ్రీనివాస్,గుజ్జా అంజి,గడ్డం మల్లేష్ యాదవ్,వల్లెపు శ్రీనివాస్,భారీ వెంకన్న, లంజపల్లి సైదులు,కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధుసూదన్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జనవరి 9 (నినాదం న్యూస్):** మధుసూదన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో సుమారు 300 గజాలలో నిర్మించిన వార్డు కార్యాలయాన్ని మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు అప్పగించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేలు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్కాజ్గిరి ఉప కమిషనర్ తో మాట్లాడి తక్షణమే వార్డ్ కార్యాలయాన్ని మధుసూనగర్ కమ్యూనిటీ హాల్ కు అప్పగించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో ఎండోమెంట్ స్థలంలో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రత్యేక జీవో తీసుకోవచ్చు క్రమబద్ధీకరణ చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే మల్లికార్జున నగర్ లో యు ఎల్ సి లో నివాసం ఉంటున్న ప్రజలకు 118 జీవో ప్రకారం తమవద్దీకరణ చర్యలు చేపడతామరి తెలిపారు. అలాగే గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్యుబి నిర్మాణానికి చర్యలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మల్కాజ్గిరి లో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. వఫ్ బోర్డ్ బోర్డు సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించాలని తెలిపారు. మధుసూదన్ నగర్ కాలనీ తో తనకు 25 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను హామీలను క్రమం తప్పకుండా నెరవేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ



**మహేశ్వరం, ఫిబ్రవరి 9 ( నినాదం న్యూస్):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం స్వయంభూ శ్రీశ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు. కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. స్వామి వారి కళ్యాణం అనంతరం వారు స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, లక్ష్మీనృసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని కోరారు.

## సేవాలాల్ మహారాజ్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 9 ( నినాదం న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవంశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని గిరిజన ముఖ్య నాయకులు చర్చించడం జరిగింది. ఆదివారం కడ్తాల్ మండలంలో గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో గిరిజన సేవ లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్, గిరిజన సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ , నేనావత్ బిక్య నాయక్, సభావత్ బిచ్యానాయక్, మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి వేడుకలను. కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్యానాయక్ , హిరాసింగ్, జోహార్ లాల్, శంకర్ నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయం వద్ద నివాళులు



**కొడంగల్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కొడంగల్ మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన బస్తామొగులయ్య ఆదివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న అంబేద్కర్ సంఘాల నాయకులు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఒక ఉపాధ్యాయునిగా మాత్రమే కాకుండా సామాజిక స్పృహ కలిగిన పౌరునిగా అతని సేవలు చిరస్మరణీయని గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంకటయ్య, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్టీజ్‌తో జీవితం సక్సెస్

- అమృత్ రావు, భాస్కరానంద్



**కొడంగల్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** భారతదేశం లో తయారవుతున్న వెస్టీజ్ ప్రొడక్టు లు ఉపయోగించడం తో జీవితం సక్సెస్ చేసుకోవచ్చని వెస్టీజ్ నాయకులు అమృత్ రావు, భాస్కరానంద్ లు తెలిపారు.ఆదివారం రోజు యాలాల మండలం లోని జుంటుపల్లి రామాలయం హాలులో నిర్వహించిన వెస్టీజ్ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎలాంటి రసాయనాలు లేకుండా ప్రకృతిలో లభించే అనేక రకాల మూలికలతో అనేక రకాల ప్రొడక్టు లు తయారు చేయబడుతున్న ఏకైక సంస్థ వెస్టీజ్ అని అన్నారు.నిత్యవసరాలకు ఉపయోగించే వస్తువులు డైరెక్టు సెల్లింగ్ చేస్తూ, టీం వర్క్ చేసుకుంటే చాలు ఆరోగ్యం గా జీవిస్తూ, ఆర్థికంగా మంచి లాభాలు పొందవచ్చునని వివరించారు. ఇందులో ఏఒక్కరి ద్వారా ఏఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టించనవసరం లేదని, ఎలాంటి మోసాలకు తావులేదని వివరించారు.హోంకేర్, బ్యూటీ కేర్ తోపాటు దీర్ఘకాలిక రోగాల నిర్మూలనకు సంబంధించిన సప్లిమెంట్స్, వ్యవసాయంలోని అన్నిరకాల పంటలకు ఉపయోగపడే ఉత్పత్తులు ఉపయోగించి ఎంతోమంది రైతులు లాభసాటి వ్యవసాయాలు కొనసాగిస్తున్నట్లుగా పేర్కొన్నారు.వెస్టీజ్ లో టీంవర్క్ పెంచుకుని ఎంతోమంది యువతి యువకులు వేలు, లక్షల రూపాయలు గా నెలనెలా పొందుతూ, నిరుద్యోగ నిర్మూలన లో భాగస్వాములవుతున్నారంటే ఇదంతటికీ వెస్టీజ్ కారణమన్నారు. ఇప్పటికైనా ఎలాంటి సందేహం లేకుండా వెస్టీజ్ లో జాయిన్ అవ్వాలని, మీతోటి వారిని డైరెక్టు సెల్లింగ్ బిజినెస్ లోకి మార్చి, మీ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో యూనివర్సల్ డైరెక్టర్ కె.వెంకట్రాములు, క్రౌన్ డైరెక్టర్ బాలకృష్ణ, బిచ్చయ్య, ఎస్.వెంకటయ్య, మల్లేషం, అమృత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు పట్ల హర్షం



**అల్వాల్, జనవరి 9 (నినాదం న్యూస్):** దేశ రాజధానిలో 26 సంవత్సరముల తర్వాత బిజెపి విజయ దుందుభి మోగించిన పట్ల బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. న్యాయమైన పాలన కోసం సుస్థిర అభివృద్ధి జనుల కోసం భారతీయ జనతా పార్టీ పాటు పడుతుందని అందుకే ఢిల్లీ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నారని అల్వాల్ సర్కిల్ భారతీయ జనత పార్టీ శ్రేణులు సంబరాల లో మునిగి పండుగ వాతావరణం నెలకొల్పారు లోతుకుంట చౌరస్తా అల్వాల్ ఈ సేవ కూడలిలో పటాకులు కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో అత్యధిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక దేవాలయ ముఖ మంటపానికి భూమిపూజ

- ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం నేరేడ్ మెట్ వర సిద్ధి వినాయక దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని వరసిద్ధి వినాయక సాయిబాబా దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న ముఖ మండప కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భూమి పూజ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతములో ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ దేవాలయం విరాజిల్లుతున్నది. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాను అన్నారు. ఈ



కార్యక్రమంలో ముత్యాలరావు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు డిఎల్ఎన్ రెడ్డి, బి సుబ్బరాయుడు, పి వేలు, కొండల్ రావు, వెంకటేష్ యాదవ్, కామేష్,ఎం. ఆర్. రాజేశ్వర్, సోమా సుందర్, ఈశ్వర్,శాంతిరావ్, సూరి,జగన్ రెడ్డి, రాఘవన్, చెన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా మల్లిఖార్జున్ గుప్త

**మహేశ్వరం, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** పాతబస్తీ యాకుత్ పురా లో ఉన్న అతి ప్రాచీనమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మ శాఖ వారు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి శ్రీ కొండ్లె మల్లికార్జున్ గుప్త గారిని సింగిల్ ట్రస్టీ గా నియమించడమైనది ఆదివారం వారు ఆలయం చైర్మన్ గా బాధ్యతలు ఎమ్మెల్సీ శ్రీ బుగ్గారపు దయానంద్ గారిచే నియామక పత్రం తీసుకోవడమైనది ఈ సందర్భంగా వారిని హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబ్ లక్ష్మణ్ గుప్త, మాజీ అధ్యక్షులు కాసనకోట రాజశేఖర్ గుప్త, కాశెట్టి పాండు గుప్త, కూర జయరాములు గుప్త, మ్యాడం దయాకర్ గుప్త, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ కటకం శివకుమార్ లాల్ దర్వాజా గౌలిపుర



ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య శ్రీధర్ మల్లికార్జున మరియు బెజుగం చంద్రమోహన్ స్థానిక నాయకులు భక్తులు కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

- లేబర్ అడ్డాల దగ్గర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి



**చేవెళ్ల, ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2 లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభలను బి ఓ సి మండల అధ్యక్షుడు రామచందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని లేబర్ అడ్డాల దగ్గర మౌలిక వసతులు మంచినీటి సౌకర్యము మొబైల్ టాయిలెట్స్ 5 రూపాయలకే భోజనము ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా బిఓసి కార్మికులందరూ లేబర్ కార్డులను తప్పకుండా తీసుకోవాలని తెలిపారు అదేవిధంగా భవన నిర్మాణ రంగ కార్మికుల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిఓసి ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐటియుసిజిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి స్వామి బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్ శ్రీను ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల మరియు కార్మికులు పాల్గొన్నారు.

**భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం మండల నూతన కమిటీ..**

బిఓసి మండల అధ్యక్షుడిగా శ్రీను ఉపాధ్యక్షులుగా యాదగిరి, బాబు, హనుమంతు ప్రధాన కార్యదర్శిగా రామచందర్ ఉప ప్రధాన కార్యదర్శిగా శ్రీను కార్యవర్గ సభ్యులుగా అంజమ్మ సావిత్రి రామచంద్రయ్య కృష్ణ మురళి శ్రీకాంత్ సుగుణమ్మ మరియు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల బరిలో నిలిచేందుకు యువత సిద్ధం

- గ్రామాల్లో ప్రశ్నించే గొంతుగా యువత..!
- గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న రాజకీయ చైతన్యం
- నోటిఫికేషన్ వెలువడిన వెంటనే నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్న యువత




**కోదాడ /అనంతగిరి ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల పై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా.. ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అనంతగిరి మండల కేంద్రం,మండలంలోని అన్ని గ్రామాల్లోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలనే కుతూహలంతో ఉన్నారు. మండలంలోని ఖానాపురం, వాయిల సింగారం, వెంకట్రాంపురం, అమీనాబాద్ గ్రామాలలో యువత స్థానిక ఎన్నికలలో నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నమని నినాదంతో తెలిపారు. ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు. నోటిఫికేషన్ వెలువడినంకా.. తాము నమ్ముకున్న పార్టీల నుండి ఆశించిన విధంగా తమకు గుర్తింపు లభిస్తుందా.. లేదా అన్నది ప్రశ్నర్థకంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, అందులో మాజీ ప్రజా ప్రతినిధులు కూడ అధికంగా ఉండటం.. యువకులకు సీనియర్ నేతల నుండి పోటీ ఉండడంతో.. వారి ఆశలకు ప్రతిభందకంగా మారే అవకాశాలు లేక %శ్రీ%పోలేదు. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..? అన్నది తేలాలంటే స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై.. పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడితే కానీ తెలియని పరిస్థితి నెలకుంది. ఇది ఇలా ఉండగా.. కొంత మంది యువకులు తమకు అవకాశం ఇవ్వని యెడల రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశాలు లేక పోలేదు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటే.. ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే పరిస్థితి నెలకుంటుంది. అద్భుతమే జరిగితే యువ రెబల్స్ కూడ గెలిచిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. యువకులు పరిషత్ ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్.పీ.టీ.సీలకే కాకుండా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు యువత పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ సారి జరగబోయే.. పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ. ఆర్. ఎస్, బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువత కు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది.. అనేది ఆసక్తిగా మారింది.

## ఆర్.ఎం.పి క్లినిక్‌లపై దాడి

**అల్వాల్, జనవరి 9 (నినాదం న్యూస్):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారంలో డాగ్స్ కంట్రోల్ అధికారులు తనిఖీ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించి 28 రకాల మెడిసిన్ ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ మెడిసిన్ విలువ 30 వేల పైగా ఉంటుందని డాగ్స్ కంట్రోల్ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ మెడిసిన్ లో యాంటీ బయోటిక్స్ సరైడ్స్ తదితర మెడిసిన్ స్వాధీనం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామావత్ సాలి భాయి పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద వేములం భాయి తండా కు చెందిన రామావత్ కేశ్యానాయక్ భార్య గిరిజన నాయకురాలు సాలిబాయి పాత్ర చిరస్మరణీయమని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మైసిగండి తండా ఆవరణలో ఆమె ఆలయంలో ఆమె వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని కూతురు అల్లుళ్ల ఉపాధ్యాయులు లక్ష్మీబాయి సక్రు నాయక్, రామావత్ మోత్యానాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...రామావత్ సాలిభాయి పరిపూర్ణ నాయకురాని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆమె ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. ఆమె పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆమె ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమా నాయక్, అవ నగల్ రైస్‌మిల్, సభావత్ రూప్‌సింగ్ నాయక్, ఎల్ఐసి దెవలప్మెంట్ ఆఫీసర్ రామావత్ థావుర్యా నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ బంధువులు స్నేహితులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్‌మెట్‌లో బిజెపి కార్యకర్తల సంబురాలు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం నేరేడ్‌మెట్ చౌరస్తాలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య అద్వర్యంలో ఢిల్లీ లో బిజెపి ఘన విజయం సందర్భంగా సంబరాలు జరిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం క్రాకర్స్ పేల్చి స్వీట్స్ పంచడం జరిగింది. ఇదే విదంగా బౌషత్ లో తెలంగాణ లో బీజేపీకి పూర్తి సానుకుల వాతావరణం ఉంటుంది అని తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమములో అధ్యక్షుడు ఆదిత్య, ప్రసన్న, శర్మ, రాజిరెడ్డి, పరస్ జైన్, ఉత్తమ్ రెడ్డి, అకారం సాయి, ఆల్బర్ట్, రాజు, పర్వతాలు, వంశీ, హరీష్, దినేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అన్యాయాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

- చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పదివేల మందితో రేపు అనగా 10వ తేదీ న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్లోని కార్మికులకు, కర్షకులకు, పేద ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే బడ్జెట్ లో కేటాయింపులు చేస్తున్నారని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ నుంచి 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులు, ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు బిజెపి పార్లమెంట్ సభ్యులకు చిత్తశుద్ధి ఉంటే నరేంద్ర మోడీతో కొట్లాడి అధిక నిధులు తీసుకురావాలని లేనిపక్షంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన వారు అవుతారని అన్నారు రేపు జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులు కర్షకులు పేద ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కొందరు చేతగాని వాళ్లు చెప్పే మాటలు వారి అవివేకానికి నిదర్శనం

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్న కృష్ణా రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):** కొందరు చేతగాని వాళ్లు దద్దమ్మలు ఏమి పని లేని వాళ్ళు సమాజ జ్ఞానం లేని వాళ్ళు జిత్తులతో దుష్ప్రచారం చేస్తున్నారు నేను పోటీ నేను పోటీ నుండి తప్పుకుంటున్నాను నీకు చదువు ఉందా జ్ఞానం ఉందా గుంట నక్క వలె మోసంతో సాధిస్తాం అనుకుంటున్నావా అంజిరెడ్డి జాగ్రత్త అని హెచ్చరించిన చెన్న కృష్ణారెడ్డి ఏంఎల్సి చాలా పట్టుదల ఉన్న మనిషి జాగ్రత్త అని కృష్ణా రెడ్డి హిత బోధ చేశారు.నోరు జాగ్రత్త అంజి రెడ్డి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం ఏంమ్మెల్సీ చెన్న కృష్ణా రెడ్డి గారికి చెప్పే అర్హత స్థాయి నీకు ఉందా అంజి రెడ్డి నీకు డిపాజిట్ కూడా రాదని గ్రహించి మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిచే అభ్యర్థి ప్రొఫెసర్ చెన్న కృష్ణా రెడ్డి విత్ డ్రా అవుతాడు అంటూ పిచ్చి మాటలు చేయడం మానుకోఈ రాష్ట్రంలో చెన్న కృష్ణా రెడ్డి సార్ కి చెప్పే స్థాయి నాయకులు ఎవరికి లేరు ఎవరో చెప్తే చేసే స్థాయి సార్ ది కాదు అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిత్వం , స్పందించే గుణం కలిగిన వారు.100% గెలిచి యువతకి మేధావులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండే నాయకులు అలాంటిది ఎవరో చెప్తే విత్ డ్రా అవుతాడు అంటూ మాట్లాడడం నీ అవివేకం.నిదర్శనమని మండిపడ్డారు.

## దేశ అభివృద్ధిలో పట్టభద్రులది కీలక పాత్ర

- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్మా బలపరిచిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం లో ట్రస్మా సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు పట్టభద్రుల ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పట్ట భద్రులదని అటువంటి పట్టభద్రులు ఈరోజు పెడదారులు పట్టడానికి పాలకులే కారణమవుతున్నారని వారికి తగిన ప్రోత్సాహాలు కల్పించగా వారు పెడదారులు పడుతున్నారాని యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి వారికి ప్రైవేట్ రంగంలోనైనా ఉద్యోగాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కానీ ప్రభుత్వం పట్ట బద్రులను విస్మరించిందని అన్నారు తనను పట్ట బద్రుల ఎమ్మెల్సీ లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టబద్ధరులకు రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు ప్రజల కోసం ప్రజా సమస్యలపై పట్టబద్రుల సమస్యల కృషికై తాను పోటీలో ఉన్నానని సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నానని ఆలోచించండి ఆగం కాకండి అని అన్నారు ముఖ్యంగా నిన్న మొన్నటి వరకు కనిపించని ప్రతి ఒక్కరు ఈరోజు పట్టభద్రులకు ఇది చేస్తాం అది చేస్తున్నామని వస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని ఇప్పటికే ప్రభుత్వాల మాటలు నమ్మి పట్టబద్రులు మోసపోయారని అన్నారు ట్రస్మా అనే సంఘం స్థాపించి ఎంతోమందికి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్సీగా వచ్చి పట్టబద్రులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని శాసనమండలిలో కొట్లాడేందుకు మన బలం గళం కావాలని ఆ గలాన్ని బలాన్ని నేనవుతానని అన్నారు ఏ సమస్య వచ్చినా ముందు వరుసలో ఉండే వ్యక్తిని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు అన్ని ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి 10 లక్షల బీమా 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పై కొట్లాడుతున్నానని దానిని సాధించి తీరుతానని అన్నారు ఏ పార్టీ వాడు అని చూడకుండా ఎంతటి వాడు అనేది చూడండి అని అన్నారు సోమవారం నాడు బారి ర్యాలీతో వెళ్లి నామినేషన్ ని వెయ్యబోతున్నానని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన వారికే మద్దతు

### -టిపిటిఎల్ ప్రెసిడెంట్ రహమాన్



**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యలను పరిష్కరించే వారికే మా మద్దతు ఉంటుందని టిపిటిఎల్ఏ అధ్యక్షులు రహమాన్ అన్నారు. ఆదివారం జమ్మికుంటక ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వచ్చిన సందర్భంగా వారికి ప్రైవేటు ఉపాధ్యాయుల డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిలో భాగంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా, డబుల్ బెడ్ రూమ్ వసతి, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించాలని అటువంటి వారికే మా మద్దతు ఉంటుందని ప్రసన్న హరికృష్ణకు తెలిపారు.ఈ విషయాలను గమనించిన ప్రసన్న హరికృష్ణ సానుకూలంగా స్పందించి తనను గెలిపించినట్లయితే భవిష్యత్తులో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సతీష్, ప్రధాన కార్యదర్శి చల్లూరి సదయ్య , ట్రెజరర్ ఆకుల పద్మ , మీడియా కన్వీనర్ మహమ్మద్ అంకూస్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల డాక్టర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం



**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురంలో గల శ్రీ విద్యారణ్య ఆవాస గురుకుల విద్యాలయంలో ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వైద్య బృందం విద్యార్థులకు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.వైద్య బృందం విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థులు ఆరోగ్య రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఆవాస పాఠశాల సమితి అధ్యక్షులు ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చొరవతో వైద్య బృందం పాల్గొని విద్యార్థులకు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించినందుకు పాఠశాల తరఫున వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల్సాని సుధాకర్ రావు తెలిపారు.

## వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా కార్యదర్శిగా అంబాల రాజు




**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల రాజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ ఫౌండర్ /ఛైర్మెన్ డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హనుమకొండ రాధా గార్డెన్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ వినియోగ దారుడిని మేల్కొలిపే దిశగా పని చేయాలని, ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.

# పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిగా నరేందర్ రెడ్డి : ప్రణవ్

- మొదటి ప్రాధాన్యత ఓటులో 1 నెంబర్ వేయాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం
- విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తాం
- మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్లడం ఖాయం






**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి(ఆల్ ఫోర్స్) నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు.హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజురాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.42 నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు.విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, ,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మిద్దోడి రాజు.మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ,అఫ్సర్,ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై కృషి చేస్తా..నరేందర్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు.ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని,లైబ్రరీల విషయంలో ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గుర్తు ఒకటో నెంబర్ పై వేసి ఆశీర్వదించాలని కోరారు.

### హిందూ ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే

## చరిత్ర కేంద్ర సహాయ మంత్రి సంజయ్‌ది




**కరీంనగర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్ ):** హిందూ ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే చరిత్ర కేంద్రమంత్రి ,స్థానిక పార్లమెంట్ సభ్యులు, బండి సంజ య్ ది, ముస్లింల కు రిజర్వేషన్లు వద్దు అని చెప్పడానికి నువ్వు ఎవరు ఏం డి తాజ్, అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీలలో ముస్లింలను చేర్చవద్దంటూ అనడం సరి అయినది కాదు. మేము ఎప్పుడైనా బీసీలకు ప్రభుత్వాలు రిజర్వేషన్లు పెంచితే ఇంతెందుకు పెంచినారు అని ప్రశ్నించినామా అడ్డుకున్నామా నీవు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నుండి కేంద్ర మంత్రిగా ఎదిగినా కూడా ఇంకా నీ బుద్ధి ,ప్రవర్తన మారలేదు కుంభమేళాలో చాలామంది హిందూ భక్తులు తొక్కిసలాటలో చనిపోయి, గాయపడిన వారిని ముస్లింలు మసీదులకు తీసుకుపోయి అన్ని విధా లుగా ఆదుకొని, సౌక ర్యాలు కల్పించిన ఘనత ముస్లింలదిబండి సంజయ్ హిందూ, ముస్లింలను రెచ్చగొట్టి పబ్బం గడుపు కునే చరిత్ర నీది బండి సంజయ్ నీవు చేసిన అభివృద్ధి గురించి మా ట్లాడ కుండా మసీదులు తవ్వుతం , ముస్లింలకు రిజర్వేషన్ కల్పించవద్దు అని మాట్లాడుతావు ,ము స్లింలకు రిజర్వేషన్లు కల్పించన ఘనత కాంగ్రె స్ పార్టీది భారతదేశంలో 30% ముస్లింలు ఉన్నా రు. దీంట్లో 90% పేదలు ఉన్నారు మాకు ఎందుకు రిజర్వేషన్లు కల్పించవద్దు? డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇస్తే ,దొంగ లెక్కలు చూపించి దానిని నాలుగు శాతం చేసింద్రు ముస్లింలలో షేక్ ,మహమ్మద్ లాంటి కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు. సయ్యద్ ,పఠాన్ ,మొగల్స్ ,వారికి కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నా7ఈ కార్యక్రమంలో నాయకులు షహేన్షా కలియుముద్దీన్ షహేన్షా, అబ్దుల్ బారి, సిరాజ్, బషీర్, షబానా మహమ్మద్ ,అనీఫ్, ఇమ్రాన్, నుస్రత్, ఫిరోజ్ ,షాకీర్, సయ్యద్ అన్సర్, సయ్యద్ ఖలీల్, మహమ్మద్ కాజా ,అక్రమ్ ,జమీల్, జమాల్ ఖాన్, ముజాహిద్, ఖాజా ఖాన్ ,ఆరిఫ్ ఖాన్ ,లాయిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):** కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి తెలిపారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది.సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టబద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు.సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం.జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్.మంచిర్యాల జిల్లా కార్యదర్శి.రామడుగు లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి.ముడుపు ప్రభాకర్ రెడ్డి.హనుమకొండ జిల్లా కార్యదర్శి.కర్రే భిక్షపతి. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్.నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ పాల్గొన్నారు.

## ఘనంగా పారమిత ఎక్స్ ప్లోరిక స్కూల్ బిన్నువ వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):** స్థానిక జ్యోతినగర్ లోని పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షికోత్సవాలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో బిన్నువ అనే పేరుతొ ఘనంగా జరిగాయి. జీవితంలో ప్రతి దశలో మన ఆలోచనలు, అభిప్రాయాలు, ధృవీకరణలు మారిపోతుంటాయి. బాల్యంలో పల్లవించు ఆలోచనలు, యువవ యస్సులో ఏర్పడే కలలు, మధ్య వయస్సులో బాధ్యతలు, వృద్ధాప్యంలో ఉండే అంతర్గత శాంతి - అన్నీ మన ఆలోచనల పరిణామాన్ని నిరూపిస్తాయి. "బిన్నువ" కార్యక్రమం ఈ మార్పులను ప్రతిబింబించటానికి రూపొందించబ డింది.ఈ కార్యక్రమంలో భాగంగా మనిషి జీవితం యొక్క ప్రతి దశను ప్రతిబింబించేలా విద్యార్థులు సృజనాత్మక ప్రదర్శనలు, కళాత్మక నృత్యాలు, నాటకాలు,, శాస్త్రీయ సంగీత ప్రదర్శనల ద్వారా . తల్లిదండ్రులకు తెలియజేసారు .ఈ కార్యక్రమములో భాగంగా పాఠశాల చైర్మన్ డా .ఇ.ప్రసాద్ రావుగారు మాట్లాడుతూ,బిన్నువ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జీవితంలో ఆలోచనల మార్పు గురించి అవగాహన కల్పించడం, వారి భావోద్వేగాలను, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక మంచి వేదికను అందించడం పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం.విద్యార్థులలో ధృడమైన ఆలోచనా శక్తి, సానుకూల దృక్పథం, మరియు వ్యక్తిత్వ అభివృద్ధి చాల ముఖ్యము అని తెలిపారు .ఈ వార్షికోత్సవం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,రశ్మిత ,ప్రాచి ,అనుకర్ ,వినోద్ రావు, ,రమణ ,వియయం.ప్రసాద్ ,హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ఠ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. .

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** గత 40 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు సుదీర్ఘకాలం అనంతరం ఒకే వేదికపై కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రాఘవులు, విద్యాసాగర్, శంకరయ్య లను ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బాల్య మిత్రులు అలరించిన నృత్యాలు ఆటపాటలు ఆకట్టుకున్నాయి. 1983-84 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు.1983 84 బాల్య మిత్రుల సేవాసమితి స్థాపించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

## మార్నింగ్ వాక్‌లో వాకర్స్‌ను కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):** బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లు ఆదివారం కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి, జరగబోయే ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు ,ఉద్యోగ ఉపాధ్యాయులు నుండి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే వాళ్లు ఏమి చేయలేదనే భావన పట్టబద్రుల్లో, టీచర్స్ లో ఉందన్నారు. అధికారంలో లేకపోయినా ఇక్కడ పట్టభద్రుల, విద్యారంగా , ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం కొట్లాడింది బిజెపి యే అన్నారు.అందుకే పట్టభద్రులు టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పట్టభద్రులు టీచర్స్ బిజెపి పట్ల చూపుతున్న ఆదరణ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టభద్రులు, టీచర్స్ తమ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, వైద రామానుజన్ , బండ రమణారెడ్డి, పాదం శివరాజ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్



**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** సమగ్ర కులగణనలో బీసీ లు 46 శాతం ఉన్నట్టుగా సర్వే ఫలితాలు చూపటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కె వీరస్వామి గౌడ్ తెలిపారు. 2014 లో గత ప్రభుత్వం 52 శాతం ఉన్నట్టుగా అధికారికంగా ప్రకటించకున్న సర్వే రిపోర్ట్ గణంకాలు చెబుతుంటే 2024 లో 46 శాతం ఉన్నట్టు బీసీ జనాభాను తగ్గించి చూపటం బీసీ లను రాజకీయంగా అణిచివేయాలనే కుట్ర జరుగుతోందని గత పది సంవత్సరాల్లో బీసీ జనాభా దాదాపు 5 శాతం పెరిగిందని అగ్రకులాల జనాభా పెరుగకున్న 2 శాతం పెరిగినట్టుగా తప్పుడు సర్వేలు చూపి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి బీసీలను బలి పశువులను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హిందు బీసీలుగా ముస్లిం బీసీలుగా బీసీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకోవాలని ఏ మతంలో ఉన్న ఏ కులంలో ఉన్న బీసీలు బీసీలుగానే సర్వే రిపోర్ట్ ఉండాలని వీరస్వామిగౌడ్ రాష్ట ప్రభుత్వపై అగ్రహం వ్యక్తం చేశారు.అలాగే బీసీల్లో గౌడ ఈడిగ శ్రీశయన శెట్టిబలిజ ఉపకులలైన గౌడశెట్టి ఏనుగుటి పటం కులాల్లోని మొత్తం జనాభా దాదాపు 26 లక్షలు ఉంటే 16 లక్షలు ఉన్నట్టు సర్వే రిపోర్ట్ ప్రకటించటం విడ్డురంగా ఉందని ఆయన మండి పడ్డారు.ఒక్క గ్రేటర్ హైదరాబాద్ లోనే గౌడ జనాభా దాదాపు 5 లక్షల జనాభా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం రాహుల్ గాంధీ తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే విదంగా పోరాడుతుంటే తెలంగాణలో రెడ్ల నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అణిచి వేస్తోందని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి తప్పుడు రిపోర్ట్ ఇచ్చి అన్యాయం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎలక్షన్ ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి కాలయాపన చేసి రిజర్వేషన్ అమలుచేయకుండా హడావిడిగా అసెంబ్లీ ఆమోదం తెలిపి కేంద్రప్రభుత్వం మీద నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఈ కుట్రను బీసీలు పసిగట్టి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుటిల రాజకీయాలను ఎండగట్టాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయటానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి బంగ పాటు తప్పదని హెచ్చరించారు. ఈ పరిణామాలు చూస్తుంటే అగ్రవర్ణ పార్టీల చేతుల్లో అణిచి వేతకు గురవుతున్న బీసీలు రాజకీయంగా బీసీల నాయకత్వంలో కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఈ పదార్థాలను తేనెతో కలిపి
# అస్సలు తినకండి..



రుచిలో, పోషకాల్లో అద్భుతమైన పదార్థాల్లో తేనె ఒకటి. ఆరోగ్యానికి మంచిదని, బరువు తగ్గడంలో, జీర్ణక్రియలో అనేక విధాలా సాయపడుతుందని ఎక్కువ మందిని వాడుతుంటారు. అయితే, తేనెను ఈ పదార్థాలతో తింటే చాలా హానికరం. అవేంటో తెలుసుకుందాం.. తేనె శరీరానికి చాలా ప్రయోజనకరమైనది. ఆయుర్వేదంలో తేనెను ఔషధంగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలు ఉన్నాయి. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఎంజైములు, అమైనో ఆమ్లాలు పుష్కలంగా లభిస్తాయి. తేనెలోని సహజ చక్కెరలు డయాబెటిస్ ఉన్నవారికైతే ఒక రకంగా వరమే. ఇంకా ఆరోగ్యానికి మంచిదని, బరువు తగ్గడంలో, జీర్ణక్రియలో అనేక విధాలా సాయపడుతుందని రకరకాల పదార్థాలతో కలిపి తింటూ ఉంటూ ఉంటారు. కానీ తేనెతో పాటు ఈ పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరానికి హాని కలుగుతుందని మీకు తెలుసా? అయితే, తేనెతో ఏవి తినకూడదో తెలుసుకుందాం?

**తేనె, నెయ్యి :**
ఆయుర్వేదం ప్రకారం తేనెతో నెయ్యి తీసుకోవడం హానికరం అని నిరూపించబడింది. ఆయుర్వేదంలో తేనె అమృతం నుంచి తయారవుతుందని నమ్ముతారు. అయితే నెయ్యిలో కొవ్వు శాతం అధికంగా ఉంటుంది. తేనె చల్లదనాన్ని కలిగిస్తే నెయ్యికి వేడెక్కించే స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఈ రెండింటినీ కలపడం వల్ల క్లోస్ట్రిడియం బోటులినమ్ అనే బాక్టీరియా ఉత్పత్తి అవుతుంది. ఇది కడుపు నొప్పి, శ్వాసకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణమవుతుంది.

**తేనె, చక్కెర:**
చాలా మంది చక్కెరతో పాటు తేనెను తీసుకుంటారు. ఇలా చేయడం చాలా తప్పు. ఇకపై శుద్ధి చేసిన చక్కెర లేదా స్వీట్లతో తేనెను తినకుండా జాగ్రత్త తీసుకోండి. నిర్లక్ష్యం వహిస్తే శరీరంలో అదనపు చక్కెర పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది ఊబకాయం, గుండె జబ్బులు, మధుమేహం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. ఇదే కాకుండా తేనెను చేపలతో కూడా ఎప్పుడూ తినకూడదు. ఇది జీర్ణవ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేసి కడుపులో సమస్యలు తలెత్తేలా చేస్తుంది.

**తేనె, పుల్లని పండ్లు :**
వేడి తేనెతో పుల్లని పండ్లు కలిపి తింటే జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. ఇది కడుపు చికాకుకు కారణమవుతుంది. ఎల్లప్పుడూ స్వచ్ఛమైన తేనెనే వాడండి. అంతే తప్ప దానిని మరిగించి నీరు, టీ లేదా పాలతో ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకండి. తేనెను గాలి చొరబడని కంటైనర్‌లో చల్లని, పొడి ప్రదేశంలో నిల్వ చేయండి. ఎందుకంటే అధికంగా తీసుకోవడం కూడా శరీరానికి హానికరం.

## రాత్రి భోజనం ఆలస్యంగా తింటున్నారా..
# ఈ సమస్యలు తప్పవు

అవని





రాత్రి చాలా ఆలస్యంగా భోజనం చేయడం వల్ల అనేక శారీరక సమస్యలు వస్తాయి. కాబట్టి, సమయానికి రాత్రి భోజనం చేయడం చాలా ముఖ్యం. నేటి జీవనశైలిలో ప్రజలకు సరైన సమయంలో తినడానికి సమయం దొరకదు. చాలా మంది ఆలస్యంగా భోజనం చేస్తుంటారు. అయితే, రాత్రి సమయంలో ఆలస్యంగా భోజనం చేయడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. ఇది జీర్ణక్రియను చెడగొట్టడమే కాకుండా మానసిక స్థితి, నిద్రపై కూడా చెడు ప్రభావాన్ని చూపుతుంది. నిపుణుల ప్రకారం సాయంత్రం 5 నుండి 7 గంటల మధ్య రాత్రి భోజనం చేయడానికి ఉత్తమ సమయం. ఈ సమయంలో రాత్రి భోజనం చేయడం వల్ల జీర్ణక్రియ బలపడుతుంది. హార్మోన్ల ఉపశమనం కూడా మెరుగుపడుతుంది. రాత్రి భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 2-3 గంటల వ్యవధి ఉండేలా చూసుకోవాలి. ఇది జీర్ణక్రియకు తగినంత సమయం ఇస్తుంది. మీ శరీరం రాత్రంతా హాయిగా పని చేయగలదు. మీరు రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే జీర్ణక్రియ మందగించవచ్చు. మీకు కడుపు సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. సమయానికి రాత్రి భోజనం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సమయం లభిస్తుంది. మీరు రాత్రి ఆలస్యంగా భోజనం చేస్తే, మీ శరీరం ఆ సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయలేకపోతుంది, దీని వలన బరువు పెరిగే ప్రమాదం ఉంది. సరైన సమయంలో రాత్రి భోజనం చేయడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. మీరు రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య తగినంత సమయం ఉంచుకున్నపుడు, మీ నిద్ర మెరుగుపడుతుంది. ఆహారం జీర్ణం కావడం వల్ల, నిద్రలో ఎటువంటి ఆటంకం ఉండదు. మీరు గాఢ నిద్ర పొందుతారు. సరైన సమయంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారం తినడం వల్ల గుండె, కడుపు రెండింటికీ మేలు జరుగుతుంది. ఇది అసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలను నివారిస్తుంది.

## నేరుగా క్యాన్స్ నుంచి డ్రింక్ చేసే వారు తెలీక చేసే పొరపాటు ఇదే!



క్యాన్‌లను గోదాముల్లో నిల్వ చేసే సమయాల్లో వాటిపై రోగకారక సూక్ష్మక్రిములు చేరే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి క్యాన్‌ను బాగా శు భ్రపరిచాకే అందులోని పానీయాన్ని తాగాలని సూచిస్తున్నారు. నేరుగా క్యాన్స్ నుంచి డ్రింక్ చేసే వారు తెలీక చేసే పొరపాటు ఇదే! ఇంటర్నెట్ డెస్క్: క్యాన్ నుంచి నేరుగా కూల్ డ్రింక్ లేదా బీరును తాగడం సాధారణ విషయం. నిత్యం అనేక మంది ఇలానే చేస్తుంటారు. అయితే, ఇలా చేస్తే ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కూల్ డ్రింక్ లేదా బీర్ క్యాన్‌ల నిల్వ, రవాణా సందర్భంగా అవి కలుషితమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. వినియోగదారులకు పంపిణీ చేసేటప్పుడు కూడా వీటిని ఏ రకంగానూ శానిటైజ్ చేయరు ఇక గోదాముల్లో నిల్వ సందర్భంగా ఈ క్యాన్స్‌పై ఎలుకలు పాకే అవకాశం మెండుగా ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో క్యాన్‌పై ఎలుకల మతమూత్రాలు పడొచ్చు. దీంతో, ఈ క్యాన్స్ నుంచి నేరుగా పానియాలను తాగితే మాత్రం కచ్చితంగా లెప్టోస్పైరోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఈ వ్యాధుల బారిన పడితే తలనొప్పి, జ్వరం వంటి వాటితో పాటు కిడ్నీ, లివర్ వంటి కీలక అవయవాలు కూడా పాడయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మైక్రోప్లాస్టిక్స్‌తో మెదడుకు రక్త సరఫరాలో అడ్డంకులు.. కొత్త అధ్యయనంలో వెల్లడి ఇక క్యాన్‌ల లోపలి పొరల నుంచి పానియాల్లోకి బిస్ఫినాల్ ఏ వంటి కాంపౌండ్ లీకయ్యే ప్రమాదం ఉంది. ఇది శరీరంలో చేరితే హార్మోన్ల సమతౌల్యాన్ని దెబ్బతీయొచ్చు. ఇక క్యాన్‌లకు ఉండే పదునైన అంచుల ద్వారా పెదాలు, నోటిపై గాయాలు ఏర్పడి వాటి ద్వారా ఇన్‌ఫెక్షన్లు సోకచ్చు. ఇలాంటి సమస్యల బారిన పడకుండా ఉండాలంటే క్యాన్‌లో స్ట్రా వేసుకుని పానీయాన్ని తాగాలని నిపుణులు చెబుతున్నారు. లేదా పానీయాన్ని గ్లాసులో వంపుకుని తాగితే మరింత మంచిదని సూచిస్తున్నారు.

**అలర్ట్.. ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్టు అనుమానించాలి..** ఇక క్యాన్‌ల కారణంగా ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉండాలంటే వాటిని శుభ్రమైన వస్త్రం లేదా టిష్యూ లేదా యాంటీబాక్టీరియల్ వైప్స్‌తో తుడిచాకే వినియోగించాలి. లేదా నేరుగా పంపు కింద నీటి ధారలో కడిగినా ఇన్‌ఫెక్షన్ కారక క్రిములు చాలా వరకూ తొలగిపోతాయి. ఇక క్యాన్‌లు తెరిచే ముందు వాటిపై దుమ్ము ఉన్నదీ లేనిదీ చెక్ చేయాలి. క్యాన్ ఎక్కడైనా డ్యామేజ్ అయ్యిందో లేదో తనిఖీ చేశాకే తాగాలి. కలుషితం అయినట్టు ఏమాత్రం అనుమానం వచ్చినా క్యాన్‌ను పారేయడమే శ్రేయస్కరం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్యాన్‌లు నిల్వ చేసే సమయాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకుంటే రోగాల వ్యాప్తికి చాలా వరకూ అడ్డుకట్ట వేయొచ్చు.

నినాదం మార్కెట్
NINADAM
MARKET

## మీ జీతం ప్యాకేజీ రూ.14 లక్షలు ఉన్నా..
# జీరో ట్యాక్స్..




ఒకవైపు దేశంలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని తీసుకురావడానికి పని జరుగుతుండగా, మరోవైపు బడ్జెట్ 2025లో, ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల ఆదాయాన్ని పన్ను రహితంగా చేసింది. అయితే, అనేక భిన్నమైన లెక్కలు వెలువడ్డాయి. అటువంటి పరిస్థితిలో జీతం పొందే వ్యక్తులు తమ జీతం ప్యాకేజీ రూ. 14 లక్షల కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, వారి పన్ను జీరో. ఉద్యోగాలలో కంపెనీలు ఉద్యోగులకు అందిస్తాయి. ఇందులో మీ జీతంతో పాటు, కంపెనీ మీ కంపెనీకి అయ్యే ఖర్చులో సహకారం, బీమా, గ్రాట్యుటీ మొదలైన వాటిపై చేసే ఖర్చును కూడా చేర్చుతుంది. ఈ విధంగా మీ మొత్తం జీతం ప్యాకేజీ తెలుస్తుంది.

**ఆదాయపు పన్నును ఇలా లెక్కిస్తారు**
మీరు గరిష్ట ఆదాయపు పన్నును ఎలా ఆదా చేసుకోవాలో తెలుసుకోవాలనుకుంటే, మీ కి కంపెనీ చేసే సహకారం మీ ప్రాథమిక జీతంలో 12 శాతం అని మీరు తెలుసుకోవాలి. మీ బేసిక్ సాలరీ మీ మొత్తం జీతంలో దాదాపు 50 శాతానికి సమానం. అటువంటి పరిస్థితిలో మీ రూ. 14 లక్షల కంటే కొంచెం ఎక్కువ, అంటే దాదాపు రూ. 14.65 లక్షలు అని అనుకుందాం. ఇందులో, మీ కంపెనీకి 12 శాతం వాటా దాదాపు రూ. 87,900 అవుతుంది. దీనిపై మీరు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. దీనితో పాటు, మీ కంపెనీ సహకారాన్ని కూడా అందించినట్లయితే, అది మీ ప్రాథమిక జీతంలో 14 శాతానికి సమానంగా ఉంటుంది. ఈ విధంగా, ప్రతి సంవత్సరం మీ రూ. 1.02 లక్షల ఆదాయం కూడా పన్ను రహితంగా మారుతుంది. అదనంగా, జీతం పొందే తరగతికి రూ. 75,000 ప్రామాణిక మినహాయింపు ప్రయోజనం కూడా లభిస్తుంది. ఈ క్లెయిమ్‌లు, తగ్గింపుల తర్వాత మీ పన్ను విధించదగిన ఆదాయం రూ. 11.99 లక్షలు అవుతుంది. ఇంత ఆదాయంపై, మీరు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87%ా% కింద పన్ను రాయితీ పొందుతారు. మీ పన్ను బాధ్యత సున్నాగా ఉంటుంది.

**ఆదాయపు పన్ను చట్టం మారబోతోంది:**
దేశంలో త్వరలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెడతామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇది గత బడ్జెట్‌లో ప్రభుత్వం చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉంది. దేశంలో ఆదాయపు పన్ను చట్టాన్ని సరళీకృతం చేయడానికి, పునరుద్ధరించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. దాని సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశపెట్టబోతోంది. ఆదాయపు పన్ను చట్టాన్ని సరళీకృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారికి అలెర్ట్..
# త్వరపడకపోతే నష్టపోతారంతే..!



భారతదేశంలోని ప్రజలకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు నమ్మకమైన పెట్టుబడి సాధనంగా మారాయి. ముఖ్యంగా రిటైరైన సీనియర్ సిటిజన్లు ఎఫ్‌డీల్లో పెట్టుబికి ఆసక్తి చూపుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు కూడా కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఎఫ్‌డీలపై ఆకర్షణీయ వడ్డీ రేట్లను అందిస్తూ ఉంటాయి. అయితే త్వరలోనే ఎఫ్‌డీల వడ్డీ రేట్లు భారీగా తగ్గించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దాదాపు ఐదు సంవత్సరాలలో మొదటిసారిగా ఆర్‌బీఐ ఇటీవ రెపో రేటును తగ్గించింది. దీంతో అన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. బ్యాంకుల తీసుకునే నిర్ణయం వల్ల ఇది స్థిర రాబడి కోసం ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని వివరిస్తున్నారు. ఆర్‌బీఐ ఎంపీసీ బ్యాంకులకు రుణాలు ఇచ్చే వడ్డీ రేటు అయిన బెంచ్‌మార్క్ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. రెపో రేటు ఎఫ్‌డీ వడ్డీ రేట్లకు నేరుగా ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే ఎఫ్‌డీ వడ్డీ రేట్లలో ఏవైనా మార్పులు బ్యాంక్ నిర్ణయానికి లోబడి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ తన స్వల్పకాలిక రుణ రేటును 'రెపో రేటు'గా ప్రముఖంగా పిలిచే దానిని తగ్గించినప్పుడు బ్యాంకులు ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను తగ్గిస్తాయి ఎఫ్‌డీలపై రేట్లను తగ్గిస్తే పెట్టుబడి పెట్టే వారు వెనుకంజ వేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ రెపో రేటు తగ్గింపునకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేట్ రుణదాతలు త్వరలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించడం ప్రారంభించే అవకాశం ఉందని వివరినస్తున్నారు. బ్యాంకులు రేట్లను తగ్గించడానికి ముందే అధిక రాబడిని ఆస్వాదించడానికి కస్టమర్లు వెంటనే ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. 2021లో కోవిడ్-19 ప్రభావం తర్వాత ఆర్‌బీఐ రెపో రేటును నిరంతరం పెంచడం వల్ల కస్టమర్లు చాలా కాలం పాటు ఎఫ్‌డీలపై అధిక వడ్డీ రేట్లను అందించడం మొదలుపెట్టింది. ఆర్‌బీఐ మే 2022 నుంచి ఫిబ్రవరి 2023 మధ్య రెపో రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. ఇటీవల అనేక బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించే అంచనాల మధ్య ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటి మరిన్ని బ్యాంకులు అధిక రాబడిని అందిస్తున్నాయి. అలాగ రెపో రేటు తగ్గింపు గృహ రుణదాతలను ఫ్లోటింగ్-రేటు గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీంతో వారికి నెలవారీ చెల్లించే ఈఎంఐల భారం కొంత మేర తగ్గనుంది.

# వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్..

**- త్వరలోనే బిల్ పేమెంట్ ఫీచర్..!**



ఇటీవల కాలంలో యువత ఎక్కువగా స్మార్ట్ ఫోన్లు వాడుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్‌లో వాట్సాప్ లేని ఫోన్ లేదంటే అతిశయోక్తి కాదు. అయితే మారుతున్న టెక్నాలజీకు అనుగుణంగా వాట్సాప్‌లో ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు వాట్సాప్‌లో వాట్సాప్ పే మాత్రమే అందుబాటులో ఉంది. తాజాగా వాట్సాప్‌లో బిల్ పేమెంట్ ఫీచర్ కూడా రాబోతుందని నిపుణులు చెబుతున్నారు మెటా యాజమాన్యంలోని వాట్సాప్ త్వరలో తన ప్లాట్‌ఫామ్‌లో 'బిల్ పేమెంట్' ఫీచర్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక పేర్కొంది. ఈ ఫీచర్ కేవలం భారతీయ వినియోగదారుల కోసం ఉద్దేశించి రూపొందించారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా తమ యూజర్లకు వాట్సాప్ మరింత రిచ్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగా ఈ ఫీచర్‌ను రూపొందించారని తెలుస్తుంది. వాట్సాప్ ద్వారా ఇకపై ప్రజలు తమ యుటిలిటీ బిల్లులను చెల్లించే సదుపాయం ఉంటుంది. భారతదేశంలోని 500 మిలియన్లకు పైగా వాట్సాప్ యూజర్లకు ఇది చాలా పెద్ద అప్‌డేట్ అని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ యూజర్ల లేటెస్ట్ బీటా వెర్షన్‌లో పరీక్షల దశలో ఉంది. వాట్సాప్ బిల్ పేమెంట్ ఫీచర్ ద్వారా యూజర్లు విద్యుత్ బిల్లులు, మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్‌లు, ఎల్‌పీజీ గ్యాస్ చెల్లింపులు, వాటర్ బిల్స్, అద్దె చెల్లింపులు, ల్యాండ్‌లైన్ బిల్లులు వంటి చెల్లింపులను వాట్సాప్ యాప్ ద్వారానే చేసే సౌలభ్యం ఉంటుంది. ముఖ్యంగా సాధారణ స్థాయి వినియోగదారులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఈ బిల్ పేమెంట్ ఫీచర్ రూపొందించారని నిపుణులు వివరిస్తున్నారు. వినియోగదారుల కోసం వాట్సాప్‌లో ఈ ఫీచర్ అందరికీ అందుబాటులోకి వచ్చే సమయానికి బిల్లు పేమెంట్స్ మరిన్ని ఫీచర్స్ అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి వాట్సాప్ భారతదేశంలోని తన వినియోగదారులను యూపీఐ ద్వారా కాంటాక్ట్‌లకు డబ్బు పంపడానికి, వ్యాపారాలకు చెల్లింపులు చేయడానికి అనుమతిస్తుంది. వాట్సాప్ కొత్త బిల్ చెల్లింపు వ్యవస్థ ఫీచర్ ఈ సేవలకు పొడిగింపుగా భావిస్తున్నారు. ఈ కొత్త ఫీచర్ ఎప్పుడు ప్రారంభిస్తారో? స్పష్టంగా తెలియరాలేదు. ఈ కొత్త ఫీచర్ 2025 చివరి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవల వాట్సాప్ పే యూజర్ ఆన్ బోర్డింగ్ పై పరిమితిని ఎత్తివేసింది. దీంతో భారతదేశంలోని 500 మిలియన్ల కంటే వినియోగదారులకు వాట్సాప్ ఆర్థిక సేవలను అందించగలదు. వాట్సాప్‌లోని బిల్ పేమెంట్ ఫీచర్ వాట్సాప్ పే ద్వారా చెల్లించడానికి వినియోగదారులకు పెద్ద ప్రోత్సాహకంగా మారే అవకాశం ఉందని నిపునులు అంచనా వేస్తున్నారు.

## ప్రేమ విఫలమై.... బతుకు భారమై



**ధర్మారం ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** జనవరి 29 రోజున ఖానంపల్లి గ్రామానికి చెందిన గడ్డం అజయ్, (22) తాను ప్రేమించిన అమ్మాయి తనని పెళ్లి కి నిరాకరించింది అనే భాదతో ప్రేమలో విఫలమైనాను అని మనో వేదన చెంది తనకు తానుగా ఎదో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా వెంటనే అతడిని ఆసుపత్రి కి తీసుకు వెళ్లి చికిత్స చేస్తూ ఉండగా ఈ రోజు మరణించినాడు అని అతని తండ్రి అయిన గడ్డం ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపాడు.

## బ్రాస్ బ్యాండ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి
### -నూతన మండల అధ్యక్షుడు బుర్గు శ్రీకాంత్ గౌడ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):**



బ్రాస్ బ్యాండ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన బ్రాస్ బ్యాండ్ వర్కర్ మండల అధ్యక్షుడు బుర్గు శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు.ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో జిల్లా బ్రాస్ బాండ్ వర్కర్స్ యూనియన్అధ్యక్షుడు రాజేశం అధ్యక్షతన మండల సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశంలోబ్రాస్ బ్యాం డ్ మండల నూతన కమిటీ అధ్యక్షుడు గా బుర్గు శ్రీకాంత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపా రు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా పారుపల్లి గుణప తి, కార్య దర్శిగా ఎండి జహంగీర్ తోపాటు ఉపా ధ్యక్షుడిగా కొత్తూరు చంద్ర బాలయ్య,సమ్మయ్య, సహాయ కారదర్శిగా మైలారం సంపత్, కోశాధికా రిగా సి హెచ్ గోపాల్, సలహాదారుడిగా మొండ య్య గౌడ్ కార్యవర్గ సభ్యులుగా గుర్రం రాజేశం, కే రవి, వి మోహన్, శ్రీను లు ఎన్నికయ్యారని తెలి పారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు మంద శ్రీనివాస్ గౌడ్, తోపాటు గౌడ యువసేన, గౌడ సంఘనాయకులు, పట్టణ ప్రముఖులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## అబాకస్ పోటీలలో మెరిసిన శ్రేష్ఠ కిడ్స్ ప్లే విద్యార్థినులు




**మంథని టౌన్ ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణంలోని వివేకానంద డిగ్రీ,పీజీ కళాశాలలో ఆదివారం రైసిల్ నాలెడ్జ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ లో మంథని పట్టణానికి చెందిన శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థినీలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ, తృతీయ బహుమతులను గెలుపొందారు.జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో ఐదవ తరగతి చదువుతున్న శ్రీనిజ ప్రథమ బహుమతి, ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని హిమాన్సి తృతీయ బహుమతి సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం బిందు, ప్రిన్సిపాల్ వేల్పులమౌనిక, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** గంజాయి విక్రయిస్తూ పోలీసులకు అడ్డంగా దొరి కాడు. పోలీసుల కథనం ప్రకారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో నివాసముంటున్న వేముల శ్రీని వాస్ (48) అత్యాశకు పోయి తన చిన్న కుమారు డు చంద్ర ప్రకాష్ మహారాష్ట్ర చంద్రపూర్ నుండి తీసుకు వచ్చిన గంజాయిని శ్రీనివాస్ చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తుండేవాడని, మరో 34 గ్రాముల గంజాయిని తన గృహంలో ఉంచుకొని నేడు ఫ్యాక్టరీలలో పనులు చేస్తున్న కార్మికులకు విక్రయించేందుకు వెళుతుండగా పోలీసులు శాస్త్రి నగర్ లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండడంతో అనుమానస్పదంగా సంచరించగా అనుమానం వచ్చిన పోలీసులు శ్రీనివాస్ ను అదుపు లోకి తీ సుకొని తనిఖీ చేయగా 34 గ్రాముల గంజాయి దొ రకడంతో వేముల శ్రీనివాసులు అదుపులోకి తీసు కొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి న ట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## కార్మికులు.. క్రికెట్‌లో జోరు

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**




నిత్యం బొగ్గు ఉత్పత్తిలో నిమగ్నమై ఉండే సింగరేణి కార్మికులకు ఆదివారం శ్రీరాంపూర్ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఎస్ఆర్పి–3 గని యువ కార్మికులు టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా గని యాక్టింగ్ మేనేజర్ ఎండపల్లి మహేందర్ టోర్నమెంట్ ను ప్రారంభిం చారు. హోరాహోరీగా జరిగిన మ్యాచ్ లో ఫైనల్ లో జనరల్ షిఫ్ట్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు. క్రీడలతో స్నేహ భావం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ కు అన్ని యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గని అండర్ మేనేజర్లు అరుణ్ కుమార్,మధుసూదన్, మల్లికార్జున్, రామకృష్ణ, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ మురళి చౌదరి, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ రిక్కల గోపాల్ రెడ్డి, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి09(నినాదం న్యూస్):** పిల్లల బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తపన తల్లిదండ్రుల్లో ఉంటుంది. తల్లిదండ్రులు చెప్పే మంచి మాటలు పెడ చెవిన పెట్టి క్షణికావేశంతో ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు తీసుకున్న పదో తరగతి విద్యార్థిని ఘటన కౌటాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రానికి చెందిన పదో తరగతి విద్యార్థిని బొమ్మకంటి స్పూర్తి(16) శనివారం సాయంత్రం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు స్పూర్తి శనివారం కాగజ్ నగర్ లో నవోదయ పరీక్షకు హాజరై మధ్యాహ్నం ఇంటికి వచ్చి, పాఠశాలకు వెళ్ళింది. తరగతులు ముగిసిన అనంతరం రాత్రి 7.30 గంటలకు ఇంటికి వచ్చింది. సెల్ ఫోన్ లో స్టడీ మెటీరియల్ పిడిఎఫ్ ఉందని, చదువుకోవడానికి ఫోన్ ఇవ్వాలని తల్లి రమాదేవిని అడిగింది. సెల్ఫోన్ నీకు ఇస్తే గేమ్స్ ఆడి సమయం వృధా చేస్తావని సెల్ ఇవ్వడానికి నిరాకరించిన తల్లి పిడిఎఫ్ జిరాక్స్ తీసుకొస్తానని చెప్పి బయటికి వెళ్ళింది. తిరిగి ఇంటికి వచ్చేసరికి కూతురు చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యాన్ని చూసి భర్తకు చరవాణి ద్వారా సమాచారం అందించింది. విఘత జీవిగా పడి ఉన్న కూతురును చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఎలాగైనా బిడ్డను కాపాడుకోవాలని సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా స్పూర్తి అప్పటికే మృతి చెందినట్లు వైద్యధికారులు నిర్ధారించారు. ఆదివారం మృతిరాలి తండ్రి సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై మధుకర్ తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత



**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (నినాదంన్యూస్):** మండలంలోని లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారి వద్ద నుంచి మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిట్టల నరసింహ ,అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తుదుపునూరి లింగయ్యలు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మద్యంను అధిక ధరలకు విక్రయిస్తు అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్లు గుర్తించి దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి అక్రమ మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రుల నీరాజనం

- మద్దతు ప్రకటించిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్
- హుజురాబాద్ నియోజకవర్గ ఓటర్లు ధైర్యవంతులు
- ఎమ్మెల్సీ పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ
- హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో ఆత్మీయ సమ్మేళనాలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నీరాజనం పట్టారు. ఆదివారం ఆయన హుజూరాబాద్, జమ్మికుంట, సిద్దిపేటలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఎక్కడ లేని ఎలక్షన్లు చూసిన , బై ఎలక్షన్లను బైపాస్ సర్జరీ చేసిన పట్టభద్రులు ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఓటుకు పదివేల చొప్పున మిమ్మల్ని ప్రలోభలకు గురిచేసినప్పటికి అప్పుడున్న ప్రభుత్వానికి బుద్ది చెప్పిన నేపథ్యం జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతావాసులకు ఉంది. ఇప్పుడు కూడ మీ తీర్పు అదే రూపంలో, అదే కోణంలో పునరావృతం కావాలన్నారు.పట్టభద్రులకు అనేక సమస్యలున్నాయి. విద్యావ్యాపారం చేసే వారికి పట్టభద్రుల సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు. తమ విద్యావ్యాపారాన్ని పెంచుకోవడానికి, పేద, మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తన విద్యాసంస్థలో పని చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తు వారి పొట్టలు కొడుతూ వెట్టిచాకిరి చేయించుకున్న వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రులు, నిరుద్యోగుల గురించి, వారి సమస్యల గురించి మాట్లాడడాన్ని ఆయన ఎద్దేవా చేసారు. విద్యారంగ ప్రొఫెసర్‌గా పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కరానికి ప్రశ్నించే గొంతుకగా మారి ఈ ఎన్నికల బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మీరు ఉన్నరనే భరోసాతో తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాన ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాన్నారు, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా విద్యా వ్యాపారంలో కోట్లాది రూపాయలు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రుల గురించి మాట్లాడుతున్నరని వారి కపట మాటలు నమ్మిమోసపోవద్దాన్నారు.విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తాను రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించేందుకు, ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు ప్రసన్న హరికృష్ణ వెల్లడించారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యలను పరిష్కారానికి నిత్యం పోరాటం చేయడానికే ముందుకు వచ్చిన తనను మీలో ఒక్కడిగా ఆదరిస్తునందుకు సర్వదా రుణపడి ఉంటాన్నారు. మీ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేసే తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. ఈ సమ్మేళానాల్లో హుజూరాబాద్ , జమ్మికుంట మరియు సిద్దిపేట స్థానిక పట్టభద్రులు , హరికృష్ణ టీమ్ సభ్యులు, నిరుద్యోగులు, భారీ సంఖ్యలో పాల్గోని ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు.

## సొంత ఊరు ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం






- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- సుద్దాలలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):** సొంత ఊరు ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు కొనియాడారు.ఆది వారంసుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో మంచిర్యాల మెడిప్లస్ ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ లు శ్రీకాంత్, దివ్య, కుమార్, ప్రశాంత్ ల సౌ జన్యంతో కరీంనగర్ మేడి కవర్ ఆసుపత్రి, సన్ రైజ్ ఆసుపత్రి ల సంయుక్తాధ్వర్యంలో అవిరినేని లలితమ్మ రాజేశ్వర్‌రావు ల 20వ వర్థంతిని పుర స్కరించుకొనిఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. సొంత ఊరు ప్రజలకు వైద్య సేవలు అందించా లనే సంకల్పంతో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసిన ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వివిధ రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు అం దించడం గొప్ప సంకల్పం కొనియాడారు. ప్రైవేటు ఆస్పత్రిలోకి వెళితే లక్షలలో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే ఇలాంటి శిబిరాల ద్వారా రోగ నిర్ధారణ తెలుసుకొని జాగ్రత్తలు పడడం మంచిదన్నారు.మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చేందు కు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను అవిరి నేని కుటుంబ సభ్యులు ఘనంగా సన్మా నించారు. ఈ శిభిరంలో 350 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ తాహా, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ కిరణ్ కుమార్ షుగర్, బీపీ, టుడికో పరీక్షలుచేపట్టి రోగ నిర్ధారణచేసి ఉచితం గా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, చిలుక సతీష్, సమా రాజేశ్వర్ రెడ్డి, సిద్దు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును 24 గంటల్లోనే చేదించిన పోలీసులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్కళాశాల దుకాణసముదాయంలోని మందు ల దుకాణంలో అపహరించిన సొత్తును పోలీసు లు ఛేదించారు.సుల్తానాబాద్ పోలీసులు 24 గం టల్లోనే నిందితున్ని కటకటాల్లోకి నెట్టారు. చోరీకి పాల్పడ్డ నగదును స్వాధీనం చేసుకున్నారు. చోరి కి పాల్పడ్డ నిందితున్ని చాకచక్యంగా పట్టుకొని నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తర లించినట్టు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎ స్సై కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ కు చెందినవేములభవాని ప్రకాష్ అలియా స్ బబ్లు (27) జల్సాలకు అలవాటు పడి డబ్బు సులువుగా సంపాదించాలనే లక్ష్యంతో శనివారం మండల కేంద్రంలోని శివశంకర్ మెడికల్ హాల్ లో రాత్రి సమయంలో దుకాణం షట్టర్ తాళాలు పగ లగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్లో ఉన్న 24 వేల రూపాయలు ఒక సెల్ అపహరించుకుపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు 24 గంటల్లోనే నింది తున్ని పట్టుకొని18 వేల రూపాయలు, సెల్ ఫోన్ రికవరీ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తర లించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ నిరసన.. 14న రాష్ట్ర వ్యాప్త బంద్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోసిక మనోజ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఉభయ సభల్లో ఆమోదించడాన్ని నిరసిస్తూ ఆదివారం నస్పూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే వర్గీకరణ బిల్లు రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈనెల 14న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న పార్టీలకు గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ అవసరం లేదని, ఎస్సీ సామాజిక వర్గంలోని ఉప కులాలన్నీ విద్య, ఉద్యోగం, రాజకీయం తదితర అన్ని రంగాల్లో సమానంగా ఉన్నాయని అన్నారు. అణగారిన వర్గాలు ఐక్యంగా ఉండాలని, విడిపోతే బలహీనపడ తారని రాజ్యాంగం పేర్కొందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. త్వర లోనే దేశంలోని అన్ని దళిత సంఘాలను కలుపుకొని.. అన్ని రాష్ట్రాల మద్దతు కూడగట్టి.. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామన్నారు. ఇటీవల జరిగిన కులగనన తప్పులుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, నందయ్య, శేఖర్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సిర్పూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కేటీఆర్ సిర్పూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు మాట్లాడుతూ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. అసెంబ్లీలో తను మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరించి సిర్పూర్ నియోజకవర్గాన్ని మహారాష్ట్రలో కలపాలనే విషయాన్ని హేళనగా మాట్లాడడం ఆయన స్థాయికి తగదని, గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిర్పూర్ నియోజకవర్గం చాలా వెనుకబడ్డదని, అదే ఒరవడిని కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలనే ఉద్దేశ్యంతో తాను సిర్పూర్ నియోజకవర్గం మహారాష్ట్రలో కలిస్తేనైనా అభివృద్ధి చెందుతుందనే వ్యాఖ్యలు చేశానన్నారు. ఆ వ్యాఖ్యలు చేసేటప్పుడు కేటీఆర్ గాని, వారి తండ్రి కేసీఆర్ గాని ఫామ్ హౌస్ లో ఉండవచ్చని అన్నారు. అందుకే అసలు విషయాలను పక్కన పెట్టి ఇలా అవాకులు చివాకులు పేలుతున్నారని తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధిపై కేటీఆర్ చర్చకు సిద్ధమైతే కాగజ్ నగర్ రావాలని, అన్ని విషయాలపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతం గత 10 ఏళ్లలో చాలా అభివృద్ధి చెందిందని, కనీసం మహారాష్ట్రలో కలిపితేనన్న మేము బాగుపడతామేమో అని తాను అసెంబ్లీలో తెలిపానని, దాంట్లో దురుద్దేశాలు ఏమీ లేవని తెలిపారు. ఎంతోమంది తెలంగాణ యువత ఆత్మహత్యలు చేసుకుంటే గానీ సొంత రాష్ట్రం రాలేదని, అటువంటి సొంత రాష్ట్రంలో కూడా సిర్పూర్ నియోజకవర్గానికి ఏ మాత్రం న్యాయం జరగలేదని, మీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గత ఎన్నికల సందర్భంగా ఈ విషయాన్ని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, కేటీఆర్ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మేడారంకు మొదలైన భక్తుల తాకిడి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 12 నుంచి మేడారంలో ప్రారంభం కానున్న మినీ జాతర సందర్బంగా వన దేవతల దర్శనానికి భక్తుల తాకిడి మొదలైంది. గిరిజనుల ఆరాధ్యదైవాలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరిగిన ఏడాదికి మళ్లీ మినీ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఆదివారం మేడారంకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో మేడారం చేరుకున్న భక్తులు జంపన్న వాగులో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద పుణ్య స్నానాలు ఆచరించి దేవతల ప్రాంగణాలకు చేరుకున్నారు. ఈ సందర్బంగా వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 9నుంచి మూడు రోజుల పాటు మినీ జాతర జరుగనున్న క్రమంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆదివారం సెలవు కావడం మినీ జాతరకు మూడు రోజుల సమయం ఉండటంతో ముందుగానే తల్లుల దర్శనానికి భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శనం చేసుకున్నారనిఎండోమెంట్ ఈఓ రాజేంద్రన్ తెలిపారు.

## బండి సంజయ్‌కు ఘనస్వాగతం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ )** బిజెపి మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆదివారం చౌటుప్పల్ లో ఘన స్వాగతం పలికారు. వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ – అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి నామినేషన్ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డిలు నల్లగొండకు వెళ్లారు. మార్గమధ్యంలో చౌటుప్పల్ లో బిజెపి శ్రేణులు పూలమాలలు శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి విజయ దుందుభి మోగించడం పట్ల స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పర్నె సంతోష్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.

## తండ్రి చేతిలో తనయుడు హతం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (నినాదంన్యూస్):** కోపంతో ఓ తండ్రి కొట్టిన దెబ్బలకు కన్న కొడుకు కన్నుమూసిన విషాద సంఘటన చౌటుప్పల్ మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి... ఆరెగూడెం గ్రామానికి చెందిన కట్ట భాను (14) చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో శనివారం రాత్రి ఫేర్‌వెల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాను కార్యక్రమం ముగిసిన తర్వాత ఇంటికి వెళ్ళాడు. రాత్రి సమయంలో ఆలస్యంగా కొడుకు ఇంటికి రావడంతో తండ్రి సైదులు తీవ్ర కోపోద్రేక్తుడయ్యాడు. విచక్షణారహితంగా కుమారుడు భానును చాతి పై బలంగా కొట్టాడు. దీంతో భాను అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే భానును చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. భానును పరిశీలించిన వైద్యులు అప్పటికే భానుమృతి చెందాడని తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి తల్లి నాగమణికి మృతదేహాన్ని అప్పగించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత





- ఓటమి గెలుపుకు నాంది కావాలి
- హుజరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రణవ్
- ఆర్‌ఆర్ క్రికెట్ టోర్నీ విజేత కరీంనగర్ టీం
- రన్నర్‌గా నిలిచిన హుజురాబాద్ టీం

**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** గ్రామాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఆర్‌ఆర్ లాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు ఉపయోగపడతాయని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించి, బహుమతులను అందజేశారు. హెూరాహెూరీగా తలపడిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా కరీంనగర్ జట్టు, రన్నర్‌గా హుజురాబాద్ జట్లు నిలిచాయి.
అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని యువకుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ మరెన్నో నిర్వహించాలని దానికి నా వంతు సహాయ, సహకారాలు అందజేస్తా నని తెలిపారు. క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు మరింత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ క్రీడకారున్ని ప్రణవ్ అభినందించారు. ఓటమి గెలుపుకు నాంది కావాలని ప్రతి రంగంలో గెలుపు ఓటములు సహజమని అదే స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలని ఆయన ఇంతటి చక్కటి కార్యక్రమానికి పునాది వేసిన చీఆర్‌ఆర్ క్రికెట్ టీం ఆర్గనైజర్లు మాచర్ల రాజు వేల్పుల రాజు నివాస్ అభి శశి రాజేశ్ ల బృందానికి ప్రణవ్ సన్మానం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు అందిస్తానని ప్రశాంతమైన వాతావరణంలో ఆర్‌ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు ముగియడంతో డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టీం సభ్యులందరికీ కలిసి బాణాసంచ పెంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూజారి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బుడిగే శ్రీకాంత్ జమ్మికుంట పట్టణ మాజీ కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య రావికంటి రాజు శ్రీపతి నరేష్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ నాయకులు పాత కాల అనిల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్



**కరీంనగర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సీనియర్ రిపోర్టర్ గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆదివారం టియూడబ్ల్యూజే హెచ్143 మహాసభను నిర్వహించారు. మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు. యూనియన్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు వీరితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం పట్టివేత

**చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (నినాదంన్యూస్):** మండలంలోని లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారి వద్ద నుంచి మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిట్టల నరసింహ ,అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన టి.లింగయ్యలు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మద్యంను అధిక ధరలకు విక్రయిస్తు అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్లు గుర్తించి దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి అక్రమ మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## తప్పుడు ప్రచారం చేసిన వారిపై
# చర్యలు తీసుకోండి

- పోలీస్టులకు ఫిర్యాదు చేసిన శ్రీకాంత్
- కేసు నమోదు చేసిన పోలీసులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** సోషల్ మీడియాలో వేదికగా ఒక వాట్సాప్ గ్రూప్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్, టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి పై వాట్సాప్ లో దుష్ప్రచారాలు చేసిన వ్యక్తిని గుర్తించి అతనిపై కేసు నమోదు చేయాలని పట్టణానికి చెందిన పి శ్రీకాంత్ అనే వ్యక్తి జమ్మికుంట పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ప్రణవ్ అన్న యువసేన హుజురాబాద్ మేధావులు మేడారం టీవీ అను వాట్సాప్ గ్రూప్ లలో గుర్తుతెలియని వ్యక్తి బల్మూరు వెంకట్ ఫ్యాన్ అనే ఒక వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేసి దానికి డిపి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫోటో పెట్టి సోషల్ మీడియా వేదికగా నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారని శ్రీకాంత్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లపై కేసు నమోదు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు.. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగతంగా ఎవరిని దూషించిన ఇబ్బందులకు గురిచేసిన అబద్ధపు ప్రచారాలు ప్రసారం చేసిన గ్రూప్ అడ్మిన్ పై కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులను గ్రూప్ అడ్మిన్ ఎప్పటికప్పుడు చూసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని అసత్యపు ప్రచారాలకు సంబంధించిన ప్రసారాలు ఏమైనా వస్తే వెంటనే తొలగించాలని అలా పోస్టులు పెట్టిన వారిని రిమూవ్ చేయాలని సిఐ తెలిపారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లు జాగ్రత్తగా ఉండాలని లేకపోతే నష్టం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## టీయూడబ్ల్యూజే కరీంనగర్ హెచ్ 143
# జిల్లా అధ్యక్షుడిగా చెరుకు గోపాలకృష్ణ

**కరీంనగర్, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చెరుకు గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..వేములవాడ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాసభ లో ఎన్నికలు జరిగాయి ..రాష్ట్ర అధ్యక్ష్యుడు అల్లం నారాయణ సారథ్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు కరీంనగర్ జిల్లా కి నూతన కమిటీ ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా చెరకు గోపాలకృష్ణ..రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడిగా చేపూరి వేణుగోపాలరావు ఎన్నుకోబడ్డారు ..జిల్లా జనరల్ సెక్రటరీగా బోనాల తిరుమల్ ,కోశాధికారిగా జెర్రిపోతుల సంపత్ ఎన్నుకోబడ్డారు రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కృషి చేయాలని జిల్లా నూతన కమిటీకి సూచించారు రాష్ట్ర అధ్యక్ష్యుడు అల్లం నారాయణ. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పలువురు జర్నలిస్ట్‌లు హాజరయ్యారు.





# వైల్డ్ యానిమల్స్‌తో శారీ బ్యూటీ అరాచకం

ఒక హీరోయిన్ ఎన్ని కోణాల్లోనైనా అందంగా చూపించడం ఆర్జీవికే సాధ్యమేమో. ఇటీవల ఆయన మనసు పారేసుకున్న ఓ హీరోయిన్‌ని వైల్డ్ యానిమల్స్‌తో కలిపి ఎవ్వరు చేయలేని విప్లవాత్మకమైన సాహసం చేశాడు. ప్రముఖ స్టిల్స్ ఫోటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్ర లో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రదాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవి తో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్ తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్ లోని ఓ పబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్ ని ఆవిష్కరించారు. ఈ ఫోటో సిరీస్ లోని అంత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫోటో సీరిస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ తో కంపేర్ చేస్తూ సరికొత్త క్రియేటివిటీ తో, ఆమెలోని అందాన్ని అడివి మృగాలతో మిక్స్ చేసిన హై ఫ్యాషన్ ఫోటో సీరిస్ గా రూపొందించారు.

# ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే.. కానీ..



కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లిగా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విబాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది.
రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.

## రీ ఎంట్రీతో సంతోషంగా ఉన్నా



'మన్మథుడు' చిత్రంతో కథానాయికగా తెలుగు ప్రేక్షక హృదయాలపై చెరగని ముద్ర వేశారు అన్షు. ఆమె రీ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'మజాకా'. సందీప్ కిషన్, రావు రమేశ్, రీతూ వర్మ ప్రధాన పాత్రలు పోషించారు. 'మన్మథుడు' చిత్రంతో కథానాయికగా తెలుగు ప్రేక్షక హృదయాలపై చెరగని ముద్ర వేశారు అన్షు. ఆమె రీ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'మజాకా'. సందీప్ కిషన్, రావు రమేశ్, రీతూ వర్మ ప్రధాన పాత్రలు పోషించారు. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రాజేశ్ దండా, ఉమేశ్ కె.ఆర్.బన్సాల్ నిర్మించారు. ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా అన్షు మీడియాతో ముచ్చటించారు. "మన్మథుడు' సినిమా రీ రిలీజ్ నా జీవితాన్నే మార్చేసింది. నటిగా మళ్లీ కెరీర్ మొదలుపెట్టడానికి కావాల్సిన ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆ టైమ్‌లో నేను ఇండియాకు రావడం.. పలు ఇంటర్వ్యూల్లో పాల్గొనడంతో యాక్టింగ్ ట్రయల్స్‌లో ఉన్నానని దర్శకనిర్మాతలకు అర్థమైంది. అలా, ఈ సినిమాలో అవకాశం వచ్చింది. స్క్రిప్టు వింటున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నాను. ఇందులో నా పాత్ర పేరు 'యశోద'. ఇటువంటి వినోదాత్మక చిత్రంతో 23 ఏళ్ల తర్వాత నేను మళ్లీ తెరపై కనిపిస్తున్నందుకు ఆనందంగా ఉంది.

## అతడు లేకుండా సినిమాలు చేయలేను




ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు సుకుమార్ సినిమాలో ఒక కామన్ సాహసం కూడా ఎప్పుడు చేయలేదు. ఎందుకంటే అది మూవీ సక్సెస్ లో కీలకం.. 'గేమ్ ఛేంజర్' తర్వాత రామ్ చరణ్.. బుచ్చి బాబు ప్రాజెక్ట్ తోపాటు సుకుమార్ తో ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. మరోవైపు సుకుమార్ 'పుష్ప 2' గ్రాండ్ సక్సెస్ తర్వాత చరణ్ తో సినిమా చేయనుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్టులో కాస్టింగ్, టెక్నీషియన్స్ పై ఇప్పటికే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే సుకుమార్ చేసిన కామెంట్స్ ఈ ప్రాజెక్ట్ గురించి కొన్ని హింట్స్ ఇచ్చేశాయి. ఇంతకు సుకుమార్ ఏమన్నాడంటే.. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు సుకుమార్ సినిమాలో ఒక కామన్ థింగ్ కనిపిస్తుంది. ఆయన దాన్ని ఛేంజ్ చేసే సాహసం కూడా ఎప్పుడు చేయలేదు. ఎందుకంటే అది మూవీ సక్సెస్ లో కీలకం అవుతూ వస్తోంది. ఇంతకు ఆ కామన్ థింగ్ ఏంటంటే.. మ్యూజిక్ డైరెక్టర్. బన్నీతో పాటు సుకుమార్, దేవిశ్రీప్రసాద్ ల స్నేహం కూడా ఎంతో ప్రత్యకమైనది. డీఎస్పీ లేకుండ సుక్కూ మార్క్ అసంపూర్ణంగా కనిపిస్తోంది. ఇప్పుడు ఏంటి సుకుమార్, రామ్ చరణ్ సినిమాకు డీఎస్పీ పనిచేస్తున్నాడా అంటే.. అవును. తాజాగా జరిగిన 'పుష్ప 2' థ్యాంక్స్ మీట్ లో ఆయన సుక్కు మాట్లాడుతూ.. " నేను ఇప్పటి వరకు దేవి మ్యూజిక్ లేకుండ సినిమా చేయలేదు. ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌లోను అదే కంటిన్యూ అవుతోంది." అంటూ నెక్స్ట్ ప్రాజెక్ట్‌లోను డీఎస్పీ అని పరోక్షంగా చెప్పేశాడు. టీవల రాజమౌళి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'రామ్ చరణ్‌తో సుకుమార్ తీయనున్న సినిమాలో ఓపెనింగ్ సీక్వెన్స్ హైలైట్‌గా నిలుస్తుంది. నేను దీని గురించి ఇంతకు మించి చెప్పకూడదు. ఆ మూవీలో ఓపెనింగ్ సీన్ చూసిన తర్వాత థియేటర్లో ప్రేక్షకులు సీట్ ఎడ్జ్‌కు వచ్చేస్తారని నమ్మకంగా చెప్పగలను' అని అన్నారు.

## అఖండతో ఆది



బోయపాటి శ్రీను తెరకెక్కించిన 'సరైనోడు' చిత్రంలో ఆది పినిశెట్టి విలనిజం ప్రేక్ష కులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి బోయపాటి దర్శకత్వంలో శక్తిమంతమైన విలన్ పాత్రలో... బోయపాటి శ్రీను తెరకెక్కించిన 'సరైనోడు' చిత్రంలో ఆది పినిశెట్టి విలనిజం ప్రేక్ష కులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి బోయపాటి దర్శకత్వంలో శక్తిమంతమైన విలన్ పాత్రలో అలరించేందుకు సిద్ధమయ్యారు ఆది. ఈసారి నందమూరి బాలకృష్ణతో ఆయన తలపడనున్నారు. 'అఖండ 2: తాండవం' చిత్రంలో ఆది పినిశెట్టి భాగమవుతున్నట్లు యూనిట్ శనివారం తెలిపింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్‌లో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. బాలకృష్ణ- ఆది పినిశెట్టి పాల్గొంటున్నారు. ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్ నేతృత్వంలో యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆది సరికొత్త మేకోవర్‌తో కనిపించనున్నారు. బాలకృష్ణ, ఆది మధ్య పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్రబృందం తెలిపింది. 'అఖండ'కు కొనసాగింపుగా తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. సంయుక్త కథానాయిక. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదలవనుంది.

## తీవ్రవాదం.. రెండు కోణాల్లో!



నలిగిన దారుల్లో నడక సుఖంగా, సులభంగా ఉంటుంది. నలగని దారుల్లో నడకకు అడుగడుగునా ఆటంకాలే. ఆ దారులు అడవిబాట పట్టినప్పుడు నడక మరింత కష్టమనిపిస్తుంది. ఎవరు ఏ దారి ఎంచుకుంటారనేది ఒక్కోసారి జీవితాల్ని, జీవిత పథాన్ని నిర్ణయించే శక్తిగా మారుతుంది. భద్రమైన జీవితాన్ని కాదనుకుని నమ్మిన సిద్ధాంతాల కోసం అడవుల బాట పట్టిన పోరాట వీరుల కథే 'విడుదల 2'. బి. జయమోహన్ రచించిన 'తునైవాన్'కు చిత్రరూపమిది. తీవ్రవాద నాయకుడైన పెరుమాళ్‌ను పోలీసులు నిర్బంధించడంతో 'విడుదల' మొదటి భాగం ముగుస్తుంది. అయితే అరెస్టు విషయం బయటకు పొక్కడంతో అతనిని రహస్యంగా వేరేచోటుకి తరలించాలని అనుకుంటారు. ఒక పోలీసు అధికారి నాయకత్వంలో కొంతమంది సాయుధ పోలీసులు అతనికి సంకెళ్ళు వేసి, అడవిదారి గుండా చెక్‌పోస్టుకు చేర్చడానికి బయలు దేరతారు. దారిలో ఒక కానిస్టేబుల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పెరుమాళ్ ఒక సాధారణ స్కూలు టీచరైన తాను విప్లవ నాయకుడిగా ఎదిగిన క్రమాన్ని చెబుతూ వస్తాడు. తీవ్రవాదులంటే పోలీసులకున్న దురభిప్రాయాన్ని తొలగించడానికి ప్రయత్నం చేస్తుంటాడు. రైల్వే బ్రిడ్జిని పేల్చడం, ఫ్యాక్టరీ యజమానుల్ని, భూస్వామిని హత్య చేయడానికి దారితీసిన పరిస్థితులు వివరించి తను చెబుతున్న విషయం గురించి ఒక్కసారి ఆలోచించి చూడమని అంటాడు. సమాజంలోని ఆర్థిక అసమానతలు, కుల వ్యవస్థ, గనుల తవ్వకం పేరిట జరుగుతున్న ప్రకృతి విధ్వంసం తనలాంటి తీవ్రవాదులు తయారవడానికి కారణమవుతున్నాయని చెబుతాడు. ఉద్యమానికి ఎంతోమంది యువకులు బలిదానం అవడంపై కూడా విచారం వ్యక్తం చేస్తాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741